మనం

/manamnews
www.manamnews.com

జనం కోసం అక్షర యజ్ఞం..

హైదరాబాద్
బుధవారం
01-11-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 273
పేజీలు : 12

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA

అశ్వయుజ మాసం, సోమవారం, తిథి : విదియ సా.10.23 వరకు, నక్షతం: కృత్తిక, ఉ:04.42 వరకు, వర్జ్యం: సా.07.59-09.34 వరకు, దుర్ముహూర్తం: సా.12.22-01.08 వరకు, రాహుకాలం: ఉ.07.42-09.08 వరకు



పటేల్‌ను స్ఫూర్తిగా ..
ప్రతి లక్ష్యాన్ని సాధించాలి

వివరాలు.. 2లో

బుజ్జగింపు రాజకీయాలు చేసేవారు..
భవిష్యత్తు ప్రమాదాలు చూడలేరు: ప్రధాని మోదీ

ఎందుకింత అన్యాయం

వాళ్లకు ఎమోషన్స్ లేవా? ప్రేమలు లేవా? : సీఎం

నేను చెప్పేమాటలను దళితబిడ్డలు, దళిత మేధావులు ఆలోచన చేయాలి

ఇంకెన్ని యుగాలు అలా ఉండాలి

సాగర్ ఆయకట్టుకు శాశ్వత పరిష్కారం

నీటి సమస్యలు తొలగించే చర్యలకు శ్రీకారం

తెలంగాణ ఇస్తామని నమ్మించి మోసం చేసింది కాంగ్రెస్ కాదా?

ఓట్లు కావాలి కానీ తెలంగాణ ప్రజల బాగోగులు వద్దా?

పార్టీల వైఖరిపై ప్రజలు చర్చ జరపాలి : సీఎం కేసీఆర్

నల్లగొండ, అక్టోబర్ 31 (మనం న్యూస్): ప్రజా సంక్షేమం కోసం పని చేస్తున్న వారిని గెలిపించి ప్రోత్సహించాలని సీఎం కేసీఆర్ పిలుపునిచ్చారు. మంగళవారం మిర్యాలగూడ ప్రజా ఆశీర్వాద సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 'నేను చెప్పేమాటలను దళితబిడ్డలు, దళిత మేధావులు ఆలోచన చేయాలి. యుగయుగాలు, తరతరాలుగా దళితజాతి అణచివేతకు గురవుతున్నది. ఇంకెన్ని యుగాలు అలా ఉండాలి. ఎందుకు ఉండాలి. వాళ్లు మనతోటి మనుషులు కారా? గౌరవంగా బతకాలని కోరికలు లేవా? వాళ్లకు ఎమోషన్స్ లేవా? ప్రేమలు లేవా? ఎందుకింత అన్యాయం. ఆ జాతికి జరగాలి ? కాంగ్రెస్ స్వతంత్రం వచ్చిన నాడే వెనుకబడ్డ జాతులు ఏవీ.. మూడునాలుగు నిమన్న కులాలేవి అని గుర్తించి.. వారి కోసం స్పెషల్ గ్రోత్ ఇంజిన్ పెట్టి ప్రత్యేక అభివృద్ధి చేసే కార్యక్రమాలు పెట్టి ఉంటే.. వాళ్ల దరిద్రం తీరకపోవునా? దేశంలో ఏ నాయకుడు చేయలేదు. ఏ ప్రభుత్వం చేయలేదు. దళిత బంధు పథకాన్ని పుట్టించిందే కేసీఆర్. ఎవడూ చేయలేదు. ఒకటే రోజు చేయకపోవచ్చు.. రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్ అంత లేకపోవచ్చు. కానీ ఆ నినాదం వస్తే.. వారిలో ఆత్మవిశ్వాసం రావాలి.. దఫాల వారీగా అయినా సరేనని కంకణం కొట్టుకొని ఇంటికి రూ.10లక్షలు ఇచ్చేలా దళితబంధు కార్యక్రమాన్ని తీసుకువచ్చాం. దళిత సమాజం ఆలోచన చేయాలి. ఇలా చేసే వారిని ప్రోత్సహించాలి.. గెలిపించాలి' అని

..మిగతా 2లో

ప్రజలు ఆలోచించి ఓటు వేయాలి

తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చే పరిస్థితి లేదు

తెలంగాణ కాంగ్రెస్‌లో డజన్‌మంది సీఎం పదవికి పోటీ

ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డిని బంపర్ మెజార్టీతో గెలిపించాలి : సీఎం

వివరాలు.. 2లో

కాంగ్రెస్ పార్టీకి ప్రజాబలం ఉంది

ఇందిరమ్మ రాజ్యం రావాలి

దొరల తెలంగాణ, ప్రజల తెలంగాణ మధ్య యుద్ధం

కాంగ్రెస్ హయాంలో ఎన్నో చారిత్రాత్మక నిర్ణయాలు

బీఆర్ఎస్, బీజేపీ, ఎంఐఎం పార్టీలు ఒకటే

బీఆర్ఎస్, బీజేపీ కలిసి ప్రజల సొమ్ము దోపిడీ చేశాయి

కౌలు రైతులకూ రైతు భరోసా ఇస్తాం

కొల్లాపూర్ బహిరంగ సభలో రాహుల్ కీలక వ్యాఖ్యలు

హైదరాబాద్, అక్టోబర్ 31 (మనం న్యూస్): తెలంగాణలో అధికారమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ దూకుడు పెంచింది. రెండో విడత ప్రచారంలో భాగంగా రెండు రోజుల నుంచి కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్, కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే తెలంగాణలో పర్యటించారు. ఇవాళ..

..మిగతా 2లో



హ్యాకింగ్ కలకలం

ఆ హ్యాక్ అలర్ట్.. నకిలీది కావొచ్చు

విపక్షాల ఆరోపణలపై యాపిల్ స్పష్టత

యాపిల్ సంస్థ నుంచి ప్రతిపక్ష ఎంపీలకు అలర్ట్

కేంద్రం హ్యాక్ చేస్తోందని ప్రతిపక్షాల ధ్వజం

ప్రతిపక్షాల హ్యాకింగ్ ఆరోపణలపై స్పందించిన కేంద్రం

దర్యాప్తునకు ఆదేశించిన కేంద్రం

వివరాలు.. 2లో

ట్యాపింగ్‌పై మాకేం భయం లేదు..

కావాలంటే నా ఫోన్ ఇస్తా

రాహుల్ గాంధీ

ప్రతిపక్షాల ఫ్యూజ్‌లు ఎగిరిపోయాయి

పోడు భూములకు పట్టాలు ఇచ్చిన ఘనత కేసీఆర్‌దే

కాంగ్రెస్, బీజేపీలకు ఓటు వేస్తే చీకటి రోజుల్లోకి వెళ్తాం

మనిషి పుట్టుక నుంచి చచ్చేదాకా కేసీఆర్ పథకాలు

కొడంగల్లో చెల్లని నువ్వు కామారెడ్డిలో చెల్లుతవా..?

రేవంత్ రెడ్డిపై మంత్రి కేటీఆర్ వ్యంగ్యాస్త్రం

కామారెడ్డి, అక్టోబర్ 31 (మనం న్యూస్): కామారెడ్డి నియోజకవర్గంలో ముఖ్యమంత్రి కేసీఆర్‌పై పోటీ చేస్తానంటున్న పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డికి తెలంగాణ ఐటీ, పరిశ్రమల

..మిగతా 2లో

మా ఆరు గ్యారెంటీలే.. మా అభ్యర్థులు

మూడోసారి సీఎం అయితే ఇంకో లక్ష కోట్లు సంపాదిస్తారు

ఇంట్లో నలుగురు ఉంటే నాలుగు పదవులు ఇచ్చావు.. ఈ సారి వస్తే మీ మనవడికి కూడా పదవులు ఇచ్చుకోవడానికా..?

పాలమూరు ప్రజాభేరి సభలో రేవంత్ రెడ్డి

కొల్లాపూర్,అక్టోబర్ 31 (మనం న్యూస్): ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కొల్లాపూర్‌లో మంగళవారం సాయంత్రం ఏర్పాటు చేసిన పాలమూరు ప్రజాభేరి సభలో రేవంత్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ.. ఈ సభకు ప్రియాంక గాంధీ రావాల్సిందని.. కానీ, ఆమె ఆరోగ్యం బాగా లేకపోవడంతో రాలేకపోయారని చెప్పారు. మూడోసారి సీఎం అయితే ఇంకో లక్ష కోట్లు సంపాదిస్తారు కేసీఆర్ అని ఆయన ఆరోపించారు. నీ ఇంట్లో నలుగురు ఉంటే నాలుగు పదవులు ఇచ్చావు.. మూడో సారి వస్తే వాళ్ళ ఇంట్లో మనవడు.. కూడా పదవులు ఇచ్చు

..మిగతా 2లో

మహారాష్ట్రలో ఉద్రిక్త పరిస్థితులు

పలు ప్రాంతాల్లో 144 సెక్షన్ అమలు

జాల్నా, అక్టోబర్ 31 : మహారాష్ట్రలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. గత కొంత కాలంగా మహారాష్ట్రలో

..మిగతా 2లో

9

నేడు సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ

ఏర్పాట్లు పూర్తి : ఎమ్మెల్యే సండ్ర

బీఆర్ఎస్‌లో చేరిన కొత్త జైపాల్ రెడ్డి, ఇద్దరు బీజేపీ కార్పొరేటర్లు

7

మంచిమాట

ఎవరి ధనం కోసమో ,
ఎవరి బంధం కోసమో
మనం పాకులాడే
అవసరంలేదు.
మన మాట మన గుణం
బాగుంటే అవే మన
దగ్గరకు వస్తాయి.!

శుభోదయం

15 ఏళ్లూ జనంలోనే ఉన్నా..

ప్రతి ఇంటికీ సంక్షేమం అందించా..

విద్యారంగ వ్యాప్తికి ప్రత్యేక కృషి

పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణానికి భూ సేకరణ

పని చేసే ప్రభుత్వాన్ని, అందుబాటులో ఉండే ఎంఎల్ఏను గెలిపించండి

సత్తుపల్లి ఎంఎల్ఏ సండ్ర వెంకటవీరయ్య

వివరాలు.. 9లో

పటేల్‌ను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి లక్ష్యాన్ని సాధించాలి

కేవడియా, అక్టోబర్ 31 : రానున్న 25 ఏళ్లు భారత్‌కు అత్యంత ముఖ్యమైన కాలమని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ స్ఫూర్తితో ఈ దేశాన్ని సుసంపన్నదేశంగా మార్చాలని పేర్కొన్నారు. మంగళవారం గుజరాత్‌లోని కేవడియాలో పటేల్ జయంతిని పురస్కరించుకొని ఐక్యతా విగ్రహం వద్ద నివాళి అర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ప్రజలను ఉద్దే శించి మాట్లాడుతూ.. విపక్షాలపై విమర్శలు గుప్పించారు. 'బుజ్జగిం పు రాజకీయాలు చేసేవారు భవిష్యత్తులో వచ్చే ప్రమాదాలను చూడ లేరు. ఉగ్రవాదానికి మద్దతు ఇచ్చేవారికి అండగా నిలబడేందుకూ వెనకాడరు. కొంతమంది రాజకీయ నేతలకు సానుకూల అంశాలు కనిపించవు. వారు దేశ ఐక్యత కంటే సొంత లక్ష్యాలకే ప్రాధాన్యం ఇస్తారు' అని విపక్షపార్టీలపై మోదీ మండిపడ్డారు. అలాగే త్వరలో జరగనున్న పలు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు, 2024 సార్వత్రిక ఎన్ని కల గురించి ప్రస్తావిస్తూ.. అలాంటి నేతలు దేశాన్ని విభజించడం ద్వారా ఎన్నికల్లో లబ్ధి పొందాలనుకుంటారని దుయ్యబట్టారు. వచ్చే 25 ఏళ్లలో భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా మార్చాలని, అందు కోసం పటేల్‌ను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి లక్ష్యాన్ని సాధించాలని సూచించారు. ఈ సందర్భంగా ఆర్టికల్ 370రద్దు గురించి ప్రస్తావి స్తూ.. కశ్మీర్, దేశం మధ్య అడ్డుగా ఉన్న ఆర్టికల్ 370 గోడ కూలి పోయిందని, ఈ విషయంలో సర్దార్ ఎక్కడున్నా సంతోషిస్తారన్నారు. పటేల్ జయంతిని పురస్కరించుకొని గుజరాత్‌లో భారీ స్థాయిలో యూనిటీ డే పరేడ్‌ను నిర్వహించారు. సీఆర్పీఎఫ్ మహిళా సిబ్బంది చేసిన విన్యాసాలను వీక్షించారు. ఈ సందర్భంగా వారి ధైర్యసాహ సాలను మోదీ అభినందించారు.

హ్యాకింగ్ కలకలం

న్యూఢిల్లీ, అక్టోబర్ 31 : దేశవ్యాప్తంగా పలువురు విపక్ష ఎంపీల ఐఫోన్లకు మంగళవారం హ్యాకింగ్ అలర్ట్ మెసేజ్‌లు రావడం తీవ్ర కలకలం రేపింది. ప్రభుత్వ ఆధ్వర్యంలో పనిచేసే హ్యాకర్లు మీ ఫోన్ హ్యాక్ చేసేందుకు ప్రయత్నిస్తున్నారు అని ఆ సందేశం రావడంతో.. కేంద్ర ప్రభుత్వంపై ప్రతిపక్షాలు భగ్గుమన్నాయి. ఇది కాస్తా వివాదాస్పదం కావడంతో ఐఫోన్ తయారీ సంస్థ యాపిల్ స్పందించింది. అలాంటి హ్యాకింగ్ ప్రయత్నం ఏమీ జరగలేదని తెలిపింది. ఇలాంటి నోటిఫికేషన్లు ఒక్కోసారి నకిలీ అలర్టు కూడా కావొచ్చని స్పష్టం చేసింది. ఈ మేరకు అధికారికంగా ప్రకటన విడుదల చేసింది. ఈ అలర్ట్ నోటిఫికేషన్లను నిర్దిష్టంగా అధికారికంగా పనిచేసే హ్యాకర్ల పనిగా ఆపాదించలేం. హ్యాకింగ్ చేసేందుకు వారు అధునాతన పద్ధతులను అవలంబిస్తారు.దీనికి అవసరమైన నిధులు, టెక్నాలజీ వారికి ఎప్పుడూ అందుబాటులో ఉంటాయి. వారి హ్యాకింగ్ దాడులు ఎప్పటికప్పుడు మారుతుంటాయి. ఇలాంటి దాడులను గుర్తించడం అనేది నిఘా సంకేతాలపై ఆధారపడి ఉంటుంది. యాపిల్ ఫోన్లకు వచ్చే అలర్ట్ నోటిఫికేషన్లు ఒక్కోసారి నకిలీ హెచ్చరికలు అయి కూడా ఉండొచ్చు. లేదా కొన్ని దాడులను గుర్తించలేం కూడా..!'' అని యాపిల్ తమ ప్రకటనలో వెల్లడించింది.

అయితే, విపక్ష ఎంపీలకు నేడు ఆ హ్యాక్ అలర్ట్ మెసేజ్లు ఎందుకు వచ్చాయన్నది చెప్పేందుకు యాపిల్ నిరాకరించింది. ఈ అలర్ట్ నోటిఫికేషన్ జారీ చేయడానికి గల కారణాలను మాత్రం మేం వెల్లడించలేం. ఎందుకంటే.. దాన్ని బయటపెడితే హ్యాకర్లు భవిష్యత్తులో మా నిఘా నుంచి తప్పించుకునే అవకాశముంది అని యాపిల్ స్పష్టం చేసింది.

కాంగ్రెస్ నేతలు శశిథరూర్, పవన్ ఖేడా, ఆప్ ఎంపీ రాఘవ్ చద్దా, శివసేన ఎంపీ ప్రియాంక చతుర్వేది, టీఎంసీ ఎంపీ మహువా మెయిత్రా సహా పలువురు విపక్ష పార్టీల నేతల ఐఫోన్లకు మంగళవారం ఈ అలర్ట్ మెసేజ్ వచ్చింది. దీంతో వారు ఆ స్క్రీన్షాట్లను సోషల్మీడియాలో షేర్ చేస్తూ.. కేంద్రం తమ ఫోన్లను హ్యాక్ చేసేందుకు ప్రయత్నిస్తోందని దుయ్యబట్టారు. అయితే, భారత్‌లోనే గాక.. ప్రపంచవ్యాప్తంగా 150 దేశాల్లో పలువురు ఐఫోన్ యూజర్లకు ఈ అలర్ట్ నోటిఫికేషన్లు వచ్చినట్లు యాపిల్ వర్గాలు వెల్లడించాయి.

దర్యాప్తు చేస్తున్నాం: కేంద్రం

కాగా.. ఈ పరిణామాలపై కేంద్ర ఐటీ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ స్పందిస్తూ విపక్షాల ఆరోపణలు కొట్టిపారేశారు. ''ఈ అలర్ట్ నోటిఫికేషన్లు భారత్లో మాత్రమే గాక, 150 దేశాల్లోని యూజర్లకు వచ్చినట్లు యాపిల్ వర్గాలు స్పష్టం చేశాయి. ఒక్కోసారి నకిలీ అలర్టు కూడా వస్తుంటాయని ఆ సంస్థ పేర్కొంది. అయితే దీనిపై సమగ్ర దర్యాప్తు చేపట్టాలని ఆదేశించాం. ఈ మెసేజ్‌లు వచ్చినవారు దర్యాప్తునకు సహకరించాలని కోరుతున్నాం అని కేంద్రమంత్రి తెలిపారు.

ట్యాపింగ్‌పై మాకేం భయం లేదు..

న్యూఢిల్లీ, అక్టోబర్ 31 : అదానీ వ్యవహారాన్ని తెరపైకి తీసుకురాగానే.. దర్యాప్తు సంస్థలను, నిఘా కార్యకలాపాలను కేంద్ర ప్రభుత్వం రంగంలోకి దించినట్లు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. తన కార్యాలయ సిబ్బంది సహా పలువురు ప్రతిపక్ష నేతల ఐఫోన్లకు హ్యాకింగ్కు సంబంధించిన హెచ్చరికలు రావడంపై ఆయన ఈ మేరకు స్పందించారు. 'మాకేం భయం లేదు. మీరు ఎన్ని ఫోన్లు ట్యాపింగ్ చేయాలనుకుంటే అన్ని చేయండి. ఫర్వాలేదు. కావాలంటే నా ఫోన్ కూడా ఇస్తాను' అని రాహుల్ వ్యాఖ్యానించారు. అదానీ వ్యవహారంలో భాజపా ప్రభుత్వం తప్పుదోవ పట్టించే రాజకీయాలకు పాల్పడుతోందని రాహుల్ విమర్శించారు. దేశంలో అదానీదే అధిపత్యమని, ఆ తర్వాతే ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, అమిత్ షాలని పేర్కొన్నారు. అధికారం మరొకరి చేతుల్లో ఉందని వ్యాఖ్యానించారు. అదానీ వ్యవహారాన్ని లేవనెత్తగానే తమపై నిఘా కార్యకలాపాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు.

ప్రతిపక్షాలవి నిరాధార ఆరోపణలు: బీజేపీ

ఐఫోన్ హ్యాకింగ్ అలర్ట్‌పై ప్రతిపక్షాల ఆరోపణలను భాజపా ఖండించింది. ప్రభుత్వంపై నిరాధార, తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని పార్టీ సీనియర్ నేత రవిశంకర్ ప్రసాద్ విమర్శించారు. ప్రభుత్వంపై ఆరోపణలు చేసే బదులు ఈ వ్యవహారాన్ని యాపిల్ సంస్థ దృష్టికి తీసుకెళ్లాలని, కేసులు దాఖలు చేయాలని సూచించారు. ప్రతిపక్ష నేతల ఆరోపణలపై యాపిల్ సంస్థ స్పష్టత ఇవ్వాల్సి ఉందన్నారు. గతంలో పెగాసస్ వ్యవహారంపై దర్యాప్తు చేసేందుకు సుప్రీంకోర్టు నియమించిన కమిటీ ముందు రాహుల్ గాంధీ తన ఐఫోన్ను డిపాజిట్ చేయడానికి నిరాకరించారన్న అంశాన్ని గుర్తుచేశారు.

ఎందుకింత అన్యాయం

(మొదటిపేజీ తరువాయి)

పిలుపునిచ్చారు. 'ఒరవడిలోపడి కొట్టుకు పోవద్దు. గెలిపిస్తే ఇంకా చేయాలని అనిపిస్తుంది. గతంలో బ్యాంకుల్లో అప్పులుంటే.. బ్యాంకుల వాళ్లు తలుపులు తీసుకొని పోతుండే. గవర్నమెంట్ కూడా వారికి సపోర్టు చేస్తుండే. కానీ రైతు పరిస్థితి మెరుగుపరచాలని ఎన్నడూ ఏ పార్టీ ప్రభుత్వం ఆలోచించలే. తెలంగాణ వచ్చాక తీవ్రమైన సమీక్ష జరిపి.. ఏ రంగం నుంచి పని మొదలు కావాలి? మన పునాది ఎక్కడ పడాలి ? గ్రామాలు, పల్లెలు ఎట్లా కళకళలాడాలి ? పచ్చదనం ఎట్లా ఉండాలని ఒక్కొక్క కార్యక్రమాలు నిర్ణయించాం. ఆడబిడ్డల గోస తీరాలని, దూప తీరాలని మిషన్ భగరీథ ద్వారా శుద్ధమైన మంచినీళ్లు తెచ్చుకున్నాం. కరెంటు బాధను శాశ్వతంగా దూరం చేసుకున్నాం. ఈ జిల్లాకు చెందిన కరెంటు మంత్రి జగదీశ్‌రెడ్డి, భాస్కర్‌రావు ముందుకువచ్చి దామర చర్లను చూపించడంతో రూ.30 వేలకోట్లతో అల్ట్రామెగా పవర్‌పాయింట్ రూపుదిద్దుకుంటున్నది. ఈసారి భాస్కర్‌రావును లక్ష ఓట్ల మెజారిటీతో గెలిస్తే భాస్కర్‌రావు కోరిన కోర్కెలు నెరవేరుస్తా. అక్కడి నిరుద్యోగులకు పవర్ప్లాంట్లో ఉద్యోగాలు వచ్చేలా చేయిస్తా. మంచిపనులు కోసం తపించే.. మంచి నాయకుడు ఎప్పుడు ఉన్నా వారిని గెలిపించే ప్రయత్నం జరగాలి' అన్నారు.

ప్రయాణం ఇలాగే కొనసాగితే మంచిది..

'ఇవాళ సమస్యలన్నీ ఒకటి తర్వాత ఒకటి తీర్చుకుంటున్నాం. ముందుకెళ్తున్నాం. ఒక రాష్ట్రం, ఒక దేశం బాగుపడ్డదా? లేదా? అని తెలుసుకునేందుకు కొన్ని గీటురాళ్లు ఉంటాయ్. అంతర్జాతీయ ప్రామాణికతలు ఉంటాయి. ఏ రాష్ట్రం బాగుపడ్డదా లేదా? అని చూసేందుకు గీటురాయి ఆ రాష్ట్ర తలసరి ఆదాయం ఎంత ? తలసరి విద్యుత్ వినియోగం ఎంత? అని చూస్తారు. రాష్ట్రం ఏర్పడ్డనాడు తలసరి ఆదాయం లక్షలోపు ఉండే. మనస్థానంలో దేశంలో అప్పుడు 15వ స్థానంలో ఉండే.

70 సంవత్సరాల నుంచి మనకన్నా పెద్ద రాష్ట్రాలున్నాయి. కేవలం పది సంవత్సరాల చిన్న వయసున్న తెలంగాణ ఈ రోజు తలసరి ఆదాయంలో నెంబర్ వన్ అని గర్వంగా తెలుపుతున్నా. తలసరి విద్యుత్ వినియోగంలో నంబర్ వన్ స్థానంలో ఉంది. మంచినీళ్ల సరఫరాలో నెంబర్ వన్గా ఉన్నాం. సాగునీళ్ల బాధ తీరబోతున్నది. రాబోయే రెండేళ్లలో తీరిపోతుంది. పేదలు, నిరుపేదలు, రైతాంగాన్ని వెంబడేసుకొని కొనసాగుతున్న ముందుకెళ్తున్న ఈ ప్రయాణం ఇదేవిధంగా కొనసాగితే మంచిది. వేరేవాళ్లు వస్తే డిస్టబెన్స్ వస్తుంది. వాళ్ల వైఖరి, ఆలోచన సరళి మీకు తెలుసునన్నారు.

ప్రజలు ఆలోచించి ఓటు వేయాలి

హుజూర్‌నగర్, అక్టోబర్ 31 (మనం న్యూస్): తెలంగాణ కాంగ్రెస్ నాయకులు దద్దమ్మలు కావడం వల్లనే 1956లో స్వతంత్ర రాష్ట్రంగా ఉన్న హైదరాబాద్ రాష్ట్రం ఆంధ్రప్రదేశ్‌లో విలీనమై 58సంవత్సరాలు ఆంధ్ర పాలనలో అన్ని రంగాల్లో దోపిడి కాబడి గోసపడి తెలంగాణ రాష్ట్ర సమితి ద్వారా తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నామని ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. హుజూర్‌నగర్ నియోజకవర్గ కేంద్రంలో మంగళవారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో ముఖ్యమంత్రి కేసీఆర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించుకునేందుకు ప్రజలు మంచి పనిచేసే వారిని గుర్తించి ఆలోచించి ఓటు వేయాలన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే పరిస్థితి లేదని ఆ పార్టీలో డజన్‌మంది ముఖ్యమంత్రి పదవి రేస్‌లో ఉన్నారని రైతుబంధు, ధరణిని ఎత్తివేస్తామన్న కాంగ్రెస్ పార్టీకి ప్రజలు ఓటు ద్వారా గుణపాఠం చెప్పాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న ఆసరా పెన్షన్లు, రైతుబంధు, రైతుబీమా, కళ్యాణలక్ష్మీ, షాదిముబారక్, బీసీ, దళితబంధు పథకాలు, రేషన్‌ద్వారా సన్న బియ్యం పంపిణీ, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అల్పాహారం, మధ్యాహ్న భోజనపథకం, కంటి వెలుగు, రూ. 400లకే వంట గ్యాస్ వంటి సంక్షేమ పథకాలను ప్రజలలోకి విస్తృతంగా తీసుకెళ్ళి బీఆర్ఎస్ పార్టీని గెలిపించుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. హుజూర్‌నగర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డిని బంపర్ మెజార్టీతో గెలిపించాలని నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిషలు కృషి చేస్తున్నారని, ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి కోరిన విధంగా పారిశ్రామిక కేంద్రం నిర్మాణం ఎన్ఎస్పీ కెనాల్ ఆధునికరణ పనులు, ఎత్తిపోతల పథకాలు, లిఫ్ట్ నిర్మాణాలు, చేపట్టి ప్రతి ఏకరాకు సాగు నీరు అందేందుకు సహకరిస్తానన్నారు. వరిసాగులో దేశంలోనే తెలంగాణరాష్ట్రంలో 2వ స్థానంలో ఉందని తెలంగాణ రైతుల కళలను సాకారం చేసిన ఘనత నాదే అన్నారు. రైతులకు 24గంటల ఉచిత విద్యుత్, రైతుబంధు, రైతుబీమా పథకాలు దేశంలో ఏ రాష్ట్రంలో లేవన్నారు. ధరణి వ్యవస్థ ద్వారా రైతుల భూములకు రక్షణ కల్పించామన్నారు. నవంబర్ 30న జరిగే పోలింగ్ రోజు కారు గుర్తుపై ఓటు వేసి బీఆర్ఎస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి మాట్లాడుతూ... హుజూర్‌నగర్ నియోజకవర్గానికి ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చానని 4సంవత్సరాల పాలన కాలంలో రూ.4వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టానన్నారు. జనం మధ్యలో ఉన్న జనం కోసమే పనిచేశా ప్రజలు ఆశీర్వధించి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ మంత్రి జగదీష్‌రెడ్డి, మాజీ స్పీకర్ మధుసూధనచారి, రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, కాసోజు శంకరమ్మ, స్థానిక ప్రజాప్రతినిధులు, ముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీకి ప్రజాబలం ఉంది

(మొదటిపేజీ తరువాయి)

ప్రియాంక గాంధీ పర్యటించాల్సి ఉండగా.. అనారోగ్య కారణాల తో చివరి నిమిషంలో కొల్లాపూర్ పర్యటనను రద్దు చేసుకున్నారు. దీంతో మంగళవారం ఉమ్మడి మహమూబ్ నగర్‌లోని కాంగ్రెస్ కొల్లా పూర్‌లో నిర్వహించిన పాల మూరు ప్రజా భేరి సభలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయ న మా ట్లాడుతూ.. ప్రజల తెలంగాణ దొరల తెలంగాణ మధ్య ఈ ఎన్నికలు జరుగుతున్నాయన్నారు. సీడబ్ల్యూసీ మీటింగ్ ఉండే.. దాన్ని వద్దనుకు ని కొల్లాపూర్‌కి వచ్చానని, కేసీఆర్ కుటుంబం ఒక వైపు.. తెలంగాణ సమాజం.. యువత.. మహిళలు మరోవై పు ఉన్నారన్నారు. దొరల తె లంగాణలో ఏం జరుగుతుందో సమాజం చూస్తూనే ఉందని, కాళేశ్వ రం ప్రా జెక్టు పేరుతో దగా చేసిందన్నారు రాహుల్ గాంధీ. కాళేశ్వరం కట్టించి ఏడాది కూడా కాలేదని, అప్పుడే కూలిపోయే పరిస్థితి వచ్చింది అంటే మనం అర్థం చేసుకోవచ్చునన్నారు. కాంగ్రెస్ పార్టీ అనేక ప్రాజె క్టులు కట్టింది.. నాగార్జున సాగర్, సింగూర్, జూరాల కట్టింది కాంగ్రె స్సే.. మేము కట్టిన అన్ని ప్రాజెక్టులు చూడండి.. మరో వైపు కాళేశ్వరం చూడండి.. తెలం గాణలో బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్యనే పోటీ.. బీజేపీ, బీఆర్ఎస్, ఎంఐఎం ఒక్కటై పని చేస్తున్నాయని రా హుల్ గాంధీ వెల్లడించారు. అంతేకాకుండా.. 'ఇక్కడి కి మా సోదరి రావాల్సి ఉండే. మా చెల్లి రాలేని పక్షం లో నేను వచ్చా. మీకు.. మాకు ఉన్న బంధం కుటుం బ బంధం అందుకే నేను వచ్చా. కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో దగా చేసింది. బీజేపీ.. బీఆర్ఎస్ కలిసి ప్రజల సొమ్ము లూటీ చేస్తు న్నాయి. లక్ష కోట్లు.. కేసీఆర్ సొమ్ము దోచుకున్నాడు. రైతులు.. పేద లు.. సామాన్యుల నుండి మింగేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదలకు భూములు ఇచ్చింది. కానీ కేసీఆర్ ప్రభుత్వం వెనక్కి లాక్కుంటుంది. ధరణి పేరుతో భూములు లాక్కుని కుట్ర జరుగుతోంది. తెలంగాణలో 20 లక్షల మందికి ధరణితో నష్టం. ధరణితో కేవలం కేసీఆర్ కుటుం బంకె లాభం జరిగింది. రెవెన్యూ.. లిక్కర్.. ఇసుక అమ్ముకునే శాఖ అన్నీ కేసీఆర్ కుటుంభం దగ్గరే ఉన్నాయి. తెలంగాణ పోరాటం దొరల తెలంగాణ కోసం కల కనలేదు. ప్రజల తెలంగాణ కోరుకుంది, తెలం గాణలో బీఆర్ఎస్.. కాంగ్రెస్ మధ్యనే పోటీ. బీజేపీ..బీఆర్ఎస్.. ఎంఐ ఎం ఒక్కటై పని చేస్తున్నాయి. లోక్ సభలో కేసీఆర్.. బీజేపీ కి మద్దతు ఇస్తోంది. జీఎస్టీ.. రైతు చట్టాలకు కూడా మద్దతు పలికింది. బీజేపీ.. ఎంఐఎంకి ఓటేస్తే బీఆర్ఎస్కి వేసినట్టే. ఇక్కడ బీఆర్ఎస్తో.. మిగిలిన రాష్ట్రాల్లో బీజేపీతో కొట్లాడుతున్నాం. ఇక్కడ బీఆర్ఎస్ని ఓడగొడతాం.

2024లో ఢిల్లీలో కూడా బీజేపీని నిలువరిస్తాం. తెలంగాణ లో అధికారం.. డబ్బులు.. మీడియా కేసీఆర్ వెంట ఉన్నాయి, ప్రజలు కాంగ్రెస్‌తో ఉన్నారు. ప్రజలు.. కాంగ్రేస్ కార్యకర్తలు కలిసి.. ప్రజల తెలంగాణ కోసం పని చేయండి. ఇవాళ ఇందిరా గాంధీ వర్ధంతి. మనది రాజకీయ బంధం కాదు.. కుటుంబ బంధం. మా నానమ్మకి తెలంగాణ అండగా నిలబడింది. జీవితంలో చారిత్రాత్మక సత్యం మరిచిపోలేను. మీరు పోరాడితే.. సోనియాగాంధీ తెలంగాణ ఇచ్చారు. కేసీఆర్ దోచుకున్న సొమ్మును.. మేము అధికారంలోకి రాగానే ప్రజల జేబులోకి వచ్చేలా చేస్తాం.' అని రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు.

కాంగ్రెస్ వస్తే రైతుబంధు నిలిచిపోతుందని ఆరోపిస్తున్నారు. అం దులో వాస్తవం లేదు.. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కౌలు రైతులతో సహా అందరికీ రైతు భరోసా కింద రూ.15వేలు అందిస్తాం. ఉపాధి హా మీ కూలీలకు కూడా రూ.12వేలు ఇచ్చి ఆదుకుంటాం. ఢిల్లీలో ముఖ్య మైన సమావేశం ఉన్నా.. ప్రియాంక అనారోగ్యం దృష్ట్యా నేను ఈ పర్యటనకు వచ్చా. మనది రాజకీయ అనుబంధం కాదు.. కుటుంబ అనుబంధం. కొల్లాపూర్ సభకు తప్పక వస్తానని ప్రియాంక హామీ ఇ చ్చారు. అందుకే, టికెట్ల విషయంలో ఢిల్లీలో సీఈసీ భేటీ ఉన్నా సభకు హాజరయ్యా. ఓవైపు సీఎం కుటుంబం.. మరోవైపు తెలంగాణ సమా జం.. నిరుద్యోగులు, మహిళలున్నారు. దొరల తెలంగాణలో ఏం జరు గుతుందో ప్రజలు గమనిస్తున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో రూ. లక్ష కోట్ల అవినీతి జరిగింది. బీఆర్ఎస్, బీజేపీ కలిసి తెలంగాణ ప్రజ ల సొమ్ము దోపిడీ చేశాయి అని రాహుల్ గాంధీ ఆరోపించారు. పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, రాష్ట్ర ఇన్చార్జి మాణిక్రావు ఠాక్రే, సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, జూపల్లి కృష్ణారావు తదితరులు సభలో పాల్గొన్నారు.

ప్రతిపక్షాల ఫ్యూజ్‌లు ఎగిరిపోయాయ్

(మొదటిపేజీ తరువాయి)

శాఖ మంత్రి కేటీఆర్ వ్యంగ్యాస్త్రం సంధించారు. కొడంగల్లో చెల్లని నువ్వు కామారెడ్డిలో చెల్లుతవా..? అని మంత్రి ప్రశ్నించారు. మాచారెడ్డి మండలం గజ్యా నాయక్ తండాలో ఏర్పాటు చేసిన రామా రెడ్డి, మాచారెడ్డి మండలాల కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో మంత్రి కేటీఆర్ మాట్లాడారు. ఎన్నికల ప్రచారంపై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. 'సీఎం కేసీఆర్ కామారెడ్డి నుంచి పోటీ చేస్తానని చెప్పడంతో ప్రతిపక్షాల ఫ్యూస్లు ఎగిరిపోయాయి. కామారెడ్డి రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలుస్తుంది. రాష్ట్రం మొత్తం కామారెడ్డి వైపు చూస్తున్నది. గంప గోవర్ధన్ ఆహ్వానం మేరకు సీఎం కేసీఆర్ కామారెడ్డి నుంచి పోటీ చేస్తున్నారు. ఒక నాయకునికి కావల్సింది ప్రాంతం అభివృద్ధి, ప్రజల సంక్షేమం. రాష్ట్రంలోని 119 నియోజిక వర్గాల ప్రజలు కేసీఆర్ గారిని అభిమా నిస్తున్నారు. కామారెడ్డి నుంచి కేసీఆర్ పోటీ చేయడం మన అదృష్టం. ప్రభుత్వం వచ్చాక వచ్చే అరు నెలల్లో మద్దిమల్ల నుంచి మాచారెడ్డికి కాళేశ్వరం ద్వారా సాగునీరు తీసుకొస్తాం' అని అన్నారు. 'గిరిజన బిడ్డల పోడు భూములకు పట్టాలు ఇచ్చిన ఘనత కేసీఆర్ది. రాబోయే రోజుల్లో అర్హులందరి పోడు భూములకు పట్టాలు ఇస్తాం. 3,146 తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చిన నాయకుడు కేసీఆర్. కామారెడ్డి కోసం రాబోయే రోజుల్లో ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యాల యం ఏర్పాటు చేసి సమస్యలు పరిష్కారం చేస్తరు. కాంగ్రెస్, బీజేపీ నాయకులకు ఓటు వేస్తే తప్పు చేసిన వాళ్లం అవుతాం. సిమెంట్, సలకా ఇచ్చే నాయకులను నమ్మవద్దు. షబ్బీర్ అలీ కామారెడ్డి నుంచి పోటీ చేయడానికే భయపడుతున్నడు. రేవంత్ రెడ్డికి దమ్ముంటే కామారెడ్డి నుండి పోటీ చేయాలి. కొడంగల్లో చెల్లని నువ్వు కామా రెడ్డిలో చెల్లుతవా' అని మంత్రి ప్రశ్నించారు.

'మాచారెడ్డి మండలం ఉద్యమాల గడ్డ. గత ప్రభుత్వాలు బాగా పని చేసి ఉంటే ఇప్పుడు ఇంత గోస ఉండేది కాదు. 11 దఫాలు 70 లక్షల మంది రైతులకు రూ.73 వేల కోట్ల రైతుబంధు సాయం అందించిన నాయకుడు కేసీఆర్. కాంగ్రెస్ హయాంలో కరెంట్ ఉంటే వార్త. ఇప్పుడు 24 గంటల కరెంట్. కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డికే శివకుమార్ తెలంగాణకు వచ్చి తమ రాష్ట్రంలో 5 గంటల కరెంట్ ఇస్తున్నమని అన్నడు. అది చూసి మన రైతులు ముక్కున వెలేసుకు న్నరు. కాంగ్రెస్, బీజేపీలకు ఓటు వేస్తే మళ్ళీ చీకటి రోజుల్లోకి వెళ్తాం. కాబట్టి ఆలోచించి ఓటు వేయాలి' అని మంత్రి కేటీఆర్ సూచించారు. 'మూడోసారి కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యాక సౌభాగ్య లక్ష్మి పథకం ద్వారా నెలకు రూ.3 వేల చొప్పున అర్హులైన ఆడబిడ్డలకు ఇస్తాం. కేసీఆర్ భీమా పథకం ద్వారా తెల్ల రేషన్ కార్డు కలిగిన అన్ని కుటుం బాలకు బీమా సౌకర్యం కల్పిస్తాం. ఇప్పుడు తెలంగాణలో 3.5 కోట్ల టన్నుల వరి ధాన్యం పండిచే స్థాయికి ఎదిగాం. దేశంలో వరి ధాన్యం ఉత్పత్తిలో ఒకప్పుడు 15వ స్థానంలో ఉన్న మనం ఇప్పుడు మొదటి స్థానానికి చేరాం. అన్నపూర్ణ పథకం ద్వారా తెల్ల రేషన్ కార్డుదా రులందరికి సన్న బియ్యం ఇస్తాం. మన రాష్ట్రంలో మనిషి పుట్టుక నుంచి చనిపోయే వరకూ కేసీఆర్ పథకాలు ఉన్నాయి' అని మంత్రి చెప్పారు.

హనుమంతుడి గుడిలేని ఊరు.. కేసీఆర్ పథకంరాని ఇల్లు లేదు

'తెలంగాణలో హనుమంతుని గుడిలేని ఊరు లేదు. కేసీఆర్ పథకం లేని కుటుంబం లేదు. కార్యకర్తలే కథానాయకుల్లా మారి ప్రజలు ఓట్లు వేసే విధంగా ప్రయత్నం చేయాలి. రాష్ట్రంలో ఎక్కడరాని భారీ మెజారిటీ కామారెడ్డి నుంచి రావాలే. 30 రోజులు కార్యకర్తలం దరూ కష్టపడి పనిచేయండి. కామారెడ్డిని సిరిసిల్ల కంటే ఎక్కువ చూసుకుంటా' అని మంత్రి కేటీఆర్ హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో మంత్రితోపాటు ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్, ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ అయాచితం శ్రీధర్, ఫుడ్స్ కార్పోషన్ మాజీ చైర్మన్ తిర్మల్ రెడ్డి తదితరులు ఉన్నారు.

మా ఆరు గ్యారెంటీలే.. మా అభ్యర్థులు

(మొదటిపేజీ తరువాయి)

కోవడానికా..? అని ఆయన ప్రశ్నించారు. అంతేకాకుండా.. 'తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీ కి ఈ సారి అధికారం ఇవ్వండి. నల్లమల బిడ్డగా అడుగుతున్న 14 సీట్లు గెలిపించండి. పాల మూరును పసిడి పంటల జిల్లాగా మార్చాలి అంటే మనవాడే కీలక పదవిలో ఉండాలి. ఇవాళ నన్ను కాంగ్రెస్ అధ్యక్షుడుగా.. అవకాశం ఇచ్చారు సోనియాగాంధీ. ఈ సారి.. 14 సీట్లు గెలిపించండి. మా ఆరు గ్యారెంటీ లే.. మా అభ్యర్థులు. కేసీఆర్‌కి బుద్ధి ఉందా. కాంగ్రెస్ వస్తే రైతు బంధు రాదు అని అనడానికి బుద్ధి ఉండాలి. రైతులకు 15 వేలు.. భూమి లేని వాళ్లకు 12 వేలు ఇస్తాను అని సోనియాగాంధీ చెప్పింది వినలేదా..? ఇందిరమ్మ ఇళ్ల ఇస్తాం.. దుబ్బాక లో వాళ్ళ అభ్యర్థి ని ఎవడో కత్తి తో పొడిచాడు. కేసీఆర్.. కాంగ్రెస్ మీద నెపం మోపుతున్నాడు. మేము కత్తులతో పొడిచే వాళ్ళమే అయితే..నువ్వు..ని కొడుకు..అల్లుడు తిరిగే వాళ్ళా..? దేశం కోసం ప్రాణాలు ఇచ్చిన కుటుంబం మా పార్టీ. చిల్లర మల్లారా మాటలు మాట్లాడితే..చూస్తూ ఊరుకునేది లేదు' అని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.

మహారాష్ట్రలో ఉద్రిక్త పరిస్థితులు

(మొదటిపేజీ తరువాయి)

మరాఠా రిజర్వేషన్ డిమాండ్‌తో జరుగుతున్న ఉద్యమం ఇప్పుడు మహారాష్ట్రలో శరవేగంగా వ్యాపిస్తోంది. ఉద్యమానికి నేతత్వం వహిస్తున్న మనోజ్ జరంగే గత వారం రోజులుగా నిరాహార దీక్ష చేస్తున్నారు. అలానే ఉద్యమంలో పాల్గొన్న యువత ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఇప్పటికే చాలంది యువత ప్రాణాలను కోల్పోయారు. కాగా సోమవారం నిరాహార దీక్

హామీలు నెరవేర్చని బిఆర్ఎస్, బీజేపి పార్టీలు

- డబుల్‌బెడ్‌రూమ్, దళిత, బిసి బంధులు ఇవ్వని బిఆర్ఎస్
- ఉప ఎన్నికల హామీలు నెరవేర్చని ఎమ్మెల్యే రఘునందన్‌రావు
- దుబ్బాక కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీనివాస్‌రెడ్డి

తొగుట, అక్టోబర్ 31, మనం న్యూస్: ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేసిన బిఆర్ఎస్, బీజేపి పార్టీలకు ఓట్లు అడిగే హక్కు లేదని దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి విమర్శించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం సాయంత్రం శ్రీనివాస్ఎరడ్డి తన స్వగ్రామం తుక్కాపూర్‌లో కామిండ్ల దేవుడికి పూజలు నిర్వహించిన అనంతరం పెద్దమాసాన్‌పల్లి గ్రామంలోని ఎల్లమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వాదం తీసుకొని గుడికందుల, ఘనపురం గ్రామాల్లో ప్రచారం ప్రారంభించారు. ఈస ందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇండ్లు లేని పేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు కట్టిస్తామని చెప్పిన ముఖ్యమంత్రి కేసీఆర్ గుడికందుల, ఘనపురంలో అర్హులందరికీ ఇండ్లు కట్టించారా అని ప్రశ్నించారు. దళితబంధు, బిసిబంధు ఎంత మందికి ఇచ్చారో బిఆర్ఎస్ నాయకుల వద్ద జవాబు ఉందా అని, నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వకుండా నోటిఫికేషన్‌లకే పరిమితమైందని ఎద్దేవా చేశారు. దళితులకు మూడెకరాల భూమి, నిరుద్యోగ భృతి, రైతులకు ఉచిత ఎరువులు వంటి హామీలు నెరవేర్చకుండా ప్రజలను మభ్య పెట్టి ఓట్లు ఎలా అడుగుతున్నారని ప్రశ్నించారు. ఉప ఎన్నికల్లో గెలిచిన రఘునందన్‌రావు ఏ ఒక్క హామీని అమలు చేయకుండా ప్రజలను మభ్య పెట్టుడుతున్నాడన్నారు. సిద్దిపేట, గజ్వేల్ మాదిరిగి మల్లన్న సాగర్ నిర్వాసితులకు పరిహారం ఇప్పిస్తానని నేడు ఆ హామీలు నెరవేర్చకుండా ప్రజల్లోకి ఎలా వెళ్తారని ప్రశ్నించారు. దివంగత నేత ముత్యంరెడ్డి తొగుట మండల ప్రజల సౌకర్యార్థం బ్రిడ్జి మంజూరు చేస్తే నేటి వరకు కట్టలేదని, బ్రిడ్జి నిర్మాణానికి ఎంపి, ఎమ్మెల్యేలు ఫోటోలు దిగారు కానీ బ్రిడ్జి మాత్రం ఎందుకు చేపట్టలేదో ప్రజలకు చెప్పాలన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఆరు గ్యారంటీలను ఖచ్చితంగా అమలు చేస్తుందన్నారు. తనను గెలిపిస్తే తొగుట మండలంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతానన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గాంధారి లత నరేందర్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్కం స్వామి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గొల్లపల్లి కనకయ్య, జిల్లా నాయకులు చెరుకు విజయరెడ్డి, యెన్నం భూపాల్‌రెడ్డి, బూస నిరంజన్‌రెడ్డి, మడల ఎస్సీ సెల్ అధ్యక్షులు లింగాల కృష్ణ, కిసాన్ సెల్ అధ్యక్షులు శ్రీనాకర్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి చిక్కుడు ఉప్పలయ్యతోపాటు తదితరులు పాల్గొన్నారు.

రైతులకిచ్చిన హామీలు నెరవేర్చని బిఆర్ఎస్

- తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్

కొమురవెల్లి, అక్టోబర్ 31, మనం న్యూస్: బిఆర్ఎస్ పార్టీ 2018 ఎన్నికల మేనిఫెస్టోలో రైతాంగానికి చెప్పినవన్నీ చేయలేదని, వ్యవసాయ రంగంలో సంక్షభంతో రైతుల ఆత్మహతయలు జరుగుతున్నాయని, దీంతో రాష్ట్రానికి ఆదాయం పెరగక రైతుల జీవన పరిస్థితి మెరుగు పడడం లేదని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్ అన్నారు. మండలంలోని మర్రిముచ్చాల గ్రామంలో జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో జిల్లా అధ్యక్షులు చల్లారపు తిరుపతిరెడ్డి అధ్యక్షతన నిర్వహించగా వ్యవసాయ శాస్త్రవేత్త ఎం.ఎస్. స్వామినాథన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించాఉ. అనంతరం శోభన్ మాట్లాడుతూ 2023 నవంబర్ 30న తెలంగాణకు జరగబోయే శాసనసభ ఎన్నికల్లో తిరిగి పాలకవర్గ బిఆర్ఎస్ మేనిఫెస్టో ప్రకటించిందని, కానీ గతంలో రైతులకు ఇచ్చిన హామీలను కూడా కనీసం అమలు చేయలేదన్నారు. ప్రస్తుతం పాస్‌పుస్తకాలు లేని లక్షల మంది రైతులకు రైతుబంధు రావడం లేదని, పోడు రైతులకు ప్రభుత్వం చెప్పిన మాటకు, తర్వాత అమలుకు పొంతన లేదన్నారు. ప్రభుత్వం రైతులను మోసం చేసిందని, నాలుగేళ్లుగా రుణమాఫీ అవుతుందని లోన్‌లు కట్టకపోవడంతో వడ్డీభారం పెరిగిందన్నారు. వడ్డీ భారాన్ని ప్రభుత్వం భరించి వెంటనే మాఫీ చేయాలన్నారు. ఏటా మిల్లర్లు, ధాన్యం కొనుగోలు సంస్థలు మార్కెట్ కమిటీలు కుమ్మక్కై రూ. 500 కోట్లు కుంభకోణం సాగించి రైతులను దివాళా తీయిస్తున్నారన్నారు. స్పష్టమైన ఆధారాలు చూపినా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. మహిళా రైతులకు ఎలాంటి పథకాలు లేవని, ముఖ్యంగా పంటల ఉత్పాదకత పెంచడానికి గతంలో ఉన్న వ్యవసాయ పరిశోధనలకు తగు నిధుల కేటాయింపులేవని, మరి రైతులకు ఏం కావాలన్నారు. రెవెన్యూ రికార్డులోని లోపాలను సరి చేయాలి, రిజర్వు బ్యాంక్ ఆదేశిక సూత్రాల ప్రకారం ప్రతి బ్యాంకు తమ వ్యాపార ధనంలో 18 శాతం పంట రుణాలు, 22 శాతం దీర్ఘకాలిక, అనుబంధ రుణాలు ఇవ్వాలన్నారు. పరిశోధనలకు, యూనివర్సిటీలకు తగిన బడ్జెట్ కేటాయింపులు చేసి కోల్డ్ స్టోరేజీలు, గోదాములు మండల స్థాయిలో నిర్మించాలన్నారు. వ్యవసాయ శాఖ ఏటా ప్రణాళిక రూపొందించి అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి సెట్టిపల్లి సత్తిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ఆముదాల మల్లారెడ్డి, నక్కల యాదవరెడ్డి, ముడోజు కనకాచారి, సహాయ కార్యదర్శులు తిప్పారపు శ్రీనివాస్, బద్దిపడగ కృష్ణారెడ్డి, సభ్యులు మల్లారెడ్డి, రాజవర్ధన్, నర్సిరెడ్డి, దేవేందర్‌రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతిపక్షాల దాడులకు భయపడేది లేదు

- ప్రభాకర్‌రెడ్డికి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకనే ప్రతిపక్షాల దాడులు
- మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి

తొగుట, అక్టోబర్ 31, మనం న్యూస్: ఎవరెన్ని కుట్రలు, కుతంత్రాలు చేసి దాడులు చేసినా బిఆర్ఎస్ శ్రేణులు భయపడేది లేదని మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి హెచ్చరించారు. మెదక్ ఎంపి, దుబ్బాక బిఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డిపై హత్యాయత్నం సంఘటనను నిరసిస్తూ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం తొగుటలో నల్ల జెండాలతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జీడిపల్లి రాంరెడ్డి మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చిన మహాత్మాగాంధీ బాటలో అహింసా బాటలో తెలంగాణ సాధించుకున్న చరిత్ర సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. తొమ్మిదేళ్ల బిఆరెస్ ప్రజా రంజక పాలనను చూసి ఓర్వలేక ప్రతిపక్ష పారీట్లు అధికారం కోసం తెలంగాణలో హింసాయుత వాతావరణాన్ని ప్రేరేపిస్తున్నారన్నారు. ప్రభాకర్‌రెడ్డిపై జరిగిన హత్యాయత్నం ప్రజాస్వామ్యం మీద జరిగిన దాడిగా భావిస్తున్నామన్నారు. రెండుసార్లు ఎంపిగా గెలిచిన ప్రభాకర్‌రెడ్డి దుబ్బాక నియోజకవరాన్ని సిద్దిపేట, గజ్వేల్‌కు ధీటుగా తీర్చిదిద్దడానికి ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో నిలుస్తున్నాడన్నారు. ఆయనకు గ్రామగ్రామాన వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక ప్రతిపక్ష నాయకులు అంతమొందించడానికి పన్నాగం పన్నారన్నారు. ఉప ఎన్నికల్లో మాయమాటలతో గెలిచిన రఘునందన్‌రావు రౌడీయిజాన్ని ప్రోత్సహిస్తున్నారని ఆరోపించారు. పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, బీజేపి నాయకులు బండి సంజయ్‌తోపాటు పలువురు రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తూ రాష్ట్రంలో ఉద్రిక్త వాతావరణాన్ని తయారు చేస్తున్నారన్నారు. మరో వారం రోజుల వరకు ప్రభాకర్‌రెడ్డి ప్రజల్లోకి రావడం సాధ్యం కాదని, కార్యకర్తలు కష్టకాలంలో ఎవరికి వారు కథానాకులై ముందుకు సాగాలన్నారు. మంత్రి హరీష్‌రావు దుబ్బాక నియోజకవర్గ పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేయనున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభాకర్‌వర్మ, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు సిరినేని గోవర్ధన్‌రెడ్డి, ఏఎంసి రైతుబంధు మండల అధ్యక్షులు బోధనం కనకయ్య, కో ఆప్షన్ సభ్యులు ఎండి కలీమొద్దీన్, ఎంపిటిసిలు వేల్పుల స్వామి, కొమ్ము శరత్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు చిలువేరి రాంరెడ్డి, కుంబాల శ్రీనివాస్, చిలువేరి మల్లారెడ్డిలు, సొసైటీ వైస్ చైర్మన్‌లు కంది రాంరెడ్డి, కుర్మ యాదగిరి, మడల యూత్ అధ్యక్షులు మాదాసు అరుణ్‌కుమార్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ ఎంపిపి ఘంటా రేణుక రవిందర్



తొగుట, అక్టోబర్ 31, మనం న్యూస్: తొగుట మండలంలో బిఆర్ఎస్ పార్టీకి షాక్ తగిలింది. తొగుట మండలం ఎల్లారెడ్డిపేట గ్రామానికి చెందిన మాజీ ఎంపిపి ఘంటా రేణుక రవిందర్ బిఆర్ఎస్ పార్టీని వీడి దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మాజీ ఎంపిపితో పాటు ఎల్లారెడ్డి, మాజీ సర్పంచ్‌లు బుర్ర అనిత నర్సింలు, రైతుబంధు సమితి అధ్యక్షులు గొల్ల రాములు టీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు హుస్సేన్, ఎండి. ఖాజా, చాన్, దేవునూరు రామయ్య తదితరులు చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో బిఆర్ఎస్ పూర్తిగా విఫలమైందని, కాంగ్రెస్ ప్రకటించిన ఆరు హామీలతో బడుగు బలహీన వర్గాలకు ఎంతో మేలు చేకూరుతుందన్నారు. రాబోయే ఎన్నికల్లో శ్రీనివాస్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తొగుట మండల ఎంపిపి గాంధారి లత నరేందర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు అక్కం స్వామి, సేవాదళ్ జిల్లా మాజీ అధ్యక్షులు ఎన్న భూపాల్‌రెడ్డి, భూస నిరంజన్‌రెడ్డి, చెరుకు విజయ రెడ్డి, సునీల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు నాయుడు విడుదల పట్ల టిడిపి నాయకుల సంబరాలు



కొమురవెల్లి/చేర్యాల, అక్టోబర్ 31, మనం న్యూస్ః ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయకుడు జైలు నుండి విడుదల కావడం పట్ల మంగళవారం కొమురవెల్లి, చేర్యాల ప్రాంత టిడిపి పార్టీ ఆధ్వర్యంలో పాత బస్టాండ్ వద్ద బాణాసంచా కాల్చి ఘనంగా సంబరాలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా చేర్యాల, కొమురవెల్లి మండలాల అధ్యక్షులు పబ్బోజు రాములు చారి, కుర్రారం బాల నర్సయ్య మాట్లాడుతూ అభివృద్ధిప్రదాత 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా చేసిన గొప్ప నాయకుడు చంద్రబాబునాయకుడు మీద ఎలాంటి ఆధారాలు లేకుండా అక్రమంగా కేసులు పెట్టి 52 రోజులు జైలులో నిర్బంధించి పైశాచిక ఆనందం పొందారన్నారు. ఏపి సీఎం జగన్, తెలంగాణ సీఎం కేసీఆర్, ప్రధాని మోదీ కుమ్మక్కై టిడిపి నాయకుడిపై లేనిపోని అభాండాలు మోపి ఎన్నో ఇబ్బందులకు గురిచేశారని, జైలులో పెట్టి ఆయనపై ఏం సాధించారని విమర్శించారు. రానున్న రోజుల్లో రాబోయేది టిడిపి ప్రభుత్వమే అన్నారు. ఈ కార్యక్రమంలో చేర్యాల టిడిపి పట్టణ అధ్యక్షులు మిట్టపల్లి నారాయణరెడ్డి, పట్టణ కార్యదర్శి బీర్ల శ్రీరాములు, పాము శివలింగం, ఎండి. ఎక్బాల్, కమలాపురం కిష్టయ్య, నర్ర కేశవులు, వల్లెపు వెంకటేశం, పల్లపు కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

సూరంపల్లిలో ఉద్రిక్త వాతావారణం

- మండల కేంద్రంతోపాటు మండల వ్యాప్తంగా బంద్ ప్రశాంతం

దౌల్తాబాద్, అక్టోబర్ 31, మనం న్యూస్ః దౌల్తాబాద్ మండల కేంద్రంతోపాటు మండల వ్యాప్తంగా నిర్వహించిన బంద్ ప్రశాంతంగా కొనసాగింది. కాగా సూరంపల్లి గ్రామంలో సోమవారం ఎంపి ప్రభాకర్‌రెడ్డిపై రాజు అనే వ్యక్తి కత్తితో దాడి చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మంగళవారం కూడా సూరంపల్లిలో ఉద్రిక్త వాతావరణం నెలకొన్నది. నిందితులను వెంటనే గుర్తించి శిక్షించాలని స్థానిక మాజీ ఎంపిటిసి సత్యం ఆధ్వర్యంలో బిఆర్ఎస్ కార్యకర్తలు నినాదాలు చేశారు. గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహిస్తున్నారు. ఎంపి, దుబ్బాక బిఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి త్వరగా కోలుకోవాలని దౌల్తాబాద్‌తోపాటు మండలంలోని ఆయా గ్రామాల్లో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఎంపి ప్రభాకర్‌రెడ్డిపై ప్రతిపక్షాల హత్యాయత్నం సిగ్గుచేటు

- రాజకీయంగా ఎదర్కోలేకనే ఇలాంటి దాడులు
- బిఆర్ఎస్ నాయకులు తోట కమలాకర్‌రెడ్డి

మిరుదొడ్డి, అక్టోబర్ 31, మనం న్యూస్: దుబ్బాక బిఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డిపై హత్యాయత్నం చేయించడం ప్రతిపక్ష నాయకులకు తగదని బిఆర్ఎస్ నాయకులు తోట కమలాకర్‌రెడ్డి అన్నారు. బిఆర్ఎస్ అభ్యర్థి ప్రభాకర్‌రెడ్డి హత్యాయత్నాన్ని నిరసిస్తూ మిరుదొడ్డి, అక్బర్‌పేట భూంపల్లి మండల కేంద్రాలతోపాటు అన్ని గ్రామాల్లో మంగళవారం బిఆర్ఎస్ బంద్ నిర్వహించారు. మిరుదొడ్డి మండల కేంద్రంతో బంద్‌లో భాగంగా బిఆర్ఎస్ నాయకులు తోట కమలాకర్‌రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ అభ్యర్థి ఎన్నికల్లో గెలుస్తున్నాడనే సంకేతాలతో ప్రతిపక్ష నాయకులు హత్యలకు తెరలేపి ఇలాంటి దుర్మార్గమైన పనులకు తెరలేపడం సిగ్గుచేటన్నారు. ఏదైనా ఉంటే సూటిగా రాజకీయంగా ఎదుర్కోవాలి కానీ ఇలాంటి దుర్మార్గపు చర్యలకు పాల్పడడం సరికాదన్నారు. ప్రతిపక్ష పార్టీల నాయకుల వలె బిఆర్ఎస్ నాయకులు కూడా తిరగబడితే ప్రతిపక్ష నాయకులు గల్లీలో కూడా తిరగరని ఎద్దేవా చేశారు. దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు నిన్న మాట్లాడిన మాటలు చాలా హాస్యాస్పదంగా ఉన్నాయన్నారు. ఏదేమైనప్పటికీ బిఆర్ఎస్ అభ్యర్థి ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం ప్రభాకర్‌రెడ్డి త్వరగా కోలుకొని ప్రచారంలో పాల్గొనాలని శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తోట అంజిరెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు బాబు, నాయకులు భూపతి గౌడ్, బాపురెడ్డి, లింగం, సత్యనారాయణ, రాధాకృష్ణ, రాములు, శేఖర్, రమేష్, మల్లయ్య, నర్సింలు పాల్గొన్నారు.

ఎంపి ప్రభాకర్‌రెడ్డిపై దాడి ఘటనలో ఎమ్మెల్యేను విమర్శించడం సరికాదు

- బిఆర్ఎస్ నాయకుల చిల్లర చేష్టలు మానుకోవాలి
- బీజేపి మండల పార్టీ అధ్యక్షులు దేవరాజు

మిరుదొడ్డి, అక్టోబర్ 31, మనం న్యూస్: బిఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి దాడి విషయంలో బిఆర్ఎస్ నాయకులు దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావుపై బురదజల్లడం మానుకోవాలని మండల పార్టీ అధ్యక్షులు దేవరాజు అన్నారు. మంగళవారం బీజేపి నాయకులతో కలిసి మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దాడి చేసిన వ్యక్తి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త అని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చెప్పినప్పటికీ దుబ్బాక నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు మాత్రం అత్యుత్సాహంతో రఘునందన్‌రావుపై ఆరోపణలు చేయడం సరికాదన్నారు. నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో రఘునందన్‌రావు గెలుపు ఖాయమైతుందని జీర్ణించుకోలేక రఘునందన్‌రావు దిష్టిబొమ్మలు దగ్ధం చేయడం హేయమైన చర్య అన్నారు. ఇప్పటికైనా బిఆర్ఎస్ నాయకులు చిల్లర చేష్టలు మానుకోవాలన్నారు. లేనిపక్షంలో త్వరలో జరిగే ఎన్నికల్లో ప్రజలే తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. ఇప్పటికైనా పోలీస్ యంత్రాంగం దాడి చేసిన వ్యక్తి ఏ పార్టీవాడో బయటపెట్టాలని కోరారు. అలాగే బిఆర్ఎస్ అభ్యర్థి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సమావేశంలో బీజేపి నాయకులు రోశయ్య, మలేశం, యాదగిరి, భూపాల్‌రెడ్డి, స్వామి, నర్సింలు, రవి, యాదగిరి, భాను, నిఖిల్, మధు, పర్శరాములు, సంజీవ్, నారాయణరెడ్డితోపాటు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు సహకరించాలి

- నిబంధనలు ఉల్లంఘించిన బిఆర్ఎస్ నాయకులపై కేసు నమోదు
- మిరుదొడ్డి ఎస్ఐ నరేష్

మిరుదొడ్డి, అక్టోబర్ 31, మనం న్యూస్: ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా అన్ని పార్టీల నాయకులు సహకరించాలని మిరుదొడ్డి ఎస్ఐ నరేష్ అన్నారు. మంగళవారం పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించిన బిఆర్ఎస్ నాయకులపై కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా ఎమ్మెల్యే దిష్టిబొమ్మలు దగ్ధం చేయడంతోపాటు, రోడ్లపై ర్యాలీ నిర్వహించిన వారిపై కేసులు పెట్టడం జరిగిందన్నారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే ఎంతటివారినైనా ఉపేక్షించేది లేదని, ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

ఘనంగా ఇందిరాగాంధీ వర్ధంతి

మిరుదొడ్డి, అక్టోబర్ 31, మనం న్యూస్: ఇందిరాగాంధీ వర్ధంతిని పురస్కరించుకొని మిరుదొడ్డి మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు మద్దెల రాజేశం ఆధ్వర్యంలో మంగళవారం ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సంద్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ భారత ప్రధాని ఇందిరాగాంధీ చేసిన సేవలు మరువలేనివన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు హర్షద్, మహేష్, ఎల్లం, జహంగీర్, నవాజ్, సుదర్శన్, రత్నారెడ్డి, కన్నారెడ్డి, రాజు, కొండల్‌రెడ్డితోపాటు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా జాతీయ సమైక్యత దినోత్సవం

చేర్యాల, అక్టోబర్ 31, మనం న్యూస్: చేర్యాల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో జాతీయ సమైక్యత దినోత్సవం ఘనంగా జరిగింది. సర్దార్ వల్లభాయ్ పటేల్ భారత తొలి ఉప ప్రధాని, కేంద్ర తొలి హోంశాఖ మంత్రి జన్మదినం సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ జి. సర్వేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చిన తొలినాళ్లలో దేశంలో అనేక సంస్థానాలు ఉండేవని, అవి నేటికీ అవే స్వాతంత్రంగా ఉంటూ భారతదేశంలో విలీనానికి ఒప్పుకోనప్పుడు నాటి ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ నేతృత్వంలో అనేక సంస్థానాలకు స్వాతంత్ర భారత దేశంలో విలీనం చేసి దేశ సమైక్యతను కాపాడారు. ందుకే ఆయన జన్మదినం అక్టోబర్ 31ని సమైక్యతా దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన కృషి భారత జాతి మరువలేనిదన్నారు. ఈ సమావేశంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధ్యాపకులు విదాయసాగర్, పరశురాములు, రవి, శ్యాంసుందర్, కవిత, స్వప్న, పద్మలత, చంద్రమోహన్, అనూష, సంపత్ కుమార్, రేవతి తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల శిక్షణను సద్వినియోగం చేసుకోండి

- వరంగల్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి ప్రావీణ్య
- పి.ఓ/ఏ.పి.ఓ. లకు ఎన్నికల నిర్వహణ పై శిక్షణ

వరంగల్, అక్టోబర్ 31, (మనం ప్రతినిధి) : ఎన్నికల శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి ప్రావీణ్య పేర్కొన్నారు. మంగళవారం ఎల్బి కళాశాలలో ప్రిసైడింగ్ (పి.ఓ), అసిస్టెంట్ ప్రిసైడింగ్ (ఏ.పి.ఓ) అధికారులకు ఏర్పాటు చేసిన ఎన్నికల శిక్షణ శిబిరాన్ని వరంగల్ తూర్పు రిటర్నింగ్ అధికారి షేక్ రిజ్వాన్ బాషాతో కలసి కలెక్టర్ సందర్శించి శిక్షణ విధానాన్ని పరిశీలించి సమర్థవంతంగా నిర్వహించడానికి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ జిల్లాలోని 3 అసంబ్లీ నియోజకవర్గాలకు గాను 2036 సిబ్బందిని కేటాయించడం జరిగిందని అన్నారు. వరంగల్ తూర్పునకు 981 పోలింగ్ సిబ్బందిని కేటాయించి మూడు రోజుల పాటు బ్యాచ్ ల వారీగా తొలి విడత శిక్షణ అందజేయడం జరుగుతున్నదని, ఎన్నికలలో ప్రైసైడింగ్ అధికారులు, సహాయ ప్రైసైడింగ్ అధికారుల పాత్ర కీలకమని, ఎన్నికల సంఘం రూపొందించిన పుస్తకాన్ని అధికారులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని, నియమాలను పాటించాలని, ఎన్నికల సంఘం జారీ చేస్తున్న నూతన నిబంధనలు, ప్రకారం ఎన్నికలను నిర్వహించాలని, ఎన్నికల పట్ల నిర్లక్ష్యం వహించ కూడదని, పోలింగ్ సందర్భంగా నిర్వహించాల్సిన విధులు, చేయకూడని వాటిపై అవగాహన ఉండాలన్నారు. శిక్షణ పొందిన రోజు నుండి పోలింగ్ ముగిసే వరకు తీసుకోవాల్సిన అన్ని జాగ్రత్తల పట్ల అధికారులుగా విధులు నిర్వహించే వారికి అన్ని అంశాల పట్ల పూర్తి అవగాహన ఉండాలని తెలిపారు. ఎన్నికల విధులకు నియమించబడిన ఉద్యోగులు, సిబ్బంది ఎలాంటి పార్టీలకు అభ్యర్థులకు అనుబంధంగా ఉండకూడదని, ఎన్నికల ప్రవర్తన నియమావళి కఠినంగా అమలు చేయబడుతున్నందున జాగ్రత్తగా విధులు నిర్వహించాలని, పోలింగ్ రోజు, పోలింగ్ ముందు రోజు చేయాల్సిన పనులను చెక్ లిస్ట్ తయారు చేసుకుని, అందుకు అనుగుణంగా విధులు నిర్వహించాలని, పోలింగ్ సందర్భంగా ప్రతి పిఓ తీసుకోవాల్సిన మెటీరియల్, ఈవీఎంల నిర్వహణ, ఓటరు జాబితా మార్కుడ్ కాపీ, పిఓ, ఏపిఓ డైరీ, వారి విధులు, పోలింగ్ కేంద్రం బయట ప్రదర్శించాల్సిన సామాగ్రి, పోలింగ్ కేంద్రంలోకి అనుమతించే వారు, మాక్ పోల్, ఈవీఎం, వివి ప్యాట్ లను ఎలా అనుసంధానం చేయాలి వంటి అన్ని విషయాలు ఒకటికి రెండుసార్లు చదువడంతో పాటు ఆచరాత్మకంగా సాధన చేయాలని అన్నారు. ఫారంలను పూరించే సాధన ఈ శిక్షణలో చేయాలని సూచించారు. పోలింగ్‌కు ఒక్క రోజు ముందు, పోలింగ్ రోజు, పోలింగ్ అధికారులు తీసుకోవాల్సిన చర్యలు, విధుల పై స్పష్టత ఉండాలని, ఎన్నికల నిబంధన ప్రకారం విధులు నిర్వహించాలన్నారు. పోలింగ్ రోజు, పోలింగ్ ప్రారంభానికి ముందు అన్ని పార్టీల ఏజెంట్లు సమక్షంలో మాక్ పోల్ నిర్వహించాలన్నారు. ఓటరు జాబితాలో పోస్టల్ బ్యాలేట్, చనిపోయిన వారి వివరాలు, తదితర వివరాలను మార్క్ చేయబడి ఉంటుంది ఓటు వేయడానికి వచ్చే ఓటరు వద్ద ఏపిక్ కార్డుతో (12) రకాల ఇతర ప్రభుత్వ గుర్తింపు పొందిన కార్డులను వినియోగించుకోవచ్చు అన్నారు. శిక్షణ పూర్తయిన తదుపరి పరీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. నేడు గైర్హాజరైన వారు మరుసటి రోజు తప్పక హాజరవ్వాలని లేనిచో కఠిన చర్యలు తీసుకొంటామన్నారు. ఈ సందర్భంగా రెండవ సేషన్ లో వివి ప్యాట్ లపై ప్రాక్టికల్‌గా సిబ్బందికి ఇస్తున్న శిక్షణను కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈఓ రాం రెడ్డి, తహశీల్దార్ నాగేశ్వర్ రావు, మాస్టర్ ట్రైనీ సందీప్ కుమార్, డిఎస్ ఓ వేణు గోపాల్, సూపరిండెంట్ హబీబ్, ఎన్నికల డిటి మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక పూజలు నిర్వహించిన బిజెపి శ్రేణులు

వర్ధన్నపేట, అక్టోబర్ 31, (మనం న్యూస్): వర్ధన్నపేట పట్టణ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో శ్రీ బాలాంజనేయ స్వామి ఆలయంలో వర్ధన్నపేట బిజెపి అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్ ప్రజల ఆశీర్వాదంతో అధిక మెజార్టీతో గెలుపొందాలని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాజపా వరంగల్ జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి పెద్దూరి రాజ్ కుమార్, జిల్లా ప్రచార కార్యదర్శి పిట్టల రాజు, పట్టణ అధ్యక్షులు చిటూరి రాజు, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు ఐత రవి కుమార్, పట్టణ మాజీ అధ్యక్షులు జిల్లా నాయకులు కొండేటి సత్యం, పట్టణ ఉపాధ్యక్షులు గిరి ప్రసాద్, పట్టణ ప్రధాన కార్యదర్శి మల్లెపాక అనిల్ కుమార్, పట్టణ ఎస్సి సెల్ అధ్యక్షులు కొండేటి బాబు, సీనియర్ నాయకులు బోయినపల్లి దేవేందర్, రావు కీర్తి బాబురావు, ఆలకుంట శీను, నిమ్మని సోమేశ్వరరావు, వడ్లకొండ శ్యాం ప్రసాద్, బొంత రవి, ఆలకుంట అశోక్, మోపోతుల కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ నూతన మేనిఫేస్టోతో అరూరి రమేష్‌ను గెలిపించండి

వర్ధన్నపేట, అక్టోబర్ 31, (మనం న్యూస్): వర్ధన్నపేట పట్టణంలోని 11వ డివిజన్‌లో వార్డు కౌన్సిలర్ మున్సిపల్ వైస్ చైర్మన్ కోమాండ్ల ఎలేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ప్రభుత్వ సంక్షేమ ఫలాలను గుర్తు చేస్తూ నూతన మేనిఫెస్టో ద్వారా భవిష్యత్తులో అందబోయే సంక్షేమ పథకాలను వివరిస్తూ వారి అమూల్యమైన ఓటు ను కారు గుర్తుపై వేసి వర్ధన్నపేట ఎమ్మెల్యే అభ్యర్థి అరూరి రమేశ్ ని అత్యధిక మెజారిటీ తో గెలిపించగలరని కోరడం జరిగినది. ఈ కార్యక్రమంలో డివిజన్ సీనియర్ నాయకులు సిలువేరు కుమార స్వామి, మడిషెట్టి లక్ష్మణ్, బొజ్జ ప్రభాకర్, బూత్ కన్వీనర్ సిలివేరు రాజు, అధ్యక్షులు తోట శ్రీనివాస్, పులి సత్యనారాయణ, బొంపెల్లి వెంకటేశ్వర రావు, చిదిరాల రమేష్, మైసా వీరేందర్, ఎడ్ల మల్లికార్జున్, మహమ్మద్ సొహెల్, బండి సంతోష్, కంజర్ల రవి, నాయిని రాజు, కుడురుపాక ప్రసాద్, మహమ్మద్ మొయినుద్దీన్, పాడిశెట్టి గిరి తదితరులు పాల్గొన్నారు.

పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు

భీమదేవరపల్లి, అక్టోబర్ 31, (మనం న్యూస్): కాంగ్రెస్ పార్టీ టి పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి సమక్షంలో మంగళ వారం నాడు భీమదేవర పల్లి మండలానికి చెందిన ప్రొఫెసర్ డాక్టర్ ఎదులా పురం తిరుపతి ప్రొఫెసర్ డాక్టర్ వీరన్న నాయక్, శ్రీ కాంత్ నాయక్ మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ ఆధ్వగర్యంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. ప్రొఫెసర్ కో దండరాం కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలుపుతున్నట్లు ప్రకటిం చడంతో ఆయన అను చర వర్గం అంతా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు.

స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గంలో ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ ముందంజ

- తమ మద్దతు కాంగ్రెస్ కే అంటున్న ప్రజలు
- కలవర పడుతున్న బిఆర్ఎస్, బిజెపి నాయకులు
- కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు శిరీష్ రెడ్డి

స్టేషన్ ఘన్పూర్, అక్టోబర్ 31, (మనం న్యూస్): స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గంలో రోజురోజుకు కాంగ్రెస్ పార్టీకి నియోజకవర్గంలో ఆదరణ పెరుగుతున్నదని ప్రజల మధ్యకు దూసుకువెళుతున్న ఇందిరను చూసి బిఆర్ఎస్, బిజెపి నాయకులు కలవర పడుతున్నారని స్టేషన్ ఘన్పూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శిరీష్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో రోజురోజుకూ కాంగ్రెస్ పార్టీ ఆద టరణ పెరుగుతున్నదని బిఆర్ఎస్, బిజెపి నాయకులు గ్రామాలలో తిరిగినప్పటికీ ఆదరణ తగ్గుతున్నదని తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధిక సీట్లు గెలుచుకుంటుందని గ్రామాలలో అభ్యర్థి సింగపురం ఇందిర తిరుగుతున్న సమయంలో అనేకమంది ప్రజలు ఆమెను ఆదరిస్తున్నారని తప్పకుండా ఓట్లు వేస్తామని కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తామని భరోసా ఇస్తున్నారని ఆయన తెలిపారు. రఘునాథపల్లి ఎంపీపీ మేకల వరలక్ష్మి నరేందర్ మాట్లాడుతూ నియోజకవర్గంలో మహిళలు ఆదరిస్తున్నారని గతంలో ఓడిపోయిన ఇందిరా గ్రామాలకు వెళితే ఈసారి తప్పకుండా మిమ్మల్ని గెలిపిస్తాము గ్రామాలలోని సమస్యలు తీర్చండి కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే గ్రామాలు అభివద్ధి చెందుతాయి దళిత కుటుంబాలు, అట్టడుగు వర్గానికి చెందిన కుటుంబాలు బాగుపడతాయని ఇందిరా గాంధీ, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ ఈ దేశం కోసం రాష్ట్రం కోసం కష్టపడుతున్నారంటూ భరోసా ఇస్తున్నారని ఆమె తెలిపారు స్టేషన్ ఘన్‌పూర్ మాజీ మార్కెట్ చైర్మన్ అన్నేబోయిన బిక్షపతి మాట్లాడుతూ జఫర్గడ్ మండలాలలో అన్ని గ్రామాలలో కదిలించామని ప్రతి గ్రామములో కాంగ్రెస్ కార్యకర్త తమ శక్తి వంచన లేకుండా పనిచేస్తున్నాడని నియోజకవర్గములో బిజెపి భారత సమితి అభ్యర్థుల కంటే ఎక్కువగా ఇందిరను ఆదరిస్తున్నారని తప్పకుండా ఈసారి గెలిచి తీరుతామని స్టేషన్ ఘన్పూర్ లో జెండా ఎగురవేస్తామని ఆయన అన్నారు. మాజీ మండల పార్టీ అధ్యక్షుడు చెవుల యాదగిరి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలోకి రావడానికి చాలా మంది భారత రాష్ట్ర సమితి, బిజెపి నాయకులు ఉన్నారని తప్పకుండా వారిని పార్టీలోకి ఆహ్వానిస్తామని బిఆర్ఎస్ పార్టీని ఓడించడమే లక్ష్యంగా పెట్టుకున్నారని రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోనికి తీసుకురావడానికి మా వంతు తప్పకుండా సహకారం ఉంటుందని అనేకమంది ఇంద్రను కలుస్తున్నారని వారు తెలిపారు. చిల్పూర్ మండల అధ్యక్షుడు సురేష్ మాట్లాడుతూ ఇద్దరు ఉపముఖ్యమంత్రులు ఉండే జనగామ జిల్లా చైర్మన్ గా ఉన్నా చిల్పూర్ మండలం ఏ అభివద్ధి కాలేదని కొట్లాటలో గొడవలు తప్ప ఇక్కడ ఒరిగింది ఏమీ లేదని గతంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేగా ఉన్న వారు చేసిన అభివద్ధి తప్ప ఈ ప్రభుత్వంలో ఏమీ జరగలేదంటూ తీవ్రంగా విమర్శించారు రానున్న శాసనసభ ఎన్నికల్లో తప్పకుండా మండలంలో అధిక మెజార్టీని అందిస్తామని తెలిపారు. అదేవిధంగా వేలేరు, లింగాల గణపురం మండలాలకు చెందిన మండల పార్టీ అధ్యక్షులు మంచాలఎల్లయ్య, ఐలయ్య, కత్తి సంపత్, ప్రసాద్ మాట్లాడుతూ మండలాల్లో అత్యధిక ఓట్లను సాధిస్తామని ఇందిర గెలుపు కోసం ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఎవరు ఎన్ని కుట్రలు కుతంత్రాలు పన్నినా తప్పకుండా స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని వారన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర రెడ్డి, దిలీప్, నాగన్న, చింత ఎల్లయ్య, కోరుకొప్పుల మహేందర్, మార్క శ్రీనివాస్, సింగపురం వెంకటయ్య, రమేష్, వెంకటేశ్వర్లు, కుమార్ లతోపాటు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

రచ్చబండలో పాల్గొన్న కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఇందిర

జఫర్‌గడ్, అక్టోబర్ 31, (మనం న్యూస్): జాఫర్‌గడ్ మండల పరిధిలోని హిమ్మత్ నగర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర రచ్చబండ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రజలు తమ బాధను ఇందిర కు మొరపెట్టుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకులు ఇప్పటివరకు ఏమి పట్టించుకోలేదని మాకు సరైన రోడ్డు సౌకర్యం లేదని, ఇండ్లు కట్టియ్యలేదని, విద్యార్థులకు సరైన పాఠశాల, ప్రభుత్వా దవఖాన కూడా లేదు, డ్రైనేజీ వ్యవస్థను పునరుద్ధరించాలని, ఆనాడు కాంగ్రెస్ హయాంలో కేటాయించిన ఇండ్ల స్థలాలను మళ్లీ అక్కడ నివసిస్తున్న ప్రజలకే కేటాయించాలని కోరారు. ఇవన్నీ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే నెరవేరుతాయని, ఆనాడు కాంగ్రెస్ సమయంలో కట్టించిన ఇందిరమ్మ ఇండ్లలోనే ఉన్నాము అని తెలిపారు. అనంతరం సింగపురం ఇందిర మాట్లాడుతూ కేసిఆర్ ప్రతి రంగాన్ని దోచుకోవడం దాచుకోవడమే తప్ప సామాన్య ప్రజలకు ఈ ప్రభుత్వం వల్ల ఎలాంటి ఉపయోగం లేదని అన్నారు. ఆనాడు కాంగ్రెస్ పార్టీ ఏకకాలంలో రైతులకు రుణమాఫీ చేసింది కానీ నేడు కేసీఆర్ ప్రభుత్వం 9 సంవత్సరాలు గడిచినా రైతులుకు పూర్తిగా రుణమాఫీ చేసిన దాఖలు లేవు కొత్తగా ఋణాలు ఇచ్చిన సందర్భం లేదు ఆనాడు రైతులకు సబ్సిడీ కింద ఎరువులు, వ్యవసాయ పనిముట్లు, డ్రిప్ పైపులు అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుంది. గత సంవత్సరం ఎన్నికల సమయంలో రాజయ్యను గెలిపించండి జఫర్గడ్ మండలాన్ని వరంగల్లో కలుపుతానని మాట ఇచ్చిన ఈ ఐదు సంవత్సరాలలో కలపడానికి ఏ అడ్డంకులు ఉన్నాయో తెలిపిన తర్వాతనే ఈ మండలంలో అడుగు పెట్టాలి, ఇన్ని రోజులు గన్‌పూర్ నియోజకవర్గంలోని సమస్యల పట్ల ఆలోచన లేకుండా ఇప్పుడు నాకు ఓటేయండి అభివద్ధి చేస్తానని అనడం చాలా విడ్డూరంగా ఉందన్నారు.

కాబట్టి కాంగ్రెస్ పార్టీ చేయి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు, మండల నాయకులు, ప్రజా ప్రతినిధులు ఎల్లయ్య, జగదీష్ రెడ్డి, దిలీప్, శిరీష్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ బిక్షపతి, వెంకటేశ్వర్ రెడ్డి, కోరుకొప్పుల మహేందర్, నాగన్న ల తోపాటు వివిధ గ్రామాలకు చెందిన గ్రామ శాఖ అధ్యక్షులు, మండల నా యకులు, ప్రజా ప్రతినిధులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, మహిళా నాయకురాలు, యువజన నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఉత్తమ సేవలకు దక్కిన అరుదైన గౌరవం

- సేవా రత్న నేషనల్ అవార్డుకు ఎంపికైన వైద్యుడు చాట్ల రవీందర్
- ఉత్తమ వైద్యుడు రవీందర్‌కు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో అవార్డుతో పాటు ఘన సత్కారం

మొగుళ్లపల్లి, అక్టోబర్ 31, (మనం న్యూస్): జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రానికి చెందిన ఆర్ఎంపి వైద్యుడు డాక్టర్ చాట్ల రవీందర్ చేసిన ఉత్తమ సేవలకు అరుదైన గౌరవం దక్కింది. చాట్ల రవీందర్ గత 20 సంవత్సరాల నుండి మొగుళ్లపల్లి మండల పరిధిలోని పలు గ్రామాల ప్రజలకు రాత్రానక, పగలనకా డబ్బులు ఇచ్చిన ఇవ్వక పోయినప్పటికీ వైద్య సేవలు అందించుకుంటూ ప్రజల మన్ననలను పొందారు. కరోనా మహమ్మారి విజంభిస్తున్న సమయంలో ప్రాణాలకు తెగించి ప్రజలకు వైద్య సహాయ సహకారాలు అందించారు. ఎందరో బడుగు, బలహీన వర్గాల ప్రజలకు వైద్య సేవలు అందించిన చాట్ల రవీందర్ సేవలను గుర్తించి, బహుజన సాహిత్య అకాడమీ అనే స్వచ్ఛంద సంస్థ ఉత్తమ సేవా రత్న నేషనల్ అవార్డుకు ఎంపిక చేయగా ఆదివారం హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకష్ణ చేతుల మీదుగా సేవా రత్న జాతీయ అవార్డును అందుకున్నారు. అనంతరం ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించారు. తనకు వచ్చిన ఈ గౌరవం తన కుటుంబ సభ్యుల వల్లనే దక్కిందని, తనను తన తల్లిదండ్రులు ఉన్నతంగా తీర్చిదిద్దారని, తన తల్లిదండ్రుల రుణాన్ని ఈ జన్మలో తీర్చుకోలేనిదన్నారు. తనకు దక్కిన ఈ అవార్డుతో బాధ్యతలు మరింతగా పెరిగాయని తెలిపారు. ఈ సందర్భంగా తనకు ఈ అవార్డు వచ్చేందుకు కషి చేసిన బహుజన సాహిత్య అకాడమీ రాష్ట్ర అధ్యక్షులు ఎంఎం గౌతమ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటేష్, జిల్లా అధ్యక్షులు తాటికంటి ఐలన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి వంగ కుమారస్వామిలకు ఆయన కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి 17 రాష్ట్రాల నుంచి 500 మంది ప్రతినిధులు పాల్గొన్నారు.

పంట పొలాలను నష్టం చేస్తున్న కోతుల నుండి రైతులకు విముక్తి

- ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ ఎర్రబెల్లి ఉషా

పాలకుర్తి అక్టోబర్ 31, (మనం న్యూస్): మండల రైతుల పంట పొలాలను గ్రామాలలో ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్న కోతుల నుండి విముక్తి కలిగిందని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సతీమణి ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ ఎర్రబెల్లి ఉషా అన్నారు. మంత్రి ఆదేశాల మేరకు తిరుపతి నుండి మంకీ క్యాచర్స్ స్పెషల్ టీమ్‌ను పిలిపించి కోతులు పట్టించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని మండల కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాల వెనుక భాగంలో కోతులను పట్టే బోన్‌లు మంగళవారం ఏర్పాటు చేయించడం జరిగిందన్నారు. మంకీ క్యాచర్స్ ఆ బోనుతో దాదాపు 50 కోతులను పట్టారని ప్రజల బాగు కోసం ఏల సుందర్ కోతుల సమస్య పరిష్కారం దిశగా చేపడుతున్నారని అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎల సుందర్ చేపట్టిన ఈ కార్యక్రమం ఎంతో ఆదర్శనీయమని ప్రజల బాగు కోసం కషి చేస్తున్న సుందర్ ను ఉషా దయాకర్ రావు ప్రత్యేకించి అభినందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, జిల్లా జడ్పీకోఆప్షన్ మెంబర్ ఎండి మదార్, సర్పంచ్ వీరమనేని యాకాంతరావు, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షులు, కేయూ జేఏసీ వైస్ చైర్మన్ డాక్టర్ మేడారపు సుధాకర్, లయన్స్ క్లబ్ అధ్యక్షులు వీరమనేని సోమేశ్వర్ రావు లు తదితరులు పాల్గొన్నారు.

సర్దార్ వల్లభాయ్ పటేల్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

- జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే

జయశంకర్ భూపాలపల్లి, అక్టోబర్ 31, (మనం ప్రతినిధి): స్వతంత్ర భారత ప్రథమమ్ శాఖ మంత్రి స్వర్గీయ సర్దార్ వల్లభాయ్ పటేల్ జీవితం ప్రతి ఒక్కరికీ అదర్శనీయమని జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా ''జాతీయ ఐక్యత దినోత్సవం''ను పురస్కరించుకుని జయశంకర్ భూపాలపల్లి జిల్లాకేంద్రంలోని పోలీసు కార్యాలయంలో మంగళవారం జాతీయ ఏక్తా దివాస్ కార్యక్రమాన్ని నిర్వహించి, పటేల్ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. పోలీస్ అధికారులు, సిబ్బందితో ఏక్తా దివాస్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ పోరాటమే ఊపిరిగా వల్లా భాయ్ పటేల్ ప్రస్థానం కొనసాగిందన్నారు. దేశ సమగ్రత కోసం శ్రమించిన ధీరుడు పటేల్ అని, చిన్నచిన్న రాజ్యాలను దేశంలో విలీనం చేసిన ఘనత ఉక్కుమనిషి సర్దార్ పటేల్ కే దక్కిందని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ వేముల శ్రీనివాస్, డీఎస్పీ నారాయణ నాయక్, ఇన్స్పెక్టర్లు వేణుచందర్, సూర్య ప్రకాష్, రామ్ నర్సింహారెడ్డి, రవీందర్, డీపీఓ ఏఓ వసీం ఫర్జానా, సూపరింటెండెంట్ సోఫియా సుల్తానా, సీసీ ప్రదీప్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఓటెయ్యండి

- అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా అన్నసాగర్‌లో ప్రచారం చేస్తున్న నాయకులు

కోటపల్లి, అక్టోబర్ 31, (మనం న్యూస్): తాండూరు నియోజక వర్గంలో ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి చేసిన అభివృద్ధి పనులను చూసి ఆయనను ఆయనను తిరిగి గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తాడని అన్న సాగర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు అన్నారు. మంగళవారం అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా అన్న సాగర్ గ్రామంలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాండూరు నియోజకవర్గం ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి పెద్ద మొత్తంలో నిధులను మంజూరు చేయించి అభివృద్ధి చేశారన్నారు.. చేసిన అభివృద్ధి పనులను గుర్తించి రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. ఒక నెల రోజులపాటు రోహిత్ రెడ్డి గెలుపు కోసం పని చేస్తే ఐదు సంవత్సరాల పాటు ప్రజల్లో ఉంటూ ప్రతి సమస్యను తీరుస్తారని అన్నారు గతంలో 60 ఏళ్ల పాలనలో చేయని అభివృద్ధిని తొమ్మిదేళ్లలో చేసిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వం దే అన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి మరోసారి ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డిని అసెంబ్లీకి పంపించాలని గడపగడపకు తిరిగి మేనిఫెస్టోని ప్రజలకు వివరించారు. గ్రామ కమిటీ అధ్యక్షుడు కృష్ణ, మల్లయ్యతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

గడప గడపకు బిఆర్ఎస్ ప్రచారం

యాలాల్, అక్టోబర్ 31, మనం న్యూస్ : యలాల మండలం లోని లక్ష్మీనారాయణ పూర్ సంఘం గ్రామాలలో పిఏసీఎస్ చైర్మెన్ సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మండల పార్ట్ అద్యక్షులు రవిందర్ రెడ్డి తో మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ అనంతయ్య ముదిరాజ్ జెంట్ సెక్రెటరీ లాలూ ముదిరాజ్ కలసి బిఆర్ఎస్ పార్టీ గెలుపుకై గడపగడపకు ప్రచరం నిర్వహించారు. బిఆర్ఎస్ పార్టీ చేస్తున్నా సంక్షేమ అభివృ ద్ధి పథకాలు ప్రజలకు వివరిస్తూ రాబోయే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి పైలెట్ రోహిత్ రెడ్డిని గెలిపించాలని టిఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టోను జనాలకు వివరిస్తున్నారు ఈ కార్యక్రమంలో యువ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి సర్పంచ్ నరసింహ ఉప సర్పంచ్ నరసింహులు తదితరులు పాల్గొన్నారు

పోలీస్ నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

- బంట్వారం యస్ఐ ఆనంద్ కుమార్

బంట్వారం అక్టోబర్ 31, మనం న్యూస్ : శాసనసభ ఎన్నికలు సమీపి స్తున్న వేళ ప్రభుత్వ నిబంధనలను ఉ ల్లంఘిస్తే చర్యలు తప్పవని యస్ఐ ఆనంద్ కుమార్ తెలిపారు. సోషల్ మీడియా, వాట్సప్, ట్విట్టర్ ఇతర గ్రూపులలో గానీ వ్యక్తి పరంగా గానీ రాజకీయంగా గానీ రెచ్చ గొట్టే విధంగా ఇతరులను కించపరిచే విధంగా అవమాన పరిచే విధంగా పోస్టులు పెడితే గ్రూప్ అడ్మిన్లు వారిని వెంటనే ఆ గ్రూప్ నుండి తొలగించాలని లేని పక్షాన సంబంధిత అడ్మిన్ లు బాధ్యత వహించవలసి ఉంటుంది చిన్న, పెద్ద అనేవి ఏమి ఉండవని రాజకీయ నాయకులు, గ్రామ పెద్దలు అంటూ ఏమి లేవని ఒకరి అండ చుస్కోని గొడవలకు దిగవద్దని సమాజంలో న్యాయం ఎటు వైపు ఉంటే అటే నని కావున సామరస్యంగా నడుచుకోవాలని వీలైనంత వరకు గొడవలకు దూరంగా ఉండాలి. ఎదైన అత్యవసర పరిస్థితుల్లో 100 ఫోన్ చే యండి అని తెలిపారు.

కాంగ్రెస్ నెత్తుటి రాజకీయాలు సాగవు..!

- దుబ్బాక బీఆర్ఎస్ అభ్యర్థి ఎంపీ ప్రభాకర్ రెడ్డికి కత్తిపోటు
- చిన్న పేగు కు నాలుగు చోట గాయాలు
- కడుపులో త్రీవంగా రక్తస్రావం
- తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి

తాండూరు అక్టోబర్ 31, (మనం న్యూస్) : తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో గెలవలేము అని తేలిపోవడంతో కాంగ్రెస్ పార్టీ నెత్తుటి రాజకీ యాలకు తెరలేపిందని కాంగ్రెస్ బీఆర్ఎస్రక్త రాజకీయాలను ఎవ్వరు సహించరని తాండూరు ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ పార్టీ దుబ్బాక అభ్యర్థి, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిపై కాంగ్రెస్ నేత చేసిన కత్తిపోటు దాడి చిన్న పేగుకు నాలుగు చోట గాయాలు కడుపులో త్రీ వంగా రక్తస్రావం దుర్మార్గం ఓ ప్రకటనలో ఖండించారు. మంగళవారం ఎమ్మెల్యే రోహి త్ రెడ్డి. అసెంబ్లీ ఎన్నికల్లో గెలవలేమని కాంగ్రెస్ పార్టీ నెత్తుటి రాజకీయాలకు తెర లేపిందని ఆరోపించారు. ఇలాదిగ జారు డు రాజకీయాలకు పాల్పడడం సిగ్గుచేటన్నారు. ప్రత్యర్థి అభ్యర్థిని హత్య చేసి గెలవాలని ఆ పార్టీ ఆలోచన విధంగా దుర్మార్గ మన్నారు. జరిగిన దాడిని టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఖండించకపోవడాన్ని తప్పు పట్టారు. తెలంగాణలో, అశాంతి సృష్టించాలని కాంగ్రెస్ చేస్తున్న రక్త రాజకీయాలను ఎవ్వరు హర్షించరని అన్నారు.

ప్రజా ఆశీర్వాద యాత్రలో అడుగడుగునా ప్రజల నీరాజనాలు

- మీ ఇంటి బిడ్డను మరోసారి ఆశీర్వదించండి..
- పైలెట్‌తోనే అభివృద్ధి సాధ్యం..
- కేవలం 2 ఏళ్ళల్లో 1680 కోట్ల నిధులు తీసుకవచ్చను
- ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి

బషీరాబాద్, అక్టోబర్ 31, మనం న్యూస్: బషీరాబాద్ మండలంలో మంగళ వారం రోజు ముందుగా ఏకాంబరి రామలింగేశ్వర దేవాలయంలో పూజలు నిర్వహించారు ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా మైల్వార్ తాండ కంసాన్పల్లి, మైల్వార్, ఎక్మాయి, మంతన్ గౌడ్, ఇందర్ చెడ్, నవాంద్గి, క్యాద్గిర, జీవన్గి, పలు గ్రామంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలతో రాష్ట్రాన్ని నెంబర్ వన్ స్థానంలో ఉంచడం జరిగింది, తాండూర్ నియోజకవర్గానికి రెండు సంవత్సరంలోని 1680 కోట్లు నిధులు తీసుకువచ్చి, అదేవిధంగా పతి గ్రామపంచాయతీ 50 లక్షలతో అభివృద్ధి చేయడం జరిగిందని అన్నారు. మరియు ఆలోచించి ఓటు వేయండి, మాయ మాటలు నమ్మి మొసపోవద్దు. వచ్చేది బీఆర్ఎస్ కాబోయే ఎమ్మెల్యే పైలెట్.నా సొంత మండలం బషీరాబాద్ మీ బిడ్డను మరొకసారి ఆశీర్వదించి అధిక మెజారిటీ, గెలిపించాలని కోరారు, మీ బిడ్డ రోహిత్ రెడ్డిని ఆశీర్వదించి మరొకసారి సేవ చేసే భాగ్యం కల్పించాలని కోరారు తాండూర్లో కాంగ్రెస్ ఖాళీ అయిందని క్యాడర్ లేక ఎక్కడి నుంచి తీసుకొచ్చారు ఇంతవరకు ఒక సేవా కార్యక్రమం చేయనోడు ఏ అభివృద్ధి చేస్తాడని తాండూరులో ఎవరికైనా ఆపద వస్తే మీ బిడ్డ రోహిత్ రెడ్డి క్షణాల్లో అక్కడ ఉంటాడని ఎప్పటికైనా ఇంటోడు ఇంటోడే బైటోడు బైటోడే అన్నారు. ఇప్పుడు మూడో సారి ముఖ్యమంత్రి కెసిఆర్ అయిన తర్వాత అనేక సంక్షేమ పథకాలు ఏర్పాటు చేయడం ముందుగా సౌభాగ్య లక్ష్మి పథకం 3000 గౌరవ వేతనం, దివ్యాంగులకు 6000 పెంపుతో, ఆసరా పెన్షన్ 5000 రైతుబంధు కింద ఇస్తున్న 10000 నగదు సాయంకి 16,000 పెంపకం జరుగుతుందని, గ్యాస్ సిలిండర్ 400 ఇవ్వడం జరుగుతుందని తెల్ల రేషన్ కార్డు ఉన్నవారికి సన్న బియ్యం ఆరోగ్యశ్రీ కార్డు పెంపుతో అనేక సంక్షేమ పథకాలు మన ముఖ్యమంత్రి ప్రవేశపెట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు నర్సి రెడ్డి, జడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, సొసైటీ చైర్మన్ వెంకటరామిరెడ్డి వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, వర్కింగ్ ప్రెసిడెంట్ శంకర్ రెడ్డి, సర్పంచ్ దశరథ్, కాలీద్, సుధాకర్ రెడ్డి, అశోక్ గౌతం, ముకుందం, హరి సుధన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మహేందర్, వివిధ గ్రామ సర్పంచులు ఎంపిటిసిలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

చెక్ పోస్టుల వద్ద గట్టి నిఘా పెట్టాలి

- రాష్ట్ర సరిహద్దులతో అప్రమత్తం ముఖ్యం
- మద్యం, డ్రగ్స్. డబ్బుల తరలింపుపై దృష్టి తప్పనిసరి
- వికారాబాద్ జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి
- జిల్లా ఎస్పీ కోటిరెడ్డితో కలిసి చెక్ పోస్టులు పరిశీలన

తాండూరు, అక్టోబర్ 31, (మనం న్యూస్) : చెక్ పోస్ట్ ల వద్ద గట్టి నిఘా పెట్టాలనీ వికారాబాద్ జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి అధికారులను ఆదేశించారు.మంగళవారం జిల్లా ఎస్పీ ఎన్.కోటిరెడ్డితో కలిసి తాండూరు పట్టణం, తాండూరు మండలంలోని సరిహద్దులో వికారాబాద్ జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి జిల్లా ఎస్పీ కోటిరెడ్డితో కలిసి పర్యటించారు. తాండూరు మండలంలోని కరణ్ కోట్, కొత్లాపూర్ వద్ద ఏర్పాటు చేసిన అంతర్ రాష్ట్ర చెక్ పోస్టులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. చెక్ పోస్టుల వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీసు, రెవెన్యూ, అబ్కారీ శాఖల అధికారులు సమన్వయంతో ఉండాలన్నారు. కర్ణాటక నుంచి వస్తున్న ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని కలెక్టర్, ఎస్పీలు సూచనలు చేశారు.డ్రగ్స్, మద్యం, డబ్బులు తరలించకుండా ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. సీసీ కెమెరాలతో నిరంతర నిఘాను పర్యవేక్షిస్తుండాలన్నారు. అనంతరం తాండూరు పట్టణంలోని ఓ ప్రైవేటు స్కూల్లో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూం, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను పరిశీలించారు. అక్కడి నుంచి తాండూరులోని రిటర్నింగ్ అధికారి(ఆర్వో) కార్యాలయాన్ని కూడా సందర్శించారు. ఆయా కేంద్రాల్లో కావాల్సిన మౌళిక సదుపాయాలు తీసుకోవాల్సిన చర్యలపై ఆరా తీశారు.ప్రతిజ్ఞ చేసిన కలెక్టర్, ఎస్పీమరోవైపు తాండూరు పట్టణంలోని ఇందిరా చౌరస్తాలో భాతర ప్రథమ హోం శాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా నిర్వహించిన రాష్ట్రీయ ఏక్ తా దివాస్ లో జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి. ఎస్పీ కోటిరెడ్డిలు పాల్గొని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో తాండూరు ఆర్డీఓ శ్రీనివాస్ రావు, తహసీల్దార్ తారాసింగ్, డీఎస్పీ శేఖర్ గౌడ్. డీఏఓ మహేష్ గౌడ్, సీఐలు రాజేందర్ రెడ్డి, రాంబాబు, ఎస్ఐలు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ నెత్తుటి రాజకీయాలు సాగవు

- దుబ్బాక అభ్యర్థిపై కత్తిదాడి హేయం
- కోటిపల్లి మండల టిఆర్ఎస్ నాయకులు

కోటపల్లి, అక్టోబర్ 31 (మనం న్యూస్) : తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో గెలవలేము అని తేలిపోవడంతో కాంగ్రెస్ పార్టీ నెత్తుటి రాజకీయాలకు తెరలేపిందని కోటపల్లి మండల బిఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. తమ పార్టీ దుబ్బాక అభ్యర్థి, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిపై కాంగ్రెస్ నేత ఒకరు కత్తితో దాడి చే యడాన్ని తీవ్రంగా ఖండించారు. ఈ ఘటనలో తమ పార్టీ అభ్యర్థికి తృటి లో ప్రాణాపాయం తప్పిందని గుర్తుచేశారు. ప్రస్తుతం హైదరాబాద్ లోని యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ప్రభాకర్ రెడ్డి త్వరగా కోలుకో వాలని ప్రార్థించారు. ఎన్నికలలో గెలిచేందుకు కాంగ్రెస్ పార్టీ దిగజారుడు రాజకీయాలకు పాల్పడడం చాలా సిగ్గు చేటు అని నాయకులు పతంగి పాండు వ్యాఖ్యానించారు. ప్రత్యర్థి పార్టీల అభ్యర్థులను హత్య చేసి ఎన్నిక లలో గెలవాలి అనే కాంగ్రెస్ ఆలోచన విధానం గర్హనీయం అని అన్నారు. ప్రజల మనస్సులు గెలుచుకొని ఎన్నికలలో గెలవాలి తప్ప ప్రత్యర్థి పార్టీల అభ్యర్థులను అడ్డు తొలగించుకొని గెలవాలని భావించడం చాలా దుర్మార్గం అని అన్నారు. ఈ తరహా నెత్తుటి రాజకీయాలకు పాల్పడుతున్న కాం గ్రెస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని విజ్ఞప్తి చేశారు. ప్రశాం తంగా ఉన్న తెలంగాణలో అశాంతి సృష్టించాలని కాంగ్రెస్ ప్రయత్నిస్తోంద ని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ నెత్తుటి రాజకీయాలను తెలంగాణ ప్రజలు హర్షించబోరని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మత్స్య శాఖ చైర్మన్ నక్కల బందయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శివానందం, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అమర్నాథ్ రావు మత్స్య సహకార సంఘం అధ్యక్షులు రావిరాల ఆనంద్ మండల ప్రధాన కార్యదర్శి లాలప్ప మార్కెట్ కమిటీ డైరెక్టర్లు అనిల్, నారాయణ మండల కో ఆప్షన్ నెంబర్ హైమద్ సొసైటీ డైరెక్టర్ ఏ వీరేశం, సీనియర్ నాయకులు సదానందం, రవి గౌడ్ ఉపసర్పంచ్ రియాజ్, సమ్మప్ప, మైనార్టీ నాయకుడు సయ్యద్ అన్వర్, మగ్బుల్, కావలి వెంకటేష్, గుజ్జరి నర్సింలు, బండి ప్రేమ్, పీటర్, తాహెర్ తదితరులు పాల్గొన్నారు.

జర్నలిజాన్ని అపవిత్రతకు గురి చేస్తే సహించేది లేదు

- టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి

సంగారెడ్డి, అక్టోబర్ 31 (మనం న్యూస్): మీడియా పేరుతో ఎలాంటి గుర్తింపులేని పత్రికలు, యూట్యూబ్ ఛానెల్స్ ఐడి కార్డులను కొందరు సృష్టిస్తున్నారని టి యు డబ్ల్యూ జే (ఐ జే యు) సంగారెడ్డి జిల్లా శాఖ అధ్యక్షుడు బండారు యాదగిరి మంగళ వారం పేర్కొన్నారు. పవిత్రమైన జర్నలిజాన్ని అపవిత్రత పాలు చేస్తున్న అసాంఘిక శక్తులకు ప్రజలు తగినరీతిలో బుద్ధి చెప్పాలని తమ సంఘం పిలుపునిస్తుందని అన్నారు. జర్నలిజం పట్ల ఎలాంటి అవగాహన లేని అసాంఘిక శక్తులు, జల్సాలకు అలవాటుపడి, అడ్డదారుల్లో డబ్బులు సంపాదించడానికి జర్నలిస్టులుగా చెలామణి అవుతూ సమాజంలో సృష్టిస్తున్న అలజడి సహించరనిదన్నారు.ఇటీవల మెదక్ జిల్లా నార్సింగ్ లో, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంలో నకిలీ విలేకరుల ముఠాను పట్టుకొని వారికి తమ సంఘం సరైన గుణపాఠం చెప్పిందన్నారు.. అక్షరం ముక్క కూడా రాయలేని ఈ అసాంఘిక శక్తులు, జర్నలిజం ముసుగులో బ్లాక్ మెయిలింగ్ లకు పాల్పడుతూ పబ్బం గడుపుకోవడం సిగ్గుచేటని పేర్కొన్నారు .మెదక్ ఎంపీ, దుబ్బాక బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డిపై హత్యాయత్నానికి పాల్పడ్డ, మిడిదొడ్డి మండలం చెప్యాల గ్రామానికి రాజు అనే యువకుడి జేబులో ఏకంగా 5 మీడియా ఐడి కార్డులు దొరకడం విస్మయం కలిగిస్తుందన్నారు. అవన్నీ నకిలీ మీడియా సంస్థలు సృష్టించిన ఐడీ కార్డులేనని తెలిపారు.జర్నలిస్టుల ముసుగులో ప్రతి గ్రామంలో ఇలాంటి అసాంఘిక శక్తులు పుట్టుకురావడం సమాజానికి పెనుప్రమాదంగా భావిస్తున్నామన్నారు.ఇలాంటి శక్తుల ఆగడాలకు అడ్డుకట్ట వేయకుంటే, జర్నలిజం వృత్తికి ఉన్న గౌరవం, విలువలు మంట కలిసి పోతాయని ఆందోళన వ్యక్తం చేశారు .త్వరలోనే తమ సంఘం రాష్ట్ర కార్యదర్శి విరాహత్ అలీ ఆధ్వర్యంలోతగు కార్యాచరణ రూపొందించి, జర్నలిజం వృత్తిలో మొలుస్తున్న ఇలాంటి కలుపు మొక్కలను ఏరివేసే చర్యలకు పూనుకోబోతుందని తెలిపారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిన జీవన్గి యువకులు

- పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన బుయ్యాని సత్యనారాయణ రెడ్డి



బషీరాబాద్, అక్టోబర్ 31, మనం న్యూస్: బషీరాబాద్ మండలంలో జీవన్గి గ్రామానికి చెందిన యువకులు రవి లక్ష్మణ్, బసంత్, నరేష్, అంజిలప్ప, కోటి, నరేష్,మధు, మహేష్, మరి కొందరు యువకులు కలిసి మండల యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్, రాజ వర్ధన్ రెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా వైస్ చైర్మన్ శంకరప్ప, ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి బుయ్యాని సత్యనారాయణ రెడ్డి ఆహ్వానించడం జరిగింది, ఈ కార్యక్రమంలో యూత్ వైస్ ప్రెసిడెంట్ నరేష్ ,శ్రీహరి నరేష్, శ్రీకాంత్, అనంతరెడ్డి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరానికి విశేష స్పందన

తాండూరు, అక్టోబర్ 31, మనం న్యూస్: వికారాబాద్ జిల్లా తాండూర్ పట్టణంలో కొత్తగా ఏర్పాటు చేసిన ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవ వారోత్సవాలలో భాగంగా మంగళవారం రోజు తాండూర్ సబ్ డివిజన్ పోలీసు వారు రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం జరిగింది. ఇట్టి రక్తదాన శిబిరంలో పోలీసు వారు మరీ ఇతరులు రక్తదానం చేయడం మరొకరి ప్రాణాలను కాపాడిన వారిమీ అవుతామని తాండూర్ పోలీస్ అధికారులు పేర్కొన్నారు. తాండూర్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ కోటిరెడ్డి ఆదేశాల మేరకు తాండూర్ పట్టణంలోని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ కార్యాలయంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు ఈ రక్తదాన శిబిరానికి విశేషణ స్పందన వచ్చింది 37 మంది నుంచి రక్తదానం సేకరించినట్లుగా నిర్వాహకులు తెలిపారు ఈ సందర్భంగా డీస్పీ శేఖర్ గౌడ్, కరణ్ కోట్ ఎస్సై మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ రక్తదానం చేయడం వల్ల ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని కాపాడడం జరుగుతుందని అన్నారు ఈ రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తం అందించిన వారికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం రక్తదానం చేసిన వారికి సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమానికి తాండూర్ డిఎస్పి హాజరై సర్టిఫికెట్లను ప్రదానం చేశారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కాషాయం..... ఎదురీదక తప్పద....?

- హస్తం గులాబి మధ్యలో సత్తా చాటేనా
- పేట సెగ్మెంట్‌పై దశాబ్దాల కాలంగా కన్ను
- నిత్యవసర ధరల పెంపుతో సామాన్యులకు దూరం
- అమిత్ షా చరిష్మా కలిసొచ్చేనా....?
- ఇప్పటికే ఒకరిద్దరు నేతలు పార్టీ పిరాయింపు

సూర్యాపేట, అక్టోబర్ 31, మనం ప్రతినిధి: రాబోయే సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో గులాబి, కాంగ్రెస్ పార్టీలతో పాటు, బీసీ నినాదాన్ని బలంగా ఎత్తుకుని బిఎస్పీ వంటి పార్టీలు పేట సెగ్మెంట్‌పై నజర్ పెట్టాయి... ఇందులో భాగంగా భారతీయ జనతా పార్టీ దశాబ్దాల నుండి పేట నియోజకవర్గంలో పాగ వేసేందుకు తీవ్ర కసరత్తు చేస్తువస్తుంది.... ఆ పార్టీ నుండి బరిలోకి దిగిన సంకినేని వెంకటేశ్వర్రావు 2018 జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో బిఆర్ఎస్, కాంగ్రెస్ తర్వాత స్థానంలో నిలిచిన విషయం తెలిసిందే..... కేంద్రంలో రెండు పర్యాయాలు అధికారాన్ని చేపట్టి పాలనను సాగిస్తున్న కమలదళం పేట నియోజకవర్గంలో ఆ పార్టీ ప్రభావం చూపలేక పోతుంది..... దీనికి కర్ణుడి చావుకు వెయ్యి కారణాలు అన్నట్టుగా పలు విమర్శలు వినిపిస్తున్నాయి..... ఇప్పటికే అధికార బిఆర్ఎస్ పార్టీ ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ పోటాపోటీ పడుతుండగా బహుజన రాజ్యం రావాలని బిఎస్పీ అభ్యర్థి గెలుపుకోసం కాళ్లకు బలపం కట్టుకుని తిరుగుతున్నారు..... దీంతో ఈ సార్వత్రిక ఎన్నికల్లో సూర్యాపేట సెగ్మెంట్‌లో కమలనాధుల పరిస్థితి ఎలా ఉండబోతుందోననే ఉత్కంఠ ఆ పార్టీ శ్రేణుల నుండే వినిపిస్తుంది..... ఇటివల కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా సూర్యాపేటలో నిర్వహించిన భారీ బహిరంగ సభలో పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ విజయం సాధిస్తే బీసీనే తనే ముఖ్య మంత్రిని చేస్తానని అనటం విధితమే..... అయినప్పటికి పట్టణ, గ్రామీణ స్థాయిలో ఆ నినాదానికి స్పందన కనచూపుమేరలో కనబడటకపోవడం గమనార్హం..... పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్‌తో పాటు నిత్యవసర సరుకుల ధరలకు కళ్లెం వేయడంలో కేంద్ర ప్రభుత్వం దశాబ్దకాలంగా విఫలమైందనే విమర్శలు గుప్పుమంటున్నాయి..... వంట గ్యాస్ పెంపుతో ముఖ్యంగా మహిళల ఓట్లపై ప్రభావం చూపుతుందని, రాజకీయ విశ్లేషకులు సైతం అభిప్రాయ పడుతున్నారు.... దీనికి తోడు కాంగ్రెస్ పార్టీ గెలిస్తే.... రూ.500లకే గ్యాస్ సిలిండర్ అందిస్తామని ప్రజలకు హామీ ఇవ్వడం..... మరోపక్క బిఆర్ఎస్ పార్టీ సైతం రూ. 400లకే గ్యాస్ సిలిండర్‌ను అందజేస్తామని బహిరంగంగా ప్రకటించడం సామాన్య ప్రజల్లోకి లోతుగా వెళ్లే అవకాశాలు కనిపిస్తున్నాయి..... ఇదికూడా బిజెపికి మైన్డ్స్ అనే చెప్పవచ్చు..... ఇదిలా ఉండగా ఇటివల భారతీయ జనతా పార్టీ నుండి జిల్లా మైనార్టీ నాయకునితో పాటు, పలువురు ఇతర పార్టీలో చేరడం ఆ పార్టీ నియోజకవర్గ నాయకులను ఒకింత కలవరానికి గురి చేస్తుంది..... ఏది ఏమైనా గత ఎన్నికలతో పోలిస్తే ఈ సారి సూర్యాపేట నియోజకవర్గంలో చతుర్ముఖపోటీ జరుగే అవకాశాలు కనిపిస్తున్నాయి.... వీటన్నింటిని అధిగమించి రాబోయే రోజుల్లో భాజాపా సూర్యాపేట సెగ్మెంట్‌లో ఏ మేరకు ఓట్లును రాబడుతుందో వేచి చూడాల్సిందే మరి.

బీసీలకు పార్టీలో తగిన గుర్తింపునివ్వాలి

సూర్యాపేట టౌన్, అక్టోబర్ 31, మనం న్యూస్: ఉమ్మడి నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీలో ఉన్న బీసీలకు సముచిత స్థానం అధిష్ఠానం కల్పించాలని ఆ పార్టీ ఓబీసీ సెల్ రాష్ట్ర సీనియర్ వైస్ చైర్మన్ తండు శ్రీనివాస్ యాదవ్ అన్నారు. మంగళవారం మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్‌లను పంపిణి చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... ఇతర పార్టీలు బీసీలను గుర్తించి వారికి తగిన స్థానాలను ఇస్తున్నాయని, కాంగ్రెస్ పార్టీలో అగ్రకులస్తుల కనుసన్నల్లోనే ఇంకా బీసీలు పని చేయాల్సి వస్తుందని, ఇంకా ఎంతకాలం ఇలా ఉండాలని, జనాభాలో 60 శాతానికి పైగా ఉన్న తమకు పార్టీలో ఎమ్మెల్యే, ఎంపిలుగా అవకాశాలను కేటాయించాలని డిమాండ్ చేశారు. ఏంతో కాలం పార్టీని నమ్ముకుని ఉన్న సీనియర్ బీసీ నాయలకు మూడవ విడుత పార్టీ ఎమ్మెల్యే సీట్ల కేటాయింపులో స్థానం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఓబిసి సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ బెంజారపు రమేష్‌గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు గుంటి సైదులు, నాయకులు పేర్ల గిరి యాదవ్, పరుషురాములు, రమేష్‌యాదవ్, శ్యామ్, బంటి, శంభయ్య, తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగులను మోసం చేసిన పార్టీ బిఆర్ఎస్

సూర్యాపేట టౌన్, అక్టోబర్ 31, మనం న్యూస్: రాష్ట్రంలోని నిరుద్యోగులను మోసం చేసిన పార్టీ బిఆర్ఎస్ అని బిఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టె జానయ్య యాదవ్ అన్నారు. మంగళవారం సూర్యాపేట నియోజకవర్గ పరిధిలోని పలు మండలాలకు చెందిన వివిధ పార్టీల కార్యకర్తలు ఆయన సమక్షంలో బిఎస్పీ కండువ కప్పుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... రెడ్డి నాయకుల పాలనలో ఉండలేక బహుజన బిడ్డనైన తనకు మద్దతుగా వందలాదిగా పార్టీలో చేరుతున్నారని అన్నారు. రాష్ట్రంలో అధిక శాతం ఉన్న బహుజనులకు రాజ్యాధికారం రాకుండా అగ్రకులాల నాయకులు అడ్డుకుంటున్నారని, రాజ్యాధికారం మన హక్కు అని, దానిని చేజిక్కించుకునేలా ప్రజలు చైతన్యవంతులు కావాలని పిలుపునిచ్చారు. మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి బహుజనులను ఎంత అవమాన పరిచారో ప్రతి ఒక్కరు గమనించాలన్నారు. పార్టీలో కానిస్టేబుల్ అభ్యర్థులు, ఆత్మకూర్ ఎస్ మండలానికి చెందిన నాయకులు, కార్యకర్తలు పలువురు పార్టీ కండువ కప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో ధరావత్ లింగానాయక్, మీర్ అక్బర్, బాణాల విజయ్, చాంద్ పాషా, ఎలిజిబెత్, ఉమేష్, నాగరాజు, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే రాష్ట్రంలో అభివృద్ధి సాధ్యం

సూర్యాపేట, అక్టోబర్ 31, (మనం న్యూస్): అటు దేశంలో ఇటు తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ అధిరాకంలోకి వస్తే అన్ని విధాలా అభివృద్ధి జరుగుతుందని సూర్యాపేట బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి సంకినేని వెంకటేశ్వర్‌రావు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని చిదేళ్ల తంగేళ్లగూడెం చెట్ల ముకుందాపురం, మల్కాపురం గ్రామంలో 2014 అధికారంలోకి రాకముందు సీఎం కేసీఆర్ మంత్రి జగదీష్‌రెడ్డి మీ గ్రామానికి ఏహామీలు ఇచ్చాడు మీరు ఒక్కసారి గుర్తు చేసుకోవాల్సిన బాధ్యత మీపై ఉందని నిరుద్యోగ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. ఆంధ్ర ఉద్యోగులు ఆంధ్ర ప్రాంతానికి వెళ్లిన తర్వాత లక్ష ఉద్యోగాలు ఖాళీలు ఏర్పడతాయని సీఎం కేసీఆర్ చెప్పిన మాటను మీరు గుర్తు చేసుకోవాలని అన్నారు. తెలంగాణ సాధించుకున్న తర్వాత టీఎస్పీఎస్సీ ఏర్పాటు చేసిన రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని ఉద్యోగాల నోటిషకేషన్ వేసిందో మీ గ్రామంలో ఉన్న నిరుద్యోగ యువకులకు తెలిసే ఉంటుంది. ప్రశ్నపత్రాలను లీక్ చేసిన దుర్మార్గమైన ప్రభుత్వం సీఎం కేసీఆర్ ప్రభుత్వమన్నారు. అమాయక ప్రజలను మోసం చేయడానికి బీఆర్ఎస్ ప్రభుత్వం సంక్షేమ పథకాల పేరుతో ఓట్లను అడగడానికి మీగ్రామానికి వస్తున్నారు. దళిత బంధు, బీసీ బంధు, గిరిజన బంధు లాంటి పథకాలు గ్రామంలో ఉన్న టీఆర్ఎస్ నాయకులకే వస్తున్నాయన్నారు. కాంగ్రెస్ పార్టీ పక్షపాతం వచ్చిన పార్టీలాగా మారిపోయింది. ఒకరు లేపితేగానే లేసే పరిస్థితి ఆపార్టీకి లేదన్నారు. వట్టే జానయ్య మంత్రి జగదీష్‌రెడ్డి, రాంరెడ్డి దామోదర్‌రెడ్డి వీరందరూ ఆలీబాబా 40 దొంగలు అయ్యారన్నారు. ఈకార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు పోకల రాములు, మండల ఇంఛార్జి పోకల వెంకటేశ్వర్లు, గజ్జెల వెంకట్‌రెడ్డి, రమణరెడ్డి, రంగినేని విజయ్‌కుమార్, తాలేపల్లి మధు, శశిధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైతులను ఆదుకోని స్థితిలో కేసిఆర్ ప్రభుత్వం ఉందిః సంకినేని

సూర్యాపేట టౌన్ అక్టోబర్ 31, మనం న్యూస్ః రైతులను ఆదుకోలేని స్థితిలో సిఎం కేసిఆర్ ప్రభుత్వం ఉందని, ఏకకాలంలో రైతులకు రూ. లక్ష మాఫి చేయలేకపోయిందని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వర్లు విమర్శించారు. మంగళవారం పెన్‌పహాడ్ మండల పరిధిలోని పలు గ్రామాలలో ప్రజా సంగ్రామ యాత్రను చేపట్టారు. ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ..... బిఆర్ఎస్ ప్రభుత్వంలోనే కాక కాంగ్రెస్ ప్రభుత్వంలో సైతం రైతులపై చిత్తశుద్ధిలేదని, రైతుబంధు పేరుతో రైతులను నట్టేట ముంచుతున్నారని, పంట నష్టపోయిన రైతులకు పరిహారం ఇవ్వలేదని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎరువులు, విత్తనాలపై సబ్సిడీని ఎత్తివేసిందని, బీసీల ఓట్ల కోసమే బీసీ బంధును ఎన్నికల ముందు పథకాన్ని ప్రవేశపెట్టిందని, కాంగ్రెస్ బిఆర్ఎస్‌లు గ్యారేంటిలేని పథకాలతో ఓట్లు అడుగుతున్నారని, వేల కోట్ల రూపాయాలు కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి సంక్షేమం పేరుతో నిధులను మంజురు చేసిందని, గ్రామాలలో జరుగుతున్న అన్ని అభివృద్ధి పనులకు కేంద్ర ప్రభుత్వమే నిధులను ఇస్తుందని తెలిపారు. ఓటు అనే ఆయుధంతో ఒక్క సారి అవకాశం తనకు ఇవ్వాలని నియోజ కవర్గంలోని అక్రమాలు, అవినీతి నాయకుల పడతం పడతాన ని, ఎన్నో ఏళ్లుగా ప్రజాక్షేత్రంలో అన్ని వి .దాలు అభాగ్యులు, పేదబడుగుబల హీన వర్గాల ప్రజలకు అండగా ఉంటు వారి సమస్యల పరిష్కారానికి అహర్నిశలు కృషి చేస్తున్న తనకు ఓటు వేసి గెలిపిస్తే ఉచిత విద్య, వైద్యం, రైతులకు ఎకరాకు రెండు బస్తాల యూరియా, కాంప్లెక్స్ ఎరువులు ఉచితంగా అంద జేస్తామని హామీ ఇచ్చా రు. బిఆర్ఎస్, కాంగ్రెస్‌లు రెండు నాణానికి బొమ్మబొ రుసు వంటివని అన్నారు. అనంతరం పట్టణంలోని 12వ వార్డుకు చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పలువురికి బిజెపి కండువ కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయ కులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్రీయ ఏక్తా దివాస్ నిర్వహించిన ఎస్పీ

సూర్యాపేట అక్టోబర్ 31 మనం ప్రతినిధిః రాష్ట్రీయ ఏక్తా దివాస్ కార్యక్రమాన్ని ఎస్పీ రాహుల్ హెగ్డే జిల్లా పోలీస్ కార్యాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని పోలీస్ ఉద్యోగుల చేత ప్రతిజ్ఞను చేయించడం జరిగిందని, వల్లభాయ్ పటేల్‌తో తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేక అనుబంధం ఉందని, భారతదేశాన్ని ఐక్యం చేసిన మహ వ్యక్తి పటేల్ అని అన్నారు. జాతీయ సమైఖ్యతకు పునరాంకితమై మాతృదేశానికి మనవంతు సేవ చేయడమే స్వాతంత్ర్య సమరయోధులకు మనం ఇచ్చే నిజమైన నివాళి అవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సైబర్ సెక్యూరిటీ డిఎస్పీ శ్రీనివాస్, ఇన్‌స్పెక్టర్ రవి, ఎస్సైలు ఐలయ్య, కుశలవ, సాయిరాం, సందీప్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమక్షంలో భారీ చేరికలు

- నేరేడుచర్ల జెడ్పీటీసీ కాంగ్రెస్‌లో చేరిక

నేరేడుచర్ల, అక్టోబర్ 31, మనం న్యూస్: నేరేడుచర్ల మండలంలో బీఆర్ఎస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. మంగళవారం నేరేడుచర్ల జెడ్పీటీసీ రాపోలు నర్సయ్య బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... గత కొంతకాలంగా మండలంలో జరుగుతున్న పరిణామాలు మమ్మలను తీవ్ర మనస్థాపానికి గురి చేశాయని పార్టీలో ఇమడలేకనే రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. తమ రాజీనామా లేఖను జిల్లా అధ్యక్షులు ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్‌కు పంపిస్తున్నట్లు తెలిపారు. హుజూర్‌నగర్‌లో... మండల పరిధిలోని శ్రీనివాస్‌పురం, గరిడేపల్లి మండలం మంగాపురం గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ పార్టీ ముఖ్యనాయకులు, కార్యకర్తలు ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు.

కాంగ్రెస్ నాయకుని అంతిమ యాత్రలో పాల్గొన్న పటేల్ రమేష్‌రెడ్డి

సూర్యాపేట టౌన్, అక్టోబర్ 31, మనం న్యూస్: సోమవారం గుండెపోటుతో మృతి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నామ ప్రవీణ్(42) అంతిమ యాత్రలో టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి పాల్గొన్నారు. మంగళవారం మృతుడు ప్రవీ ణ్ స్వగ్రామం గాయంవారి గుడెంలో అంత్యక్రియలు నిర్వహించారు. శోభయాత్రలో రమేష్‌రెడ్డి ముందుండి కార్యక్రమాన్ని నిర్వహించారు. మృత దేహాన్ని మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి వంటి పలువురు ముఖ్య నేతలు సందర్శించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢసానుభూతి తెలిపారు.

మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతి

తిరుమలగిరి, అక్టోబర్ 31, (మనం న్యూస్): మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ వర్ధంతి మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ఇందిరా గాంధీ గరిబీ హటావో నినాదంతో పేదరిక నిర్మూలనకు కృషి చేశారని భారత దేశంలో కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు అందరి చేత అమ్మా నీ పిలిపించుకున్న ఉక్కు మహిళ అని కోనియాడారు.తన చివరి రక్త బొట్టు వరకు దేశ అభివృద్ధి కోసం కృషి చేశారన్నారు. ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్సోజు నరేష్, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు కందుకూరి అంబేద్కర్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ జుమీలాల్, ఎట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రజాప్రతినిధులు, గ్రామశాఖ అధ్యక్షుడు, విద్యార్థి యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఇందిరాగాంధీ 39వ వర్ధంతి

నాగారం, అక్టోబర్ 31, (మనం న్యూస్): ఇందిరా గాంధీ 39వ వర్ధంతిని నాగారం మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో భారతదేశపు మొట్టమొదటి మహిళా ప్రధానమంత్రి ఉక్కు మహిళ భారతరత్న స్వర్గీయ ఇందిరాగాంధీ 39వ వర్ధంతి సందర్భంగా మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు యల్మకంటి సోమయ్య ఆధ్వర్యంలో ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో ఎన్.ఎస్.యు.ఐ తుంగతుర్తి నియోజకవర్గ అధ్యక్షులు కొండగడుపుల ప్రవీణ్, మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు నాతి వీరమల్లు, కన్నెబోయిన వెంకటబిక్షం, కడారి సోమయ్య, బిక్కి శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి షేక్ వలి, సోషల్ మీడియా కోఆర్డినేటర్ కొలిపాక సాయి, మండల అధ్యక్షుడు విజయ్, యువజన కాంగ్రెస్ మండల నాయకులు జేరిపోతుల సంపత్, కొండ వేణు, షేక్ హుస్సేన్, షేక పాష, అక్బర పాష, షాబాన్, అప్సర్ తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబాన్ని పరామర్శించిన వైస్ ఎంపీపీ

నాగారం, అక్టోబర్ 31, (మనం న్యూస్): నాగారం మండల కేంద్రంలో ఇటీవల మరణించిన కన్నెబోయిన అవిలయ్య కుటుంబ సభ్యులను మంగళవారం వైస్ ఎంపీపీ గుంటకండ్ల మణిమాల పరామర్శించారు. ఆనంతరం 5000 రూపాల ఆర్థిక సాయం అందజేశారు. ఈకార్యక్రమంలో మండల రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ గుండగాని అంబయ్య, ఉపసర్పంచ్ కన్నెబోయిన భద్రయ్య, కూరం వెంకన్న, అనంతుల సత్తయ్య, కత్తుల వెంకన్న, చిప్పపల్లి సోమయ్య, ఎలుక సైదులు, అంజయ్య, రాములు, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో బీజేపీ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం

జాజిరెడ్డిగూడెం, అక్టోబర్ 31, (మనం న్యూస్): రాష్ట్రంలో బీజేపీ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని బీజేపీ తుంగతుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం రామచంద్రయ్య అన్నారు. మంగళవారం జాజిరెడ్డిగూడెం మండలం అర్వపల్లిలోని సంతలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరిచిందన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు బుద్ధిచెబుతరన్నారు. అటు దేశంలో ఇటు తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ అధిరాకంలోకి వస్తే అన్ని విధాలా అభివద్ధి జరుగుతుందన్నారు. తుంగతుర్తి నియోజకవర్గ ప్రజలు బీజేపీ పార్టికి ఓటు వేసి నన్ను గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు పగిళ్ల శంకర్, కూర శంకర్, మేడబోయిన యాదగిరి, కడియం సతీష్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్రం నిధులను దారి మళ్లించి బద్నామ్ చేసేందుకు బీఆర్ఎస్ కుట్ర

- కాంగ్రెస్‌లో గెలిచిన వారు పక్క పార్టీలకు వెళ్లారని ప్రజలకు గ్యారంటీ ఇవ్వండి
- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డాక్టర్ బోగ శ్రావణి ప్రవీణ్

జగిత్యాల ప్రతినిధి, అక్టోబర్ 31, (మనం న్యూస్): కేంద్రం నుంచి వచ్చే నిధులను ఇతర పథకాలకు దారి మళ్లించి, కేంద్రం పైసా ఇవ్వలేదని బద్నామ్ చేసే కుట్రకు బీఆరెస్ తెరలేపిందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డాక్టర్ బోగ శ్రావణి ప్రవీణ్ అన్నారు. జగిత్యాల రూరల్ మండలం తాటి పెల్లి గ్రామంలో ప్రజల గోస – బిజెపి భరోసా పేరుతో గడప గడపకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రావణి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం, మోదీ పాలనలో గ్రామాలు, పట్టణాల అభివృద్ధికి కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేస్తుందని, కేంద్రం నుంచి వచ్చే నిధులను దారి మళ్లించి, కేంద్రం నిధులు ఇవ్వడం లేదని ప్రజలను దారి మళ్లించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఏనాడైనా నిరుద్యోగులు, పట్టభద్రుల సంక్షేమం కొరకు దీక్షలు చేశారా? ధర్నా లు చేశారా? ఏనాడైనా శాసన సభలో నిరుద్యోగ, పట్టభద్రుల సమస్యలు లేవనేత్తారా? అని ఆమె ప్రశ్నించారు. ఇంకా రెండేళ్లు పదవికాలం ఉండగ, పదవుల కోసం వేంపరలాట ఎందుకు? అని జీవన్ రెడ్డికి శ్రావణి చురకలు అంటించారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తామన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్‌తో గ్రామాలు, పట్టణాలకు మరింత నిధుల వరద వచ్చి, ఊహించని అభివృద్ధి రాష్ట్రంలో జరుగుతుందని ఆశభావం వ్యక్తం చేశారు. రైతు రుణమాఫీ చెయ్యడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని అక్షేపించారు. తెలంగాణా ప్రభుత్వం ఎకరాకు 10వెలు ఇస్తే, బిజెపి ప్రభుత్వం ఎకరాకు సుమారు 24,600/– సబ్సిడీ, సమ్మాన్ నిధుల కింద విడుదల చేస్తుందన్నారు.రైతుల కోసం బిజెపి కన్నా బీఆర్ఎస్, కాంగ్రెస్‌లు చేసింది ఏమి లేదన్నారు. సంక్షేమం పథకాలకు అన్నిటికి రేషన్ కార్డు తప్పనిసరి చేసిన రాష్ట్ర ప్రభుత్వం, పదేళ్లు గడిచిన ఒక్క కొత్త రేషన్ కార్డు ఎందుకు ఇవ్వలేదని ఆమె ప్రశ్నించారు. ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా అనేక మంది లబ్ధిదారులు దళిత బంధు, బిసి బంధు, మైనార్టీ బంధు, గృహలక్ష్మి పథకాలకు అనర్హులుగా మిగిలిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న దళిత, బిసి బంధు పథకాలు గులాబీ బంధు గా మారాయన్నారు. ఉజ్వల పథకం కింద మోదీ ఉచిత సిలిండర్‌లు ఇస్తుంటే, కాంగ్రెస్ వాళ్ళు రు 400/– లకే సిలిండర్ అని గోడలపై రాతలు రాసుకోవడం విడ్డురంగా ఉందన్నారు. కాంగ్రెస్ అరు గ్యారంటీలు అంటూ విస్తృత ప్రచారం చేసుకుంటుందని, కానీ కాంగ్రెస్‌లో గెలిచిన వారు వేరే పార్టీలోకి వెళ్ళరనే ఒక్క గ్యారంటీని ప్రజలకు ఇవ్వగలరా అని శ్రావణి ప్రశ్నించారు.ఎవరెన్ని కుట్రలు చేసిన, ఎంత అర్భాటలతో ప్రచారం చేసిన చివరికి గెలుపు బీజేపీ దేనని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల రురల్ మండల అధ్యక్షులు నలువాల తిరుపతి,ఖ్ఖిఇ పూదరి శ్రీనివాస్, జిల్లా కోశాధికారి సుంకేట దశరథరెడ్డి, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు కర్నే నర్సింహారెడ్డి, రూరల్ మండలం మహిళా మోర్చా అధ్యక్షురాలు పత్తి రామేశ్వరి, జిల్లా చేనేత సెల్ కన్వీనర్ కొక్కుల గణేష్, కిసాన్ మోర్చా మండల ఉపాధ్యక్షులు వెంకటరెడ్డి, బూత్ అధ్యక్షులు నీరేటి వెంకటేష్, బక్క శెట్టి నాగరాజ్, ఆఙ్కజిల్లా అధికార ప్రతినిధి కురుమ రమేష్, ఓల్లాల రాజశేఖర్, చేని శ్రీకాంత్, జంగా తిరుపతి, ఐఖీ ఇ్ఛజూజూ కన్వీనర్ పూదరి గణేష్, కొల గంగిరెడ్డి, బియ్యని రాజేందర్, ఏంబరి శేఖర్, పుదరి దరి మరియు నాయకులు మరియు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ ఐలాబాద్ గ్రామశాఖ అధ్యక్షుడిగా విజేందర్

వీణవంక, అక్టోబర్ 31, (మనం న్యూస్): మండలంలోని ఐలాబాద్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ నూతన కమిటీని సోమవారం నియమించారు. గ్రామ అధ్యక్షుడిగా పురంశెట్టి విజేందర్, ఉపాధ్యక్షుడిగా ఆశవేని శ్రీధర్, ప్రధాన కార్యదర్శిగా బొడ్డు రవీందర్, కార్యదర్శిగా తోట తిరుపతి, కోశాధికారిగా పురంశెట్టి చిరంజీవి, కార్యవర్గ సభ్యులుగా తోట సమ్మయ్య, పురంశెట్టి ప్రకాష్, సంజీవ్, పురంశెట్టి శ్రీకాంత్, చంద్రమౌళి, ఆశవేని సతీష్, కొమురయ్య లను నియమించారు.

ఇందిరా గాంధీ ఆశయాలను కొనసాగించాలి

- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వొడితల ప్రణవ్

హుజూరాబాద్ టౌన్, అక్టోబర్ 31, (మనం న్యూస్): భారత మాజీ ప్రధాన మంత్రి స్వర్గీయా ఇందిరా గాంధీ ఆశయాలను కొనసాగించాలని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వొడితల ప్రణవ్ అన్నారు. మంగళవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ప్రధాని ఇందిరా గాంధీ 39వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరా గాంధీ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళ్ళర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూమొట్ట మొదటి మహిళా ప్రధాన మంత్రిగా భాద్యతలు చేపట్టిన ఏకైక మహిళ ఇందిరా గాంధీ అని అన్నారు. దేశ ప్రజల అభ్యున్నతి కోసం ఆమె చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. గరిబ్ హఠావో అనే నినాదంతో దేశంలో పేదరికాన్ని నిర్మూలనకు ఆమె కృషి చేశారని కొనియాడారు. 1971లో భారత ప్రభుత్వపు అత్యున్నత పౌర పురస్కారం భారతరత్నను స్వీకరించిన మొట్ట మొదటి మహిళ ఇందిరా గాంధీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు పత్తి కృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు సొల్లు బాబు, కొల్లూరి కిరణ్ కుమార్, మైనార్టీ సెల్ పట్టణ అధ్యక్షులు ఎండి అఫ్సర్, మహిళ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు వేముల పుష్పలత, మహిళ కాంగ్రెన్ జిల్లా ఉపాధ్యక్షురాలు అలేటి నుశీల, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు ఎర్ర రవీందర్, నాయకులు చల్లూరి నమ్మయ్య, ఎర్ర రమేష్, ఎర్ర నాగరాజు, కిరణ్రెడ్డి, కుర్ర శ్రీనివాస్ గౌడ్, అప్పాల రఘుపతి తదితరులు పాల్గొన్నారు

రాజారాంపల్లి వద్ద భారీగా పట్టుబడ్డ నగదు

వెల్గటూర్, అక్టోబర్ 31, (మనం న్యూస్): ఎండపల్లి మండలంలోని రాజారాం పల్లి వద్ద మంగళ వారం వాహనంలో భారీగా నగదు పట్టుబడింది. వివరాల్లోకి వెళితే రాజారాంపల్లి లో ఏర్పాటు చేసిన వాహన తనిఖీ కేంద్రం వద్ద మంగళ వారం అధికారులు వాహన తనీఖీలు నిర్వహిస్తుండగా ఓ వాహనంలో 3 లక్షల 32 వేల, 500 రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నట్లు వాహన తనిఖీల ప్రత్యేక అధికారి చలపతిరావు తెలిపారు. పట్టుకున్న నగదును ఆర్వో ఆఫీస్ కు తరలిస్తామని అన్నారు. ఎన్నికల సమయంలో పెద్ద మొత్తంలో నగదును తరలిస్తే వాటికి సంబందించిన ఆధారాలను వెంట ఉంచుకోవాలని లేదంటే వాటిని సీజ్ చేస్తామని అన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిన కొత్త జైపాల్ రెడ్డి, ఇద్దరు బీజేపీ కార్పొరేటర్లు

- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ముఖ్యమంత్రి కెసిఆర్

కరీంనగర్బ్యూరో, అక్టోబర్ 31, (మనం న్యూస్): సాదారణంగా పార్టీల్లో అభ్యర్థులను ప్రకటించాక అసంతృప్త నేతలు బయటకి రావడం సహజం, కానీ కరీంనగర్లో మంత్రి గంగుల కమలాకర్ కార్యదక్షత, పనితీరుతో దానికి భిన్నమైన శైలి ఉంది, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అని ప్రచారం జరుగుతున్న కొత్త జయపాల్ రెడ్డి, కరీంనగర్ అభ్యర్థిని ఖరారు చేయడానికి ముందే ఆ పార్టీని వదిలేసి బీఆర్ఎస్‌లో చేరారు, దీంతోపాటు కరీంనగర్ కార్పోరేషన్లో ప్రాతినిధ్యం వహిస్తున్న మరో ఇద్దరు బీజేపీ కార్పోరేటర్లు మర్రిభావన, కచ్చు రవి, బీజేపీ నేత మర్రి సతీష్ ఇతర శ్రేణులు సైతం గులాబీ జెండాను చేతపట్టి ఎన్నికల రణక్షేత్రంలో దిగారు. తాజాగా మంత్రి గంగుల వారిని తీసుకొని బుధవారం హైదరాబాద్ తెలంగాణ భవన్లో సీఎం కేసీఆర్ తో బేటీ అయ్యారు. ఈ సందర్భంగా కేసీఆర్ వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ భలోపేతానికి కృషి చేయడంతో పాటు రాబోయే రోజుల్లో కరీంనగర్ అభివృద్ధిలో పాలుపంచుకోవడానికి తమ శాయశక్తులా కృషిచేస్తామని నేతలు తెలిపారు.

అగ్రకులాల కుట్రలో అణిచివేతకు గురవుతున్న బహుజనులు

- ధర్మసమాజ్ పార్టీ అభ్యర్థి సదన్ మహారాజ్

చిగురుమామిడి, అక్టోబర్ 31, (మనం న్యూస్): ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోనే కాక ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన అనంతరం బడుగు బలహీన వర్గాల ప్రజల స్థితిగతుల్లో మార్పురాలేదని, అగ్రకులాల కుట్రల్లో బహుజనులు అణిచివేతకు గురవుతున్నారని ధర్మసమాజ్ పార్టీ హుస్నాబాద్ నియోజకవర్గ అభ్యర్థి సదన్ మహారాజ్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక రాహుల్ జూనియర్ కళాశాల ఆవరణలో ధర్మ సమాజ పార్టీ హుస్నాబాద్ నియోజకవర్గ ఇంచార్జి తాళ్ల నరేష్ మహారాజ్ అధ్యక్షతన ఎన్నికల ప్రచారం జరిగింది. ఈ సందర్భంగా సదన్ మహారాజ్ మాట్లాడుతూ ఏళ్ల తరబడిగా ఇందుర్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా పనిచేసిన సిపిఐ, కాంగ్రెస్ హయాంలో అభివృద్ధి కుంటుపడిందన్నారు. పేద వర్గాల పక్షాన పోరాడుతున్నామని ప్రకటించుకునే నేతలు అగ్రకులస్తులు అయినందున ఈ ప్రాంతం అభివృద్ధి జరగలేదని విమర్శించారు. అగ్రకులాల పార్టీ నేతలు ఆధిపత్యం చెలాయిస్తున్న రోజులు ఉన్నంతవరకు అణగారిన వర్గాలు మరింత అణిచివేతకు గురవుతారన్నారు. రాబోయే ఎన్నికల్లో ధర్మసమాజ్ పార్టీని గెలిపిస్తే ప్రజలందరికీ సమాన గౌరవం, విద్య, ఉపాధి, వైద్యం, అలాగే భూమిలేని పేదలకు ఇల్లుతో పాటు మౌలిక సదుపాయాలు కల్పిస్తామని రాజ్యాంగబద్ధంగా ప్రజలకు సంక్రమించే హక్కులను కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు. హుస్నాబాద్ బరిలో టార్చ్ లైట్ గుర్తుతో ముందుకు వస్తున్నామని ప్రజలు ఆదరించి, ఆశీర్వదించాలని కోరారు ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఇంచార్జ్ సతీష్, నాయకులు ఎల్లన్న, అంతే సాగర్, హరీష్, అనిల్, అమృత్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

విధినిర్వహణలో ఒడిదుడుకులను ఎదుర్కొన్నప్పుడే సరైన గుర్తింపు

- కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్బ్యూరో, అక్టోబర్ 31, (మనం న్యూస్): విధి నిర్వహణలో ఎన్ని ఒడిదుడుకులు ఎదురైన నిష్పక్షపాతంగా బాధ్యతయుతంగా వ్యవహరించినప్పుడే ఆ పనికి సరైన గుర్తింపు లభిస్తుందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. మంగళవారం భారతదేశ ప్రథమ హోంశాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన జాతీయ సమైక్యతా దినోత్సవం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పాల్గొని ఏక్త దినోత్స ప్రతిజ్ఞ ను వివిధ శాఖల అధికారులతో కలిసి చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమాని హజరైన అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ, భాద్యతాయుతమైన ఉద్యోగిగా విధులను నిర్వహించే క్రమంలో ఎదురయ్యే ఒడిదుడుకులనేవి సర్వసాధారణమైన విషయమని, వాటిని సమర్ధవంతంగా ఎదుర్కొని నిష్పక్షపాతంగా వ్యవహరించాలని, అప్పుడే ఆ పనికి సరైన గుర్తింపు, న్యాయం చేకూరుతుందని తెలిపారు. చేసే ప్రతి పనిని క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించాలని, ఎన్నికల విధులను సమీష్టి కృషితో విజయవంతం చేసి జిల్లాకు మంచిపేరును తీసుకువద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మీ కిరణ్, డిఆర్ఓ పవన్ కుమార్, కరీంనగర్ ఆర్డీఓ కె. మహేశ్వర్, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు

రాజన్న సిరిసిల్ల జిల్లా, అక్టోబర్ 31, (మనం న్యూస్) : భారత మాజీ ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు మంగళవారం సరదాపూర్ లో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పోలీస్ 17వ బెటాలియన్ కమాండెంట్ శ్రీనివాస్ రావు పాల్గొని సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం బెటాలియన్ పోలీస్ అధికారులు సిబ్బంది అందరి చేత ప్రతిజ్ఞ చేయించారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ చర్యలు సూచనల ద్వారా భారతదేశం యొక్క ఏకీకరణకు పాటుపడతు ప్రతిజ్ఞ చేస్తున్నామని తెలిపారు. దేశం యొక్క అంతర్గత ,శాంతి భద్రతలకు తమ సహాయ సహకారాలు అందిస్తామని, దేశ ఐక్యతకు పాటుపడుతూ దేశ భద్రతకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం శ్రీనివాస్ రావు మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడుగా, భారత తొలి ఉప ప్రధానిగా, హోమ్ మినిస్టర్ గా భారతదేశానికి విశిష్ట సేవలు అందించారని పేర్కొన్నారు. దేశం క్లిష్ట సమయంలో ఉన్నప్పుడు రాచరిక సంస్థానాల విలీనంలో వల్లభాయ్ పటేల్ ఎంతో చాకచక్యంగా వ్యవహరించి హైదరాబాద్, జూనాగడ్ వంటి సంస్థానాలను భారతదేశంలో విలీనం చేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్‌లు ఎ.జయప్రకాష్ నారాయణ, యమ్.పార్థసారథి రెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ బి.శైలజ, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

అరుదైన వ్యాధి నుంచి ప్రాణాలు కాపాడిన 'యశోద' వైద్య బృందం

కరీంనగర్, అక్టోబర్ 31, (మనం న్యూస్): పాలి సైతిమీయావేరా జాక్‌టూ మ్యుటేషన్ అనే అరుదైన జన్యుపరమైన వ్యాధితో బాధపడుతున్న వ్యక్తికి విజయవంతంగా చికిత్స అందించి రక్షించారు సోమాజిగూడ యశోద హాస్పిటల్ వైద్యులు. పెద్దపల్లికి చెందిన సంపత్ (46) అనే వ్యక్తికి గత మే నెలలో వ్యవసాయ క్షేత్రంలో ట్రాక్టర్ నడుపుతుండగా అకస్మాత్తుగా కుడికాలు పనిచేయలేదు. తర్వాత కొద్ది నిమిషాలు ఎడమ కాలు కూడా పనిచేయలేదు. రెండు కాళ్లకు పక్షవాతం రావడం జరిగింది. సాధారణంగా పక్షవాతం ఒకవైపున వస్తుంది కానీ ఇతనికి రెండు కాళ్లకు పక్షవాతం రావడం జరిగింది. ఆ సందర్భంలో వారు హైదరాబాదులోని సోమాజిగూడ యశోద హాస్పిటల్ ను సంప్రదించారు. అతన్ని పరీక్షించి విజయవంతంగా నాణ్యమైన చికిత్సను అందించిన వైద్యులు వ్యాధి నుంచి పూర్తిగా రక్షించారు. దీనికి సంబంధించిన వివరాలను డాక్టర్ మోహనకృష్ణ (నరాల వైద్య నిపుణులు), డాక్టర్ మాధవ్ దంతాల (హెమటాలజిస్ట్) కరీంనగర్‌లోని యశోద మెడికల్ సెంటర్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలియజేశారు. వారి కథనం మేరకు సంపత్ అనే వ్యక్తి రెండు కాళ్లు పూర్తిగా పనిచేయని స్థితిలో యశోద హాస్పిటల్ సంప్రదించారు. ఆ సందర్భంలోఅన్ని రకాల పరీక్షలు నిర్వహించగా హిమోగ్లిబిన్ ఎక్కువగా 21 ఉన్నది అని తేలింది. అలాగే బ్రెయిన్ లో రెండు వైపులా క్లాట్స్ ఉండడం జరిగింది. పేషెంట్‌కు గతంలో బిపి షుగర్ ఏం లేవు. 2018 లో ఆయన బ్రెయిన్ స్ట్రోక్‌కు గురయ్యారు. మందులు వాడడం వలన అది పూర్తిగా తగ్గిపోయింది. ఈ పేషెంట్ కు ఎర్ర రక్త కణాలు, తెల్ల రక్త కణాలు ఉండవలసిన దానికంటే ఎక్కువగా ఉన్నాయని నిర్ధారణ కావడం జరిగింది. ఈ వ్యాధిని పాలి సైతిమియా వేరా జాక్ టూ మ్యుటేషన్ అనే జన్యుపరమైన అరుదైన వ్యాధిగా గుర్తించాం. వ్యాధి వచ్చిన వారిలో ఎర్ర రక్తకణాలు, తెల్ల రక్త కణాలు ఉత్పత్తి అదుపులో ఉండదు. దీనివలన ఎర్ర, తెల్ల రక్త కణాలు ఉత్పత్తి కావలసిన దానికంటే ఎక్కువగా ఉత్పత్తి అవుతుంటాయి. ఇలా ఉత్పత్తి అవ్వడం వల్ల రక్తం చిక్కబడుతుంది. ఫ్లబాటమి అనే చికిత్స ద్వారా తన శరీరంలో ఉన్న రక్తాన్ని కొద్దిగా తీసివేయడం జరిగింది. ఇలా తీసివేయడం వలన పేషెంట్ యొక్క కాళ్లలో పది రోజుల తర్వాత కదలిక రావడం జరిగింది. పది రోజుల తర్వాత పేషెంట్ ను డిశ్చార్జ్ చేసి ప్రతిరోజు ఫిజియోథెరపీ చేయించడం ద్వారా మూడు నెలల్లో పేషెంట్ సాధారణ స్థితికి వచ్చారు. ఇప్పుడు పేషెంట్ తనకు తానుగా అన్ని పనులు చేసుకోగలుగుతూ, పూర్తి ఆరోగ్యంగా ఉన్నారని వైద్యులు తెలిపారు.

కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడిగా ఎగ్గెటి సదానందం

జమ్మికుంట రూరల్, అక్టోబర్ 31, (మనం న్యూస్): జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా ఎగ్గెటి సదానందం ఎన్నికయ్యారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పుల్లూరు సదానందం మంగళవారం ఎగ్గెటి సదానందంకు నియామక పత్రాన్ని అందజేశారు. తన నియమకానికి సహకరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు మండల అధ్యక్షుడు పుల్లూరి సదానందం మడిపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు శంకర్ రమేష్ అశోక్ ఫయాజ్ లక్కీ రోహిత్ సూర్య తేజకి కృతజ్ఞతలు తెలిపారు.తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని తనకు అప్పగించిన బాధ్యతకు తగిన విధంగా శ్రమించి అందరికీ అందుబాటులో ఉంటూ కాంగ్రెస్ నాయకుల ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం శక్తి వంచన లేకుండా పనిచేస్తానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి

కరీంనగర్, అక్టోబర్ 31, (మనం న్యూస్): సర్దార్ వల్లభాయ్ పటేల్ 148 జయంతి కార్యక్రమాన్ని మంగళవారం స్థానిక 18వ డివిజన్‌లో బిజెపి రాష్ట్ర ఎస్సీ మోర్చా అధికార ప్రతినిధి జాడి బాల రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పటేల్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం జాడి బాలరెడ్డి మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ భారతదేశ మొదటి హోంశాఖ మంత్రిగా ఎనలేని సేవలు చేశారని, భారతదేశ ఏకీకృత కార్య సాధకుడుగా ఉక్కు మనిషిగా పేరుగాంచారన్నారు. నిజాం సర్కారు తలవంచి, చాకచక్యంగా వ్యవహరించి భారత సైన్యం సహకారంతో హైదరాబాద్ సంస్థానాన్ని దేశంలో విలీనం చేసిన ఘనులు ఆయన అని కొనియాడారు. ఆయన చేసిన మహత్కార్యం వల్లనే తెలంగాణ ప్రజలు స్వేచ్ఛ వాయువులు పొందారని తెలిపారు. ఆ మహానుభావుని సేవలను గుర్తించి కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో పటేల్ జయంతి రోజున భారతదేశ ఐక్యత దినోత్సవం నిర్వహిస్తున్నారని గుర్తు చేశారు. దేశ యువత సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆశయ సాధనలో ముందుకు సాగాలని బాలరెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి ఎడమ సత్యనారాయణ రెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు కాల్వ పూర్ణచందర్ రెడ్డి, దళిత మోర్చా జిల్లా అధికార ప్రతినిధి గోదారి నరేష్, వెస్ట్ జోన్ కిసాన్ మోర్చా అధ్యక్షులు ఎం.లక్ష్మీరాజం, బూత్ అధ్యక్షులు పింగిళి ప్రతాప్ రెడ్డి, సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బాబుకు మధ్యంతర బెయిల్ మంజూరు పట్ల తెలుగు తమ్ముళ్ల సంబరాలు

కరీంనగర్, అక్టోబర్ 31, (మనం న్యూస్): టిడిపి అధినేత చంద్రబాబునాయుడుకు మధ్యంతర బెయిలు మంజూరైన నేపథ్యంలో కరీంనగర్ జిల్లా కేంద్రంలో తెలుగు తమ్ముళ్లు సంబరాలు జరిపారు. జిల్లా తెలుగుదేశం పార్టీ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు రొడ్డ శ్రీనివాస్ ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కళ్యాడపు ఆగయ్య, పార్లమెంట్ అధ్యక్షులు వంచ శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన స్థానిక గీతా భవన్ చౌరస్తాలో మంగళవారం టపాకాయలు పేల్చి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సంద బోయిన రాజేశం, తీగుట్ల రమేష్ కుమార్, ఎడ్ల వెంకటయ్య, సాయిళ్ళ రాజమల్లయ్య, దాసరి రామకృష్ణారెడ్డి, రోడ్డ శ్రీధర్, ఎర్రోజు హయగ్రీవ చారి, ఎనిమెల్ల కిషన్, మిట్ట మల్లేశం, తాటికొండ శేఖర్, వేల్ముల లక్ష్మణరావు, ఎస్కే అహ్మద్, చెన్నిమెల్ల రమేష్, శ్రీరాముల కిషన్ బాబు, సర్దార్ జోగేంద్ర సింగ్, పోతుల రాజేష్, గోపాడి తిరుపతిరావు, తుంగ బాబు, సానాది మునిరాజ్, మేకల రాయమల్లు, దేశ నరేందర్ దత్తుతో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పోలింగ్ విధుల పట్ల పూర్తి అవగాహన ఉండాలి

- సమర్ధవంతంగా నిర్వహించాలి : కలెక్టర్

మహబూబాబాద్, అక్టోబర్ 31, (మనం ప్రతినిధి): పోలింగ్ విధులను పూర్తి అవగాహన పొంది సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశించారు. మంగళవారం ఎన్నికలలో పోలింగ్ విధులపై జిల్లా కేంద్రంలోని ఫాతిమా స్కూల్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల లలో ఎన్నికల ప్రత్యేక శిక్షణ కార్యక్రమ నోడల్ అధికారులతో ప్రొసైడింగ్, సహాయ ప్రొసైడింగ్ అధికారులకు మొదటి విడత శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ ఎన్నికల పోలింగ్ శిక్షణా తరగతులు కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. జిల్లాలో రెండు సంపూర్ణ నియోజకవర్గాలు ఉండగా మూడు పాక్షిక నియోజకవర్గాలు ఉన్నాయని రెండు సంపూర్ణ నియోజకవర్గాలలో 539 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయగా పాక్షిక నియోజకవర్గాలతో కలిపి మొత్తంగా 773 పోలింగ్ స్టేషన్లో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎన్నికల విధులలో పోలింగ్ అధికారులకు సరఫరా చేసే సామాగ్రిని ఎన్నికల నిబంధనల మేరకు తప్పనిసరిగా వినియోగించాలన్నారు. గత ఎన్నికలతో పోలిస్తే ప్రస్తుత ఎన్నికలలో మార్పులు చోటు చేసుకున్నందున గమనించాలని వాటిపై పూర్తి అవగాహన పొందాలన్నారు. పోలింగ్ అధికారులకు అందజేసిన ప్రచురణలను పూర్తిగా చదివి అవగాహన పొందాలని పొందిన అనుభవంతో పోలింగ్‌ను బాధ్యతతో చేపట్టి సమర్ధవంతంగా నిర్వహించాలన్నారు.పోలింగ్ విధులు నిర్వహించే అధికారులకు పోస్టల్ బ్యాలెట్ ఇవ్వడం జరుగుతుందని పూర్తిగా చదివి అర్థం చేసుకొని తప్పులు లేకుండా పూర్తి చేసి ఇవ్వాలన్నారు.పోలింగ్ విధులలో నియోజకవర్గ వారీగా రిటర్నింగ్ అధికారులకు పంపించడం జరుగుతుందన్నారు. గతంలో పోస్టల్ బ్యాలెట్‌ల ఓట్లలో పొరపాట్లు దొర్లి సమర్పించిన పత్రాలలో 20% మాత్రమే లెక్కింపుకు తీసుకోవడం జరిగిందని ఇకపై అలా జరగరాదని 100% పోస్టల్ బ్యాలెట్ ఓట్లు లెక్కింపు జరగాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ లను శిక్షణా కార్యక్రమంలోనే ఇవ్వడం జరుగుతుందని అదే రోజు పూర్తి చేసి ఇవ్వాల్సి ఉంటుందన్నారు తదనంతరం మరుసటి రోజు స్వీకరించడం జరగదని రిటర్నింగ్ అధికారికి పంపిస్తే కూడా అనుమతించబోమన్నారు. శిక్షణ ఈవీఎంలు తెప్పించి అర్థమయ్యేంతవరకు వివరించి చెప్పడం జరుగుతుందని అలాగే శిక్షణ నోడల్ నిర్వహణ అధికారులు పోలింగ్ అధికారులతో స్వయంగా చేపించి వారిలో నెలకొన్న అపోహలను తొలగింప చేస్తామన్నారు. అనుమానాలు ఉంటే తెలపాలని నివృత్తి చేసుకోవాలన్నారు పొరపాట్లు మాత్రం చేయరాదని సమర్ధవంతంగా పనిచేస్తామని నమ్మకం అధికారులకు కలగజేయాలన్నారు. సమన్వయంతో సంయుక్తంగా ఎన్నికల విధులను ప్రతిష్టంగా నిర్వహిద్దామని ఎటువంటి ఆటంకాలు లేకుండా విజయవంతంగా పూర్తి చేద్దాం అన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డేవిడ్ సిపిఓ సుబ్బారావు విద్యాశాఖ అధికారి రామారావు ఎన్నికల శిక్షణ నోడల్ అధికారులు సూర్యనారాయణ సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారులు(తాసిల్దార్లు), సెక్టోరియల్ అధికారులు (ఎంపీడీవోలు) రెవెన్యూ ఇతర శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

టికెట్ ఇవ్వకపోతే స్వతంత్ర్య అభ్యర్థిగా పోటీ చేస్తా

- కాంగ్రెస్ నాయకులు మాలోత్ వెంకట్ లాల్

గార్ల, అక్టోబర్ 31, (మనం న్యూస్): ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇవ్వకపోతే తాను ప్రజాభిష్టం మేరకు స్వాతంత్ర్య అభ్యర్థిగా బరిలో దిగుతానని గార్ల మండల మాజీ ఎంపిపి ముల్కనూరు ఎంపిటీసి మాలోత్ వెంకట్ లాల్ అన్నారు. ప్రతిసారీ ఇల్లందు నియోజకవర్గంలో ఇల్లందు టేకులపల్లి మండలాల అభ్యర్థులకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం టికెట్ ఇవ్వడం కార్యకర్తలు ప్రజలు కాంగ్రెస్ పార్టీపై ఉన్న అభిమానంతో గెలిపిస్తుంటే గెలిచిన నాయకులు అభివృద్ధి అనే నెపంతో డబ్బు సంపాదనే ధ్యేయంతో అధికార పార్టీలోకి మారుతూ ఇటు కార్యకర్తలను అటు ప్రజలను మోసం చేస్తున్నారని వాపోయారు.అంతేగాక గెలిచిన నాయకులు తమ మండలాల నే పట్టించుకుంటున్నారేతప్పా గార్ల బయ్యారం మండలాలను పూర్తిగా విస్మరించడం జరుగుతుంది. దీని వలన నాయకులు సవతి తల్లి ప్రేమను చూపెడుతు బయ్యారం మండలంలో ఉక్కు పరిశ్రమ తలరాం ప్రాజెక్ట్‌లు నేటికి మూలనపడ్డాయి సీతారామ ప్రాజెక్టు కాలువ విషయంలో నాయకులు పూర్తిగా విఫలం కావడంతో బయ్యారంకు రావలసిని నీళ్ళు ఏట రెండు పంటలు పండే పాలేరు రిజర్వాయర్‌కు మళ్ళించడం జరిగింది. ఇక గార్ల మండలంలో 15 సంవత్సరాల గా శిధిలావస్థలో ఉన్న కట్టుకాలవను ఇంత వరకు పట్టించుకోలేదని పాకాల హైలెవల్ బ్రిడ్జి ఏదో ఓట్ల కోసం శంఖుస్థాపన చేశారన్నారు. దీనితో గార్ల బయ్యారం మండలాలలో అభివృద్ధి పూర్తిగా కుంటుపడిపోయిందని విచారం వ్యక్తం చేశారు.అదే స్థానికులకు అవకాశం ఇస్తే ఈనాడు గార్ల బయ్యారం మండలాలు ఇంతదుర్బర పరిస్థితి ఉండేది కాదని పార్టీ అభివృద్ధి కోసం అనునిత్యం ప్రజలతో కార్యకర్తలతో మమేకమై కష్టకాలంలో పార్టీని కాపాడిన నాయకులను కాదని తమ స్వార్థం కోసం పార్టీలు మారుతూ గోడమీద పిల్లిలా ఊసరవెల్లిలా ఉన్నటువంటి నాయకులకు అధిష్టానం టికెట్టు ఇస్తే అది పార్టీని నమ్ముకొన్న మాలాంటి పాత నాయకులకు అవమాన కరమని ఈసారైన అధిష్టానం స్థానికులకు ప్రాధాన్యత ఇచ్చి కాంగ్రెస్ పార్టీ టికెట్టు తనకు కేటాయించాలని లేని యెడల స్వాతంత్ర్య అభ్యర్థిగా పోటీ చేయడానికి సిద్ధమని వెంకట్ లాల్ హెచ్చరించారు.

కెసిఆర్ పథకాలే మనకు శ్రీరామరక్ష

- ప్రతి కార్యకర్త సమన్వయంతో పని చేయాలి
- గడపగడపకు బీఆర్ఎస్ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఐలయ్య

పెద్దవంగర, అక్టోబర్ 31, (మనం న్యూస్): రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే అందరికీ శ్రీరామరక్ష అని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఈదురు ఐలయ్య అన్నారు. మంగళవారం మండలంలోని అవుతాపురం గ్రామంలో స్థానిక సర్పంచ్ సరిదండి మంజులతో కలిసి గడపగడపకు తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేసి దయాకరావును గెలిపించాలని, కేసీఆర్ ప్రభుత్వం వస్తేనే ప్రజలందరూ బాగుపడతారని అన్నారు, పార్టీలో ఉన్న ప్రతి కార్యకర్త సమన్వయంతో పనిచేస్తేనే మెజారిటీ సాధ్యమవుతుందని సూచించారు, ఈ కార్యక్రమంలో పాలకుర్తి దేవస్థానం చైర్మన్ రామచంద్రయ్య శర్మ, నాయకులు కేతిరెడ్డి సోమనసింహారెడ్డి, పాకనాటి సోమా రెడ్డి, ముత్తినేని శ్రీనివాస్, జాటోత్ కమలాకర్, భానోత్ వెంకన్న శ్రీరాం సంజయ్, శ్రీరామ్ సుధీర్, సుధాకర్, రాజు, సునీల్ రెడ్డి, సుధాకర్, శ్రీనివాస్, సోమనరసయ్య, రమాదేవి, సత్తయ్య, రామ్మూర్తి, బిక్షపతి, అనుదీప్ తదితరులు పాల్గొన్నారు.

'రన్ ఫర్ యూనిటీ' కార్యక్రమంలో పాల్గొన్న ఎస్ఐ

పెద్దవంగర, అక్టోబర్ 31, (మనం న్యూస్): 'రాష్ట్రీయ ఏక్తా దివస్' సందర్భంగా పెద్దవంగర మండల కేంద్రంలో స్థానిక ఎస్ఐ పిల్లల రాజు ఆధ్వర్యంలో 'రన్ ఫర్ యూనిటీ' కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రాజు ప్రతిజ్ఞ చేయించారు, ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, పత్రికా విలేకరులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, యువతీ యువకులు, పాల్గొన్నారు.

యువతే కీలకం.. సింహభాగం యువకులే

- యువత లేని సామ్రాజ్యం ఏర్పాటు కష్టం
- యువత మేలుకో.. నీకై నువ్వు ప్రశ్నించుకో
- యువ తెలంగాణ సామ్రాజ్యాన్ని నిర్మిద్దాం
- నవతెలంగాణ నిర్మాతలుగా మిగులుదాం

పెద్దవంగర, అక్టోబర్ 31, (మనం న్యూస్): ప్రపంచంలో సమ సమాజ నిర్మాతలు యువకులే కాబట్టి నవ తెలంగాణ సమాజాన్ని నిర్మించడం కోసం ముఖ్య భూమిక పోషించేది యువతే. ఒక సామ్రాజ్యాన్ని ఏర్పరచడంలోనూ కూల్చడంలోనూ యువత పాత్ర ఎంతో కీలకం. పార్టీలకు బానిసవుతున్న యువత,ఇప్పుడున్న సమాజంలో యువకులదే కీలకపాత్ర అయినా యువకులను మాత్రం రాజకీయ పార్టీలు పావులుగా వాడుకొని వదిలేసే నీతిమాలిన రాజకీయాలకు నిదర్శనం అని భావించవచ్చు. ఎందుకంటే ఒక నాయకుడు వస్తుందంటే యువకులకు బీరు, బిర్యానీతో పాటు వివిధ రకాల థాయిలాలను ఇచ్చి వాడుకుంటున్నారే తప్పా, ఆ యువకునికి మేమేం చేశాము, ఎందుకు చేయలేకపోయాము అనే ఆలోచన ఆ నాయకునికి ఉండదని యువత గ్రహించాలి, ఎన్నికలు అనగానే యువకులను తమ వైపు మళ్ళించుకోవడం కోసం ఉద్యోగాలు కల్పిస్తాము, లోన్లు ఇస్తాము, మరెన్నో చేస్తామని చెప్పి గద్దెనెక్కిన తర్వాత ఆ చెప్పిన మాటలు నీటి మూటలు గానే మిగిలిపోతాయనే విషయాన్ని యువత గుర్తుంచుకోవాలి. రాజకీయ నాయకులు యువతను బానిసలుగా వాడుకుని అధికారాన్ని కైవసం చేసుకున్న తర్వాత యువతను గాలికి వదిలేయడం, మరలా ఎన్నికలు వచ్చినప్పుడు నీకు అధి ఇస్తాను,ఇది ఇస్తానని మాయ మాటలు చెప్పి పచ్చ నోటు చేతులో పెట్టి, మందు సీసా ఇచ్చి బిర్యానీ ప్యాకెట్ ఇచ్చి మభ్యపెడుతున్నారే తప్ప ఇప్పటివరకు ఏ నాయకుడు యువత గురించి ఆలోచించిన దాఖలాలు లేవు. కాబట్టి యువకులారా ఒక్కసారి ఆలోచించండి మీ అమూల్యమైన ఓటును ఒక మంచి వ్యక్తికి నిర్ధారించుకొని ముందు చూపు ఉన్నటువంటి నాయకుడిని ఎంచుకొని ఆ ఒక్క ఓటు అనే ఆయుధంతో దగాకోరు ప్రభుత్వాలను కూల్చివేయడానికి సన్నద్ధం కావాలి. యువకులారా బానిసలవుతారా? లేక మీకు మీరే బాసులవుతారా? ఇప్పుడున్న రాజకీయాలు వాడు పోతే వీడు, వీడు పోతే వాడు, నేను పోతే నా కుటుంబ సభ్యులు అన్నట్టుగా రాజకీయాలు నడుస్తున్నాయే తప్ప, సమాజంలో మారుతున్న సమీకరణాలకు అనుగుణంగా యువతకు ఎలాంటి అవకాశాలు దక్కకపోవడం సిగ్గుచేటుగా భావించాలి, మీకు రాజకీయం చేయడం రాదా?, మీరు చదువుకున్నవారే కదా, ఏమీ చదువుకోని నాయకులు అధికారంతో అందలం ఎక్కుతుంటే పెద్ద పెద్ద చదువులు చదివి ఎంతో తెలివితేటలు ఉన్న యువతి యువకులు మాత్రం ఆ నాయకులకు జెండాలు మోయడంలోనూ, జై కొట్టడంలోనూ ఉన్న శ్రద్ధ, మేము ఎదగాలి, ఉద్యోగం సంపాదించాలి అనే ఆలోచన లేదు, ఈ ఆలోచన యువతకు వచ్చినప్పుడు మాత్రమే ఈ సమాజంలో మీకంటూ ఒక గుర్తింపు ఉంటుందే తప్ప, ఇలాంటి స్వార్థ రాజకీయాలు ఉన్నంతకాలం యువతను పావులు గానే రాజకీయాలలో వాడుకుంటారు, కాబట్టి దయచేసి యువతీ యువకులు ఒక్కసారి ఆలోచించండి, మీకు మీరే నిర్మాతలు కండి, మీకు మీరే ప్రశ్నించుకోండి, సమాజంలో రాజకీయాలు ఎటువైపు దారితీస్తున్నాయో తెలుసుకోవాల్సిన సమయం ఆసన్నమైంది, లేండి నిద్ర లేవండి, మేల్కొనండి,నేను ఎవరికి వేస్తున్నాను ఓటు అని ఆలోచించుకొని, దశాబ్దాల కాలం నుండి ఇప్పటివరకు ఒకే నాయకునికి అవకాశం కల్పిస్తున్నారు తప్ప యువత అవకాశం కోసం ఎదురు చూడకపోవడం సిగ్గుచేటు, పాత తరం నాయకులకు సేవ చేస్తూ బానిసలుగా మిగులుతారా? లేక మీరే భాసులవుతారా నిర్ధారించుకోండి.

బడుగు బలహీన వర్గాల సంక్షేమమే బిజెపి లక్ష్యం

తొర్రూర్, అక్టోబర్ 31, (మనం న్యూస్): బీజేపీ పాలకుర్తి నియోజకవర్గ అభ్యర్థి లేగా రాంమోహన్ రెడ్డి గెలుపు కోరుతూ ఈరోజు తొర్రూరు పట్టణంలో 7,8,9 వార్డుల్లో ఇంటింటి ప్రచారం చేయడం జరిగింది.ఈసందర్భంగా బీజేపీ అభ్యర్థి లేగా రాంమోహన్ రెడ్డి మాట్లాడుతూ బీజేపీ అధికారంలోకి వచ్చాక బీసీ ని ముఖ్యమంత్రి చేస్తామని హామీ ఇచ్చిన తరువాత రాష్ట్రంలో బీజేపీ గ్రాఫ్ అమాంతం పెరిగిపోయింది అని తెలిపారు. ప్రదాని నరేంద్ర మోడీ నాయకత్వంలో బడుగు, బలహీన వర్గాలకు మేలు జరుగుతుందని తెలిపారు.కేసిఆర్ సర్కారు బడుగు, బలహీన వర్గాలను కేవలం ఓటు బ్యాంకు గా మాత్రమే ఉపయోగించుకున్నదని,వారి అభ్యున్నతికి ఏమాత్రం పనిచేయలేదని తెలిపారు.పాలకుర్తి నియోజకవర్గంలో ఎర్రబెల్లి దయాకర్ రావు చేసిన అభివృద్ధి శూన్యం అని తెలిపారు. తొర్రూరులో వంద పడుకల ఆసుపత్రి హామీ, రిజిస్ట్రేషన్ కార్యాలయం వంటి హామీలు నీటి మూటలు అయ్యాయని తెలిపారు.పాలకుర్తి ప్రజలు విచక్షణ కలిగిన ప్రజలని, నిరంకుశ పాలనకు చరమగీతం పాడాలని పిలుపునిచ్చారు. బీజేపి తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బిజెపి పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్, జిల్లా కార్యదర్శి పరుపాటి రాం మోహన్ రెడ్డి, సుంకరనేని కోటేశ్వర్, మంగళపల్లి యాకయ్య,బొమ్మనబోయిన కుమార్, పైండ్ల రాజేష్, శేఖర్, జలగం రవి, విజయ్ కుమార్, కాగు నవీన్, గంధం రాజు, చలపతి, నూకల నవీన్, జగదీష్, సంతోష్, శివ, తదితరులు పాల్గొన్నారు.

కన్నుల పండువగా తెప్పోత్సవం

- తెప్పోత్సవాన్ని వీక్షించిన వందలాది భక్త జనం

గార్ల, అక్టోబర్ 31, (మనం న్యూస్): గార్ల మండల పరిధిలోని మర్రిగూడెం గ్రామంలో ప్రతిఏట జరిగే శ్రీ వేట వేంకటేశ్వరస్వామి స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా మహత్తర ఘట్టమైన తెప్పోత్సవం మంగళవారం వందలాది భక్త జనం వీక్షిస్తుండగా అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా జరిగింది.శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వేట వేంకటేశ్వరస్వామి స్వామి విగ్రహాలను అత్యంత సుందరంగ అలంకరించిన ప్రత్యేక పడవలో కూర్చుండబెట్టి వందలాది భక్త జనం భక్తి పార్వశంతో గోవింద గోవింద నామస్మరణ నడుమ తెప్పోత్సవం కోట వంశస్తులు అర్చకులు ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు. అనంతరం తెప్పోత్సవాన్ని తిలకించడానికి వచ్చిన భక్త జనానికి గార్ల మండల ఆర్యవైశ్య సంఘం పెద్దలు పుల్లఖండం రమేష్ బాబు ఆద్వర్యంలో లడ్డు పులిహోర ప్రసాదాలను అందించారు.ఈ సందర్భంగా తెప్పోత్సవంలో ఎలాంటి అవాంతర ఘటనలు చోటుచేసుకోకుండ గార్ల ఎస్ఐ బానోత్ వెంకన్న ఆద్వర్యంలో పకడ్బందీగా బందోబస్తు ఏర్పాటు చేశారు. అనంతరం ఖమ్మం నుంచి వచ్చిన విద్యార్థుల భరతనాట్య ప్రదర్శన భక్తులను ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారిగా నందనం కవిత, ఆలయ కమిటీ చైర్మన్ అమర్చంద్ ,ఆలయ కమిటీ వైస్ చైర్మన్ బూడిద రాణి, ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి మాలోతు రమేష్, ఎంపీపీ శివాజీ చౌహాన్, జడ్పిటిసి జాటోత్ ఝాన్సీ లక్ష్మీబాయి, మర్రిగూడెం సర్పంచ్ భూక్యా బుజ్జి, గార్ల సర్పంచ్ అజ్మీరా బన్సీలాల్, రిటైర్డ్ ఐఆర్‌టిఎస్ అధికారి భూక్య కస్నానాయక్ ,పుల్ల ఖండం రమేష్ బాబు, శ్రీనివాస్ గుప్తా, కనక శేఖరం, మళ్లీ బాబు , టీటీడీ ధర్మ ప్రచార కమిటీ సభ్యులు రాములు నాయక్, జితేందర్ అగర్వాల్,కోట వంశస్తులు కోట వీరభద్రం, కోట శ్రీనివాస్, కోట సంపత్ పుర ప్రముఖులు భక్తులు పాల్గొన్నారు.

ఓటర్లందరూ ఓటర్ హెల్ప్ లైన్ యాప్‌ను వినియోగించుకోవాలి

మహబూబాబాద్, అక్టోబర్ 31, (మనం ప్రతినిధి): ఓటు హక్కును స్వయంగా పరిశీలించుకునేందుకు ఓటర్లందరూ ఓటర్ హెల్ప్ లైన్ యాప్‌ను వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ శశాంక విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఫాతిమా స్కూల్లో ఎన్నికల పోలింగ్ తరగతుల శిక్షణ కార్యక్రమాన్ని పురస్కరించుకొని విచ్చేసిన సందర్భంగా అదనపు కలెక్టర్ డేవిడ్ తో కలిసి కలెక్టర్ మాట్లాడుతూ ఓటర్లు తమ ఓటు హక్కు ఉన్నది లేనిది ఓటర్ హెల్ప్ లైన్ యాప్‌ను డౌన్లోడ్ చేసుకొని అందులో పరిశీలించుకోవచ్చునని లేని యెడల తక్షణం సంబంధిత బిఎల్ఓకు దరఖాస్తు అందజేయాలన్నారు.ఓటు హక్కు నిర్ధారణ అత్యంత అవసరమని అపోహలకు తావు ఉండదన్నారు భారత ఎన్నికల కమిషన్ ప్రత్యేకంగా ఓటర్ల కోసం ఈ యాప్‌ను రూపొందించడం జరిగిందని దీనిపై విస్తృత ప్రచారం అవసరమన్నారు.ఓటర్లు కూడా ఓటు హక్కు బాధ్యతగా గుర్తించి తమ పరిసరాల్లోని నిరక్షరాస్యుల వారికి కూడా ఓటు హక్కు నిర్ధారణ చేసి బాసటగా నిలవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్నికల నోడల్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలు

ఖమ్మం, అక్టోబర్ 31, (మనం న్యూస్): గూడూరు మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో మండల పార్టీ అధ్యక్షులు నూనావత్ రమేష్ నాయక్ అధ్యక్షతన ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి, పూలతో నివాళులు అర్పించారు. ఆమె చేసిన త్యాగాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా గూడూరు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కత్తి స్వామి, రాష్ట్ర మైనారిటీ సెల్ నాయకులు యాకూబ్ పాషా, మండల ప్రధాన కార్యదర్శి బీరం శ్రీపాల్ రెడ్డి, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు చంటి స్వామి, మండల నాయకులు కన్నెబోయిన వెంకన్న, బుర్ర జోగులు, ఎల మందల శ్రీను, రాసమల్ల రాములు, రసూల్, సూర గంగయ్య, భూక్య సుందర్, సుక్య నాయక్, మైనారిటీ సెల్ మండల అధ్యక్షుడు సయ్యద్ పాషా, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు తండ యాకాంబ్రం, గూడూరు వార్డు సభ్యులు గోపాగాని యాదగిరి, భద్రాసింగ్, ఎన్ఎస్యుఐ మండల అధ్యక్షుడు కిషన్, మండల యువజన కాంగ్రెస్ నాయకులు సపట్ల రాము, నాంచారి వినయ్, బాణోత్ హరి నాయక్, వల్లేపు నాగరాజు మరియు మండల నాయకులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఎస్ఎస్ జాతీయ సమైక్యత ప్రతిజ్ఞ

తొర్రూరు, అక్టోబర్ 31, (మనం న్యూస్): వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా ఈరోజు ప్రభుత్వ జూనియర్ కళాశాల తొర్రూర్ ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో జాతీయ సమైక్యత ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ రెబ్బ శ్రీనివాస రావు మాట్లాడుతూ భారత దేశపు ఉక్కుమనిషిగా పేరుగాంచిన సర్దార్ వల్లభాయ్ పటేల్ జావేరి భాయ్, లడ్ భాయ్ దంపతులకు 1875 అక్టోబర్ 31న గుజరాత్‌లోని నాడియార్‌లో జన్మించారు. ప్రముఖ స్వాతంత్ర యోధుడుగానే కాకుండా స్వతంత్రానంతరం సంస్థానాలు భారతదేశంలో విలీనం కావటానికి గట్టి కృషి చేసి సఫలుడై ప్రముఖుడిగా పేరు పొందారు. యువత మరియు విద్యార్థిని విద్యార్థులు దేశ ఐక్యమత్యం, సమగ్రత, భద్రతను కాపాడటానికి స్వయంగా అంకితభావంతో ఉండి సర్దార్ వల్లభాయ్ పటేల్ యొక్క దార్శనీకత చర్యల వల్ల లభ్యమైన, మన దేశ ఏకీకరణ స్ఫూర్తిని అందిపుచ్చుకొని నడవాలని అన్నారు. పటేల్ జయంతిని పురస్కరించుకొని విద్యార్థిని, విద్యార్థులకు జాతీయ సమైక్యత పట్ల అవగాహన కల్పించడం జరిగింది, క్విజ్ కాంపిటీషన్ ,పోస్టర్ మేకింగ్, స్పీచ్ కాంపిటీషన్, నిర్వహించి విద్యార్థులకు దేశభక్తిని పెంపొందించుటకు ఆవాగాహన చర్యలను వివరించటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ నారాయణ, అధ్యాపకుల రమేష్ కుమారస్వామి, సువర్ణ, అన్నపూర్ణ, నర్సయ్య, ఉప్పలయ్య చారి, శివ మల్లయ్య అనిత, రాజేష్, అలీ మరియు యన్ యస్ యస్ యూనిట్ వాలంటీర్స్ పాల్గొన్నారు

టీక్యా తండా నుండి భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరిక

- కండువా కప్పి ఆహ్వానించిన యశస్విని రెడి
- ప్రతి కార్యకర్త శక్తివంచన లేకుండా పనిచేయాలని పిలుపు

పెద్దవంగర, అక్టోబర్ 31, (మనం న్యూస్): పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరుతున్నారని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అనుమాండ్ల యశస్విని రెడ్డి అన్నారు, మంగళవారం పెద్దవంగర మండలంలోని మోత్య తండా గ్రామపంచాయతీ పరిధిలోని టీక్యా తండాకు చెందిన యువతీ యువకులు పెద్ద ఎత్తున 25 కుటుంబాలు యశస్విని రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు, ఈ సందర్భంగా యశస్విని రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్క కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని, నేను సేవ చేయడానికే వచ్చానే తప్ప మరొకటి లేదని, ఒక్క సారి అవకాశం కల్పించాలని కోరారు, ఉత్సాహంగా కాంగ్రెస్ పార్టీలో చేరే విధానాన్ని చూస్తే గెలుపు ఖాయమైందని సంతోషాన్ని వ్యక్తం చేశారు, ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రతి ఒక్క కార్యకర్త గడపగడపకు వెళ్లి ఆరు గ్యారెంటీల గురించి వివరించాల్సిన బాధ్యత ఉన్నదని అన్నారు, ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముద్దసాని సురేష్, పార్టీ ఉపాధ్యక్షులు రంగు మురళి, జిల్లా కాంగ్రెస్ పార్టీ సంయుక్త కార్యదర్శి ముత్యాల పూర్ణచందర్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అనపురం శ్రీనివాస్, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు సీతారాం నాయక్, పట్టణ యువత అధ్యక్షులు అనపురం వినోద్, నాయకులు వేణు, పాండు, సత్తిరెడ్డి, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి సత్యవతి రాథోడ్‌కు జన్మదిన శుభాకాంక్షలు

కురవి, అక్టోబర్ 31, (మనం న్యూస్): రాష్ట్ర గిరిజన శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతిరాథోడ్ కు మహబూబాబాద్ ఎంపీ మాలోత్ కవితతో కలిసి బిఆర్ఎస్ యూత్ రాష్ట్ర నాయకులు గుగులోతు రవినాయక్, కురవి ఆలయ మాజీ ఛైర్మన్ బాదావత్ రాజునాయక్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తూరు సి స సర్పంచ్ యానాల గంగాధర్ రెడ్డి, బిఆర్ఎస్ ఎస్‌టి సెల్ కురవి మండల అధ్యక్షుడు బాణోత్ రామునాయక్, బిఆర్ఎస్ కురవి మండల నాయకులు ఇరుగు వెంకన్న,జర్నలిస్ట్ నద్దనూరి మహేష్, బిఆర్ఎస్ యూత్ కురవి మండల నాయకులు బాణోత్ గణేష్ తదితరులు.

ఓటు ప్రజాస్వామ్యానికి పునాది

- జిల్లా ఎన్నికల అధికారి విపి గౌతమ్

ఖమ్మం, అక్టోబర్ 31, (మనం బ్యూరో): ఓటు ప్రజాస్వామ్యానికి పునాది అని, ఓటు అనే రెండక్షరాల పదం దేశ చరిత్రనే మార్చేస్తుందని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్అన్నారు. స్వీప్ కార్యక్రమంలో భాగంగా ఓటు హక్కు తప్పక వినియోగిం చుకొనేలా అవగాహనకు మంగళవారం నూతన కలెక్టరేట్‌లో వినూత్నంగా ప్రభుత్వ సిబ్బందికి నవంబర్ 30న ఓటు వేయాలని ప్రత్యేకంగా రూపొందించిన బ్యాడ్జీలు, ప్రభుత్వ వాహనాలకు స్టిక్కర్లు కలెక్టర్ స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాలతో పోల్చితే, పట్టణ ప్రాంతంలో పోలింగ్ శాతం తక్కువగా ఉంటుందని, 70 శాతం పోలింగ్ పట్టణంలో జరిగిందని, పోలింగ్ శాతం పట్టణ ప్రాంతాల్లో పెంచాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు ఎక్కువగా పట్టణ ప్రాంతాల్లో వున్నారు కావున వారికి పోలింగ్ తేదీతో ఓటు వేయాలని స్ఫూర్తి కలిగేలా వుంటుందని, దానిని చూసి ప్రజాల్లోనూ చైతన్యం వస్తుందనే ఆలోచనతో బ్యాడ్జీలు, స్టిక్కర్లు తయారుచేయించి, ఉద్యోగులందరికి పంపిణీ చేసినట్లు తెలిపారు. ఉద్యోగులు అందరూ పోలింగ్ తేదీ నవంబర్ 30 వరకు ఇట్టి బ్యాడ్జీలు ధరించాలని, తమ వాహనాలపై స్టిక్కర్లు ప్రదర్శించాలని అన్నారు. ద్విచక్రవాహనాలకు స్టిక్కర్లు అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. రాజ్యాంగం ఆర్టికల్ 326 ద్వారా కుల, మత, ప్రాంత, లింగ, జాతి, భాష అనే బేధం లేకుండా దేశంలో నివసించే 18 సంవత్సరాలు నిండిన పౌరులందరికి ఓటు హక్కు కల్పించారన్నారు. ప్రతి ఒక్కరు తమ ఓటును ప్రలోభాలకు గురికాకుండా నిర్భయంగా వినియోగించుకోవాలన్నారు. ప్రజాస్వామ్య బలోపేతం ప్రతి ఒక్కరి బాధ్యత అని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల, జిల్లా స్వీప్ నోడల్ అధికారి శ్రీరామ్, సిపిఓ ఏ. శ్రీనివాస్, జిల్లా కోశాధికారి వి. సత్యనారాయణ, జిల్లా అధికారులు, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

బిఆర్ఎస్‌తోనే మధిర అభివృద్ధి

- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి లింగాల కమల్ రాజు

మధిర, అక్టోబర్ 31, (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్ర అవతరణ తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ అమలు చేసిన అభివృద్ధి కార్యక్రమాలకు, సంక్షేమ పథకాలకు ప్రజలందరూ మద్దతుగా నిలవాలని బీఆర్ఎస్ పార్టీ మధిర అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థి లింగాల కమల్ రాజు కోరారు.మంగళవారం ఉదయం మధిర పట్టణంలోని వైరా రోడ్డు నందు బీఆర్ఎస్ పట్టణ ప్రజాప్రతినిధులతో కలిసి ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కారు గుర్తుపై ఓటేసి తనను గెలిపించాలని ఓటును అభ్యర్థించారు. అలానే బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే మధిర పట్టణ అభివృద్ధి సాధ్యమైందని, 100 పడకల ఆసుపత్రి, మినీ ట్యాంక్ బండ్, ఇంటిగ్రేటెడ్ మార్కెట్, పార్కుల నిర్మాణం సహా కోట్లాది రూపాయల అభివృద్ధిని మధిరకు అందించిన ఘనత కేసిఆర్ దే అన్నారు. నవంబర్ 30వ తేదీన జరిగే ఎన్నికల పోలింగ్ లో ఓటేసి ఆశీర్వదించాలని తద్వారా మీ అందరికీ అండగా నిలబడి ప్రజలందరి సహకారంతో మధిరను మరింత అభివృద్ధి చేసుకుందామన్నారు. రూ. 30 కోట్ల రూపాయలతో మధిర పట్టణంలో పలు అభివృద్ధి పనులుకొనసాగుతున్నాయన్నారు.మళ్లీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చే బీఆర్ఎస్ ప్రభుత్వంలో మధిర ప్రజల భాగస్వామ్యం ఉండాలన్నారు.ఈ ప్రచార కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రీ ఉషోదయ విద్యాలయ పూర్వ విద్యార్థుల ఔదార్యం

- మానసిక వికాస కేంద్రానికి చేయూత

నేలకొండపల్లి, అక్టోబర్ 31(మనం న్యూస్): మంగళవారం జాతీయ సమైక్యత దినోత్సవం పురస్కరించుకొని నేలకొండపల్లి మండల కేంద్రంలోని శ్రీ ఉషోదయ రెసిడెన్షియల్ విద్యాలయం పూర్వ విద్యార్థులు తమ ఔదార్యం ప్రదర్శించారు. 1990- 91 విద్యా సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థులు మంగళవారం ఖమ్మంలోని మానసిక వికలాంగుల కేంద్రాన్ని సందర్శించారు. అట్టి కేంద్రంలో నిర్వాహకులు దివ్యాంగ విద్యార్థులకు చేస్తున్న సేవలను, విద్యా బోధన, వారిలో మానసిక నైపుణ్యాలను మెరుగుపరిచేందుకు చేస్తున్న కార్యక్రమాలను చూసి చలించిపోయారు. పాఠశాలలో నిర్వాహకులు, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. గత అనేక ఏళ్లుగా మానసిక విద్యార్థులకు సేవలు చేస్తున్న ప్రభుత్వం గుర్తించకపోవడంతో పాటు ఎటువంటి నిధులను మంజూరి చేయడం లేదని నిర్వాహకులు తమ ఆవేదన వ్యక్తం చేసినట్లు తెలిపారు. దాతలు అందించిన సహాయ సహకారాలతోనే మానసిక వికాస కేంద్రాన్ని అనేక సమస్యల నడుమ కొనసాగిస్తున్నట్లు తెలిపారన్నారు. మానసిక వికాస కేంద్రంలో విద్యార్థులు పడుతున్న ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమస్యలపై నిర్వాహకుల చెప్పిన మాటలు విన్న పూర్వ విద్యార్థులు మానసిక వికాస కేంద్రం పేరుతో విద్యార్థులకు చేస్తున్న సేవలు వెలకట్టలేనిదిగా భావించి తమ సంఘం తరపున కొంత ఆర్థిక సహాయాన్ని అందించేందుకు సిద్ధమయ్యారు. అందులో భాగంగా అందరిని సంప్రదించి పదివేల రూపాయల నగదును పోగేసి మానసిక వికాస కేంద్రం నిర్వాహకులకు విద్యార్థుల భోజన ఖర్చుల నిమిత్తం అందజేశారు ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఉసిరికాయల శ్రీను, రమేష్, సత్యనారాయణరెడ్డి, లింగస్వామి, చల్లగుండ రమేష్, మీరా తదితరులు పాల్గొన్నారు.

15 ఏళ్లూ జనంలోనే ఉన్నా.. ప్రతి ఇంటికీ సంక్షేమం అందించా

- విద్యారంగ వ్యాప్తికి ప్రత్యేక కృషి
- పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణానికి భూ సేకరణ
- పని చేసే ప్రభుత్వాన్ని, అందుబాటులో ఉండే ఎంఎల్ఏను గెలిపించండి
- సత్తుపల్లి ఎంఎల్ఏ సండ్ర వెంకటవీరయ్య

ఖమ్మం, అక్టోబర్ 31, (మనం బ్యూరో): మూడు సార్లు గెలిచిన నేను ఈ 15 ఏళ్లలో నిత్యం ప్రజల్లోనే ఉన్నానని, ప్రతి ఇంటికీ సంక్షేమం అందించానని సత్తుపల్లి ఎంఎల్ఏ వెంకటవీరయ్య పేర్కొన్నారు. నియోజకవర్గంలో విద్యారంగ వ్యాప్తికి ప్రత్యేక కృషి చేసినట్లు తెలిపారు. పూర్తి వ్యవసాయాధారిత ప్రాంతమైన ఈ నియోజకవర్గంలో పామాయిల్ రైతుల కోసం ఫామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణానికి భూసేకరణ చేసినట్లు తెలిపారు. నాలుగో సారీ తనను గెలిపిస్తే నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి పాటుపడతానని తెలిపారు. బుధవారం సిఎం కేసీఆర్ సత్తుపల్లి నియోజకవర్గం కల్లూరు మండల కేంద్రంలో జరుగనున్న ప్రజాఆశీర్వాద సభలో పాల్గొనేందుకు రానున్న నేపథ్యంలో సభా వేదిక ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మనం దినపత్రికకు ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు.

మనం : సత్తుపల్లిలోని గత 15 సంవత్సరాలుగా జరిగిన అభివృద్ధి ఏమిటి?

సండ్ర : సత్తుపల్లిలో 100 పడకల ఆసుపత్రి, కల్లూరులో, పెనుబల్లిలో 50 పడకల ఆసుపత్రి నిర్మాణం, 22 పల్లె దవాఖానాలు, నూతనంగా సబ్ సెంటర్ల నిర్మాణం చేపట్టాం. పీహెచ్సీల ఆధునీకరణ చేశాం. మన ఊరు మనబడి ద్వారా సుమారు 50 పాఠశాలలో ఆధునీకరణ పనులు చేశాం. సత్తుపల్లిలో నూతన స్టేడియం నిర్మాణం, అంబేద్కర్ ఆడిటోరియం నిర్మాణం, రెండు కోట్ల రూపాయలతో షాది ఖానా, క్రిస్టియన్ భవన్, చాకలి ఐలమ్మ భవనం, ఇతర వర్గాల భవనాలైనటువంటి గౌడ భవనం, పద్మశాలీల భవనం, యాదవ భవనం, సత్తుపల్లిలో టూరిజం స్పాట్‌గా అర్బన్ పార్క్ నిర్మాణం చేశాం. కల్లూరులో మినీస్టేడియం, తల్లాడ మండల పరిధిలోని అన్ని గ్రామాలకు రహదారుల అభివృద్ధి నియోజకవర్గం పరిధిలోని 1000 కోట్ల రూపాయలతో అనేక రకాల అభివృద్ధి పనులు చేసాము. సత్తుపల్లి నియోజకవర్గంలో 80 శాతం సిసి రోడ్ల నిర్మాణం చేపట్టాం. నియోజకవర్గంలో ఉన్న పోడు రైతులకు ఏ విధమైన న్యాయం చేశారు. సత్తుపల్లి నియోజకవర్గంలో ఉన్న పోడు రైతులకు దాదాపు అందరికీ పోడు భూములకు పట్టాలిచ్చాము. రైతుబంధు కూడా తీసుకుంటున్నారు. ఫారెస్ట్ అధికారులతో ఎటువంటి ఇబ్బంది లేకుండా రైతులందరి నీ సమన్వయ పరిచి వారి మీద పెట్టిన అక్రమ కేసులను తీసి వేసే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది.

మనం : విద్యా రంగం అభివృద్ధికి ప్రధానంగా ఏయే చర్యలు తీసుకున్నారు?

సండ్ర : విద్యారం గపరంగా ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులపై దృష్టి పెట్టడం జరిగింది. మన ఊరు మన బడి కింద పాఠశాలను అభివృద్ధి చేశాము. రాజ్యసభ సభ్యులు బండి పార్థసారథి రెడ్డి సహ కారంతో వారి అమ్మగారి పేరుతో కందుకూరులో జూనియర్ కళాశాల నిర్మాణం చేపట్టడం జరుగుతోంది. నిరుద్యోగ యువత కోసం లైబ్రరీ నిర్మాణం చేస్తున్నాము. కల్లూరులో ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన భవనం ఏర్పాటు చేయడం జరిగింది.

మనం : కరువు మండలమైన వేంసూరులో మీరు చేసిన అభివృద్ధి?

సండ్ర : ఎన్టీఆర్ బేతుపల్లి కాలువను రీ మోడివేషన్ చేయించి 56 చెరువులను నింపే విధంగా ఏర్పాటు చేశాము. భూగర్భ జలాలు పెంచి పూర్తిస్థాయిలో వ్యవసాయ ఆధారిత పంటల ప్రాంతంగా అభివృద్ధి చేయడం జరిగింది.

మనం : వ్యవసాయ ప్రాంతమైన సత్తుపల్లిలో వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు ఏమైనా నెలకొల్పారా?

సండ్ర : వేంసూరు మండలం, కల్లూరు గూడెం గ్రామ పరిధిలో పామాయిల్ రైతులకు అనుకూలంగా పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణం కోసం స్థల సేకరణ చేశాం.

మనం : సాగర్ జలాలపై ఆధారపడకుండా సాగునీటి వనరుల కల్పనకు శాశ్వత పరిష్కారం ఏమైనా చేశా?

సండ్ర : రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో గోదావరి జలాలను కృష్ణా జలాలతో అనుసంధానం చేసి కాలువల ద్వారా వ్యవసాయానికి నీరు అందించే దిశగా చర్యలు తీసుకుంటున్నాము. సీతారామ ప్రాజెక్టు పూర్తయితే సాగర్ నీటిపై ఆధారపడాల్సిన అవసరం ఉండదు. నియోజకవర్గంలో చెరువులు ఎక్కువగా ఉన్నాయి. వాటిని సీతారామ నీటితో నింపితే రెండు పంటలు పండుతాయి. ప్రాజెక్టు పనులు చివరి దశలో ఉన్నాయి.

మనం : కల్లూరు, తల్లాడ మండల కేంద్రాలను మున్సిపాలిటీలుగా చేసే ఆలోచన ఉందా..?

సండ్ర : కల్లూరు పంచాయతీని మున్సిపాలిటీగా చేయడానికి అవకాశాలు ఉన్నాయి. తల్లాడ ప్రజలు మునిసిపాలిటీ కావాలని కోరుకోవడం లేదు. రెండు చోట్ల కూడా ప్రజాభిప్రాయం మేరకు మున్సిపాలిటీగా ఏర్పాటు చేయడం జరుగుతుంది.

మనం : సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలకు మీరు ఇచ్చే సందేశం?

సండ్ర : పని చేసే ప్రభుత్వాన్ని గెలిపించండి అందుబాటులో ఉండే ఎమ్మెల్యేని గెలిపించండి. తద్వారా అభివృద్ధి చేసేందుకు సహకరించాలని కోరుతున్నాను. ఈ 15 ఏళ్లూనూ జనంలోనే ఉన్నాను. ఎవ్వరిపైనే అక్రమ కేసులు బనాయించలేదు. ప్రశాంత వాతావరణం నెలకొల్పాను. అందుకే ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని కోరుతున్నాను.

స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

- జిల్లా ఎన్నికల అధికారి విపి గౌతమ్

ఖమ్మం, అక్టోబర్ 31, (మనం బ్యూరో): స్వేచ్ఛగా, న్యాయబద్ధంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. స్వీప్ కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ మంగళవారం నాడు ప్రభుత్వ వైద్య కళాశాలలో వైద్య విద్యార్థులకు ఓటుహక్కుపై చైతన్యం కల్గించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఓటు అనేది భారత రాజ్యాంగం కల్పించిన హక్కని అన్నారు. ఓటు విలువైన ఆయుధమని, విలువైన ఓటును ప్రలోభాలకు గురై అమ్ముకోవద్దని, ఈ దిశగా చర్చ జరగాలని, కుటుంబీకులు, గ్రామస్థుల్లో అవగాహన కల్పించి, చైతన్యం తెచ్చే బాధ్యత యువతపై ఉందని అన్నారు. ప్రజల చేత, ప్రజల కొరకు పనిచేసే ప్రజా ప్రభుత్వమే ప్రజాస్వామ్యమని ఆయన తెలిపారు. ఓటు హక్కు విషయంలో దేశంలోని ప్రతి ఒక్కరు సమానమని, అందరికి ఒకే ఓటు ఉంటుందని, అందరికి సమాన స్వేచ్ఛ, హక్కులు రాజ్యాంగం ప్రకారం వుంటాయని ఆయన అన్నారు. ఓటరు జాబితాలో ఓటు ఉందా లేదా ఓటర్ హెల్ప్ లైన్ యాప్ ద్వారా తెలుసుకోవాలని, ఓటు ఏ పోలింగ్ కేంద్రం, ఏ ప్రాంతంలోవుందో తెలుసుకోవాలని, తమదే కాక, తమ సంబంధికుల ఓట్ల విషయమై విచారణ చేయాలన్నారు. ఓటర్ జాబితాలో పేరు ఉండి, ఎపిక్ కార్డు రానివారు, వారి గుర్తింపు ధ్రువీకరణ చూపి ఓటు వేయవచ్చన్నారు. ఎన్నికల్లో ధన, ప్రలోభాల ప్రభావం లేకుండా, స్వేచ్ఛ, న్యాయబద్ధ ఎన్నికల నిర్వహణలో యువత పాలుపంచుకోవాలన్నారు. ఎన్నికల్లో ధన, ప్రలోభాలు ఏవైనా దృష్టికి వస్తే సి విజిల్ యాప్ ద్వారా అధికారుల దృష్టికి తేవాలన్నారు. సి విజిల్ యాప్ ద్వారా చేసే ఫిర్యాదులో ఫిర్యాదుదారు ఫోన్ నెంబర్, వివరాలు లేకుండా ఫిర్యాదు చేయవచ్చన్నారు. ఫిర్యాదుకు 20 నిమిషాల్లో అధికారులు చేరుకొని చర్యలు తీసుకుంటారని, 100 నిమిషాల్లో చర్యలు చేపట్టకపోతే, ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేరుకుంటుందని, సి విజిల్ యాప్ ద్వారా వచ్చిన ప్రతి ఫిర్యాదుకు అధికారులు జవాబుదారీతనం వహిస్తారని ఆయన అన్నారు. యువత ఓటు తప్పనిసరిగా వేయాలని, ఓటు వేసే సామాజిక బాధ్యతను ఎప్పటికి మరువకూడదని కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా ఓటరు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో స్వీప్ జిల్లా నోడల్ అధికారి కె. శ్రీరామ్, ప్రభుత్వ వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపాళ్లు డా. సరిత, డా. సదానందం, మెడికల్ సూపరింటెండెంట్ డా. బి. కిరణ్ కుమార్, డిప్యూటీ మెడికల్ సూపరింటెండెంట్ డా. ఎల్. కిరణ్ కుమార్, వైద్యాధికారులు, పాల్గొన్నారు.

సొసైటీలో యధా స్థానం కల్పించకపోతే ఎన్నికలు బహిష్కరణ

- దళారుల అండతో సొసైటీ నుంచి తొలగించారు
- అధికారులు చొరవ తీసుకుని సమస్యను పరిష్కరించాలి
- తహసిల్దార్‌కు మత్స్యకారుల వినతి

కారేపల్లి, అక్టోబర్ 31, (మనంన్యూస్): చెరువునే నమ్ముకుని జీవనం సాగిస్తున్న తమను అన్యాయంగా కొంతమంది దళారులు సొసైటీ నుంచి తొలగించారని, తిరిగి యధాస్థానంలో తమను నియమించాలని కోరుతూ మంగళవారం గేటు కారేపల్లి, రామకృష్ణాపురం మత్స్యకారులు మండల తహసీల్దార్ వంకాయల సురేష్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం సొసైటీ సభ్యులు పిట్టల సత్యనారాయణ మాట్లాడుతూ గేటు కారేపల్లి, రామకృష్ణాపురం గ్రామానికి చెందిన మత్స్యకారులు సుమారు 200 ఎకరాల విస్తీర్ణం కలిగిన గేటుకారేపల్లి పెద్ద చెరువు, పలు కుంటలలో 86 మంది ఏళ్ళ తరబడి సొసైటీ సభ్యులుగా కొనసాగుతున్నామన్నారు. సుమారు గత ఐదేళ్ల క్రితం వరకు కొనసాగిన తమను కొంతమంది దళారులు ప్రవేశించి అర్ధాంతరంగా సొసైటీ సభ్యులుగా తొలగించి అర్హత లేని వారిని సొసైటీలో సభ్యులను చేశారన్నారు. మత్స్యకారుల జీవనాధారం చెరువులే అని అటువంటి వాటిలో దళారుల ప్రమేయంతో మత్స్యకారుల జీవనాధారం కోల్పోతున్నారన్నారు. ఇప్పటికీ అనేకసార్లు అధికారులకు మొరపెట్టుకున్నామని అయినా స్పందించలేదన్నారు. ప్రస్తుతం తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేశామని తమ సమస్య పరిష్కారం కాకపోతే రాబోయే ఎన్నికలను బహిష్కరిస్తామన్నారు. అకారణంగా తమను సొసైటీ సభ్యులుగా తొలగించిన వారిపై చర్యలు తీసుకొని తక్షణమే తమను సొసైటీ సభ్యులుగా నియమించే వరకు ఊరుకునేది లేదని, స్థానిక ప్రజాప్రతినిదులు అధికారులు అందరూ స్పందించి తమను సొసైటీ సభ్యులుగా నియామకం చేపట్టాలని కోరారు. కాగా కారేపల్లి, పేరుపల్లి మత్స్యకారులు ఈ సమస్యకు మద్దతిస్తున్నామని, సమస్య పరిష్కారం అయ్యేవరకు అండగా ఉంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్యకారులు ఆడప వీరయ్య, రెడ్డబోయిన పెద్ద వెంకన్న, పిట్టల వెంకటేశ్వర్లు, రెడ్డి బోయిన చిన్న వెంకన్న, రామకోటి, తురక నారాయణ, గణపరపు లక్ష్మీనారాయణ, పేర్ని వెంకటేశ్వర్లు, కారేపల్లి, పేరుపల్లి సొసైటీ అధ్యక్షులు తురక సాంబయ్య, బుడిగ సత్యనారాయణ, రెడ్డి బోయిన కొండయ్య తురక రవి, దడిదల జనార్ధన్, తురక కోటి, తదితరులు పాల్గొన్నారు.

నేడు సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ

- ఏర్పాట్లు పూర్తి : ఎమ్మెల్యే సండ్ర

కల్లూరు టౌన్, అక్టోబర్ 31, (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బుధవారం ఖమ్మం జిల్లా సత్తుపల్లి నియోజకవర్గం, కల్లూరు మండల కేంద్రంలో జరగనున్న ప్రజా ఆశీర్వాద సభకు హాజరుకానున్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి తాజా ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, రాజ్య సభ సభ్యులు బండి పార్థ సారధి రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధుతో కల్సి పరిశీలించారు. నవంబర్ 1న బుధవారం జరగనున్న ప్రజా ఆశీర్వాద సభ ఏర్పాట్లు పూర్తయ్యాయని, దాదాపు డెబ్బై వేల మంది ఈ సభకు హాజరు కానున్నట్లు సండ్ర వెంకటవీరయ్య తెలిపారు. తెలంగాణ ఉద్యమ గాయని మధు ప్రియ చేసాంస్కృతిక కార్యక్రమాలు ఉన్నాయని తెలిపారు. ఈ సభకు నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని గ్రామాల నుండి ప్రజలు స్వచ్ఛందంగా తరలిరానున్నారని అన్నారు. ఈ సభ పూర్తి స్థాయిలో విజయవంతం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ పీ బీరవల్లి రఘు, జడ్పిటిసి కట్టా అజయ్ కుమార్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పాలెపు రామారావు, రై.స. స. మండల కన్వీనర్ డా, లక్కినేని రఘు, డిసిసిబి డైరెక్టర్ బోబోలు లక్ష్మణ రావు,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాటంనేని వేంకటేశ్వర రావు, సొసైటీ చైర్మన్ కీసర వేంకటేశ్వర రెడ్డి, జెడ్పీ, మండల కో ఆప్షన్ సభ్యులు ఇస్మాయిల్, కమ్లి, బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు పెడకండి రామకృష్ణ, మండల సెక్రెటరీ కొరకోప్పు ప్రసాద్, నాయకులు బొప్పన రామారావు, మద్దినేని శ్రీనివాస రావు, మేకల కృష్ణ, దేవరపల్లి భాస్కరరావు, సర్పంచులు గంగవరపు శ్రీనివాసరావు, బైరెడ్డి నరసింహా రెడ్డి, శీలం సత్యనారయణ రెడ్డి, గోల్లమందల ప్రసాద్, నాయకులు ఆలయ డైరెక్టర్‌లు అజ్మీర జమలయ్య, రాచమళ్ళ నాగేశ్వర రావు, భానొత్ బాలు, పాలడుగు శంకర్ రావు, సోషల్ మీడియా ప్రతినిధులు కిరణ్, ఏనుగుల అంజి, ఇర్ఫాన్, సలీం, మంచాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



పేదల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిన ఇందిరాగాంధీ

కారేపల్లి, అక్టోబర్ 31, (మనంన్యూస్): భారత మాజీ ప్రధాని ఇందిరా గాంధీ చేసిన సంస్కరణలు పేదల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని మండల కాంగ్రెస్ అధ్యక్షులు తలారి చంద్రప్రకాష్ అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన కారేపల్లి బస్టాండ్ సెంటర్లో ఇందిరాగాంధీ 39వ వర్ధంతి సందర్భంగా ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చంద్ర ప్రకాష్ మాట్లాడుతూ పేద ప్రజల అభ్యున్నతి కోసం అనేక సంస్కరణలు చేపట్టిన ఇందిరాగాంధీ పాలన సువర్ణ అక్షరాలతో లిఖించబడిందన్నారు. ఎన్ని పాలక ప్రభుత్వాలు మారిన నేటికీ ఇందిరాగాంధీ పేద ప్రజల కోసం ప్రవేశపెట్టిన పథకాలే అవుతున్నాయన్నారు. గిరిజనులు విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలలో అభివృద్ధి చెందుతున్నారు అంటే వారికి ఇందిరాగాంధీ అందజేసిన రిజర్వేషన్ల ఫలితాలతోనే సాధ్యమవుతుందన్నారు. బ్యాంకులజాతీయం, రాజాభరణాల రద్దు లాంటి అనేక సాహోపేతమైన నిర్ణయాలతో పరిపాలన విధానాన్ని కొత్త పుంతలు తొక్కించిన వ్యక్తిగా ఇందిరాగాంధీ నిలిచిపోతారన్నారు. గిరిజనుల కోసం రమణి బాయి చేసిన కృషిని వివరించారు. 50 ఏళ్ల కాంగ్రెస్ దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తే ప్రస్తుతం కేంద్ర, రాష్ట్రాల్లో ఉన్న ప్రభుత్వాలు దేశాన్ని తిరగమనంలోకి నడిపించారన్నారు. రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ప్రజలందరికీ ఇందిరమ్మ సంక్షేమ పాలన అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రదేశ్ మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, మండల ఎస్టీ, ఎస్సీ సెల్ అధ్యక్షులు వాంకుడోత్ గోపాల్ నాయక్, మేదరి వీర ప్రతాప్, టౌన్ ప్రెసిడెంట్ పోలగాని శ్రీనివాసరావు, నాయకులు సురేందర్ మనియార్, ఇమ్మడి తిరుపతిరావు, మల్లెల నాగేశ్వరరావు, తాజుద్దీన్, సంగు నాగయ్య, అజ్మీర నరేష్, షేక్ మజీద్ పాష, గడ్డం వెంకటేశ్వర్లు, మద్దేబోయిన మల్లేష్, నవీన్, పుష్ప, గురువయ్య, హంకి తదితులు పాల్గొన్నారు.

నేడు తొలి, మలి దశ తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనం

ఖమ్మం, అక్టోబర్ 31, (మనం న్యూస్): ఖమ్మం నగరంలోని ట్యాంక్ బండ్ రోడ్డులో ఉన్న ఒయాసిస్ ఫంక్షన్ హాల్‌లో తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనం జరుగనుందని, దీనిని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా ఖమ్మం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు, మధిర నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి భట్టి విక్రమార్క, పాలేరు నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరామ్ హాజరవుతారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని సోనియా గాంధీ ఇచ్చింది కాబట్టి కృతజ్ఞతగా కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి అధికారంలోకి తీసుకురావడం కోసం ఈ సభను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉన్న తెలంగాణ ఉద్యమకారులందరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు.

ఈ సమావేశంలో డాక్టర్ కె.వి కృష్ణారావు, డాక్టర్ గోపగాని శంకర్రావు, గుంతేటి వీరభద్రం, అర్వపల్లి విద్యాసాగర్, భూక్యా రాంబాబు నాయక్, దొడ్డా శ్రీనివాసరెడ్డి, షేక్ మస్తాన్, తురాబ్, మేకల రామారావు, బచ్చల పద్మాచారి, దాసరి శ్రీనివాస్, కామా ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్‌ను ఓడిస్తేనే తెలంగాణలో సామాజిక మార్పు

● బిజెపి అభ్యర్థి రాకేష్ రెడ్డి

ఆర్మూర్, అక్టోబర్ 31, (మనం న్యూస్): కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో, దొరల దోపిడీ పాలనను సాగిస్తోన్న బిఆర్ఎస్ పార్టీని ఓడిస్తేనే సామాజిక మార్పు మొదలవుతుందని ఆర్మూర్ బీజేపీ అభ్యర్థి రాకేష్ రెడ్డి అన్నారు. ఆర్మూర్ నియోజకవర్గంలోని తల్వేద, లక్కంపల్లి, చిమ్రాజ్ పల్లి, మల్లారం గ్రామాలలో ప్రజలతో మమేకమై కలియ తిరుగుతూ గడపగడపకు విస్తృత ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి ఆర్మూర్ నియోజకవర్గ ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. ఇసుక కాంట్రాక్టులు, నిధుల దోపిడీతో ఎమ్మెల్యే బావ బామ్మర్ది, బంధువుల గణం, జీవన్ రెడ్డి కుటుంబం మాత్రమే బాగు పడిందని ధ్వజమెత్తారు. జనాల ఓట్లతో గెలిచిన ఎమ్మెల్యే, జనాలపై అక్రమ కేసులు పెట్టడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. బిజెపి ప్రభుత్వం బీసీ నాయకుడిని ముఖ్యమంత్రి చేస్తానని చెప్పడంతో పలు గ్రామాల్లో బిజెపిలో భారీ చేరికలు జరిగాయి. గ్రామ యువకులు, వార్డు మెంబర్లు, మాజీ ఎంపిటిసిలు బిజెపి పార్టీ కండువా కప్పుకుని బిజెపికి జై కొట్టారు. బిజెపి అధికారంలోకి రాగానే లక్కంపల్లిలో సెజ్ భూములు కాపాడుతానని, వందలాది మందికి ఉద్యోగాలు కల్పిస్తానని హామీ ఇచ్చారు. భాజాపా ప్రభుత్వం వస్తే రైతులందరూ బాగుపడతారని, ఇంటింటికి రెండు పెన్షన్లు వస్తాయని చెప్పుకొచ్చారు. లక్కంపల్లి గ్రామ ప్రజలు భాజాపాకే ఓటు వేస్తామని ఏకగ్రీవ తీర్మానం చేశారు. గ్రామంలో గ్రామస్తులందరూ ఏకం కావాలని రౌడీ, అరాచక పాలనకు స్వస్తి చెప్పి అమూల్యమైన ఓటు బీజేపీకి వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ సంద్భంగా లక్కంపల్లి మాజీ ఎంపీటీసీ భాగ్య, చిన్నయ్య,మల్లారం అశోక్,చిమ్రాజ్ పల్లి గ్రామానికి 100మంది బిఆర్ఎస్ నుంచి బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి రాకేష్ రెడ్డి సమక్షంలో చేరారు వీరికి పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఆర్మూర్ అసెంబ్లి కన్వీనర్ పలిపు రాజు,మండల అధ్యక్షుడు బూతం సాయిరెడ్డి, అబి గంగారెడ్డి,కెప్టెన్ సాయిరెడ్డి, విపుల్ రావు, రవి తదితరులు పాల్గొన్నారు.

తప్పుడు మెసేజ్‌లు పెడుతున్న వ్యక్తిపై కాంగ్రెస్ నాయకుల ఫిర్యాదు

బోధన్, అక్టోబర్ 31, (మనం న్యూస్): తమ నాయకుడి ఫోటోలు, తమ ఫోటోలను వాడి ఫేక్ ఐడిని సృష్టించి సామాజిక మాధ్యమం ఫేస్ బుక్ వేదికగా తప్పుడు ప్రచారం చేస్తున్న వ్యక్తిపై కాంగ్రెస్ నాయకులు మంగళవారం బోధన్ పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అసరా అనే వ్యక్తి సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తూ తమ వ్యక్తిత్వానికి భంగం కలిగించే విధంగా ప్రవర్తిస్తున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ప్రజల భావోద్వేగాలను రెచ్చగొట్టే విధంగా తప్పుడు ప్రచారం చేస్తున్న వ్యక్తిపై చట్టపరమైన చర్య తీసుకోవాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. ఫిర్యాదు చేసిన వారిలో బోధన్ పట్టణ యూత్ ప్రెసిడెంట్ అధ్యక్షుడు తలారి నవీన్, కాంగ్రెస్ నాయకులు దాము, కలీం, కౌన్సిలర్ ఇమ్రాన్ షరీఫ్, మైనారిటీ సెల్ ప్రెసిడెంట్ బడు, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

ప్రచారంలో సరదా

● బ్యాట్ పట్టిన కాంగ్రెస్ అభ్యర్థి సుదర్శన్ రెడ్డి

బోధన్, అక్టోబర్ 31, (మనం న్యూస్): ఎన్నికల ప్రచారంలో భాగంగా బోధన్‌లో పర్యటిస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి, మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి మంగళవారం స్థానిక శక్కర్ నగర్ మైదానంలో యువకులతో సరదాగా క్రికెట్ ఆడారు. కాసేపు వారితో కలిసి బ్యాటింగ్ చేశారు. ఈ సందర్భంగా మైదానంలో నెలకొన్న సమస్యలను యువకులు ఆయన దృష్టికి తీసుకురాగా తాను ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. క్రీడా మైదానంలో నీరు నిలవకుండా డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయిస్తామని తెలిపారు. మైదానం చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి జనరల్ సెక్రెటరీ తాహెర్ బిన్ హందాన్, టౌన్ ప్రెసిడెంట్ పాషా, మున్సిపల్ కౌన్సిలర్‌లు శరత్ రెడ్డి, మహమ్మద్ మీర్ నజీర్ అలీ, ఇమ్రాన్ షరీఫ్, శ్రీకాంత్ గౌడ్ మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంపల్లి ఎల్లయ్య, దాము, యూత్ ప్రెసిడెంట్ తలారి నవీన్, భద్ర రావు, విజయ్, సాయిలు,రిజ్వాన్, నాజర్, చిరంజీవి, కలీం, ఆమెన్ తదితరులు పాల్గొన్నారు. ఈరోజు మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి, సార్, రాజీవ్ నగర్ తండా, ఊటపల్లి ,అందాపూర్, ఏరాచపల్లి, ప్రచారం కోసం గ్రామాలకు వెళ్లే సమయంలో ఉదయం,8.30,యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో, క్రికెట్ ఆడే క్రీడాకారులను కలవడం జరిగింది అక్కడ పరిస్థితులను తెలుసుకొని ఆ గ్రౌండ్‌కి కావాల్సిన సదుపాయాలను, క్రీడాకారులు చెప్పడం,ఆ సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే తీరుస్తానని గ్రౌండ్‌కి ఫెన్సింగ్ గ్రౌండ్ లెవెల్,గ్రౌండ్కి డ్రైనేజ్ సిస్టం, కల్పిస్తానని అక్కడ, హామీ ఇవ్వడం క్రీడాకారులకు హామీ ఇవ్వడం జరిగింది అలాగే, క్రీడాకారులతో కొంతసేపు ముచ్చటించి వారితో క్రికెట్ ని ఆడడం, అలాగే అక్కడ యువకులకు చదువుతూ క్రీడలు ఆడి తమ తల్లితండ్రుల పేరు ప్రతిష్టలు పెంచాలి దేశ ప్రతిష్టలు పెంచాలి అని చెప్పడం జరిగింది,అందులో పాల్గొన్నవారు.

పచ్చని తెలంగాణలో కాంగ్రెస్ చిచ్చు పెడుతోంది

● బిఆర్ఎస్ అభ్యర్థి కోవ లక్ష్మి

కొమురంభీం ఆసిఫాబాద్, అక్టోబర్ 31, (మనం న్యూస్): మెడక్ ఎంపి, దుబ్బాక బిఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డిపై హత్యాయత్నం సాగించిన కాంగ్రెస్ పార్టీ పచ్చని తెలంగాణలో చిచ్చు పెడుతోందని ఆసిఫాబాద్ బిఆర్ఎస్ అభ్యర్థి కోవ లక్ష్మి వ్యాఖ్యానించారు. మంగళవారం రెబ్బన బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఒక ఎమ్మెల్యే అభ్యర్థిపై హత్యాయత్నం అనేది కాంగ్రెస్ నీచపు బుద్ధి రాజకీయాలకు నిదర్శనంగా పేర్కొన్నారు. కాంగ్రెస్ నాయకులకు దమ్ము, ధైర్యముంటే ప్రజాస్వామ్య యుతంగా ఎన్నికల్లో తలపడాలని ఆమె సవాల్ విసిరారు. నిత్యం ప్రశాంతంగా ఉండే తెలంగాణ రాజకీయాలను హత్యల మయం చేసే దిశగా కాంగ్రెస్ పార్టీ కుట్రలు పన్నుతోందన్నారు. ఫొటోలు మార్ఫింగ్ చేసి అతడిని బిఆర్ఎస్, బీజేపీ కార్యకర్తగా చూపించడానికి ప్రయత్నించిన కాంగ్రెస్ దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతోందని లక్ష్మి విమర్శించారు.

చెన్నూరు అభివృద్ధికి బిఆర్ఎస్ చేసిందేమి లేదు

● పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సూర్యనారాయణ

మంచిర్యాల, అక్టోబర్ 31, (మనం న్యూస్): చెన్నూరు నియోజకవర్గ అభివృద్ధికి బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిందేమీ లేదని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెన్న సూర్యనారాయణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. చెన్నూరు పెద్ద చెరువు కింద దాదాపు 500 ఎకరాల పంట పొలాలు ఉన్నాయని, వాటికి కాలువలు లేవని, కనీసం రైతులను ఆదుకునే ప్రయత్నం కూడా జరగలేదని తెలిపారు. చెన్నూరు పెద్ద చెరువు తూము కింద కాలువలు లేక రైతులు చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారని తూము నుంచి నీరు వదిలితే సగం నీరు పొలాల్లోకి, సగం నీరు వాగులోకి పోతు నీరు వృధా అవుతుందని పేర్కొన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఒక రోడ్డు కూడా వేయలేదని, తట్టెడు మట్టి కూడా పోయలేదని, నాళాలు పూడిక తీయటం లేదని తెలిపారు. బిఆర్ఎస్ చేసిన అభివృద్ధి పనులు ఏమిటో చెన్నూరు ప్రజలు గమనిస్తున్నారని ఆయన తెలిపారు. మారమ్మ గూడెం,, నల్లగొండ పొచమ్మ, కోటబొగూడ, పద్మ శాలి, చాకలి వాడ, బొక్కల. గూడెం ఇలా అన్ని వాడల రోడ్ల గురించి పట్టించుకోలేదని, ప్రభుత్వం నీతులు చెప్పుడు తప్ప పని మాత్రం జరుగలేదని విమర్శించారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని, సమగ్రాభివృద్ధి, అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతోన్న కాంగ్రెస్‌కే మద్ధతునివ్వాలని సూర్యనారాయణ విజ్ఞప్తి చేశారు.

పోలీసుల ఆధ్వర్యంలో కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమం

బెల్లంపల్లి, అక్టోబర్ 31, (మనం న్యూస్): స్థానిక కాంట చౌరస్తా వద్ద రామగుండం కమిషనరేట్ పోలీస్ కళా బృందం, బెల్లంపల్లి వన్ టౌన్ పోలీస్‌ల సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డయల్ 100, సైబర్ క్రైమ్, మూఢనమ్మకాలు, పోలీస్ అమరవీరుల త్యాగాలు, ఓటు వినియోగంపై కళా బృందం ఆధ్వర్యంలో పాటల రూపంలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఎసిపి సదయ్య, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ బన్సీలాల్, ఎస్ఐలు ప్రవీణ్, రమేష్, విక్టర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

అభ్యర్థుల ఖరారుతో ఊపందుకున్న ప్రచారం

మంచిర్యాల, అక్టోబర్ 31, (మనం న్యూస్): రాబోయే ఎన్నికల్లో బరిలో నిలిచే అన్ని పార్టీల అభ్యర్థుల ఖరారుతో మంచిర్యాల జిల్లాలో ప్రచారం మరింత ఊపందుకుంది. జిల్లాలోని మంచిర్యాల, చెన్నూర్, బెల్లంపల్లి నియోజక వర్గాలలో ముఖ్య రాజకీయ పార్టీలైన బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపిలతో పాటు ఈసారి బిఎస్పి కూడా అభ్యర్థులను బరిలోకి దించింది. మంచిర్యాల నియోజకవర్గంలో బిఆర్ఎస్ నుంచి ప్రస్తుత ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు, కాంగ్రెస్ నుంచి కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, బిఎస్పి అభ్యర్థిగా తోట శ్రీనివాస్ లు పోటీ చేయబోతుండగా ,ఇక బిజెపి అభ్యర్థిగా రఘునాథ్ ఎరవెల్లిని ప్రకటించే అవకాశాలున్నాయి. ఈ నియోజకవర్గంలో బిసి నినాదం ఎక్కువగా వినిపిస్తుండటంతో బిజెపి ఇక్కడ బిసి సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థిని బరిలోకి దింపాలని భావిస్తోంది. బిసి గౌడ సామాజిక వర్గానికి చెందిన మంచిర్యాల మున్సిపల్ వైస్ చైర్మన్ గాజుల ముకేష్ గౌడ్ ను ఎంపిక చేయనున్నట్లు తెలుస్తోంది. ఇక్కడ బిసి మున్నురుకాపు సామాజిక వర్గానికి చెందిన నస్పూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ తోట శ్రీనివాస్ ను బిఎస్పి ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించింది. ఈ నియోజకవర్గంలో పురుష ఓటర్లు 1,31,871 కాగా, మహిళ ఓటర్లు 1,32,292, ఇతరు ఓటర్లతో కలిపి మొత్తం 2,64,186 ఓటర్లు ఉన్నారు .ఇందులో పురుష ఓటర్ల కంటే మహిళల ఓట్లే ఎక్కువ, అంతే కాదు బిసి సామాజిక వర్గానికి చెందిన పెరుక, మున్నురుకాపు ,గౌడ, ఇతర కులాల ఓట్లు ఎక్కువగా ఉన్నాయి. ఇక్కడ ఇద్దరు ఓ.సి అభ్యర్థులతో ఇద్దరు బిసి అభ్యర్థులుడీ అంటే డీ అంటూ సమరం సాగుతుందన్న మాట. ఇక చెన్నూర్ (ఎస్.సి), నియోజక వర్గంలో బారాసా ఎమ్మెల్యే బాల్క సుమన్ పోటీ చేస్తుండగా, కాంగ్రెస్‌తో సిపిఐ. పొత్తు ఫైనల్ అయితే ఈ పార్టీ అభ్యర్థిగా రేగుంట చంద్ర శేఖర్ సిద్దంగా ఉన్నారు. అయితే వస్తున్న వార్తల ప్రకారం ఇక్కడ కాంగ్రెస్ పార్టీ తన అభ్యర్థిని నిలబెడుతునున్నట్లు రూడీ అవుతున్నది. మొదట మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు వైపు మొగ్గు చూపిన కొన్ని సమీకరణాల దృష్టా నాటి కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ,పెద్దపల్లి మాజీ ఎంపి గడ్డం వెంకట స్వామి కొడుకు వంశీ ని పోటీలో నిలబెడు తున్నట్లు తెలుస్తోంది.ఇక్కడ విశేషం ఏమిటంటే గడ్డం వెంకట స్వామి అన్న, మాజీ మంత్రి గడ్డం వినోద్ కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ ఇక్కడ పోటీ చేసి గెలిచి మంత్రి పదవి కూడా పొందారు.ప్రస్తుతం ఈ నియోజకవర్గాన్ని వదలిపెట్టి బెల్లంపల్లిని ఎంచుకుని పోతీచేస్తున్నారు. ఇక బిజెపి తమ పార్టీ అభ్యర్థి విషయంలో ఈ నిర్ణయం తీసుకోక మల్లగులాలు పడుతోంది. ఇక ఈ నియోజకవర్గం లో పురుష ఓటర్లు 91,964 కాగా, మహిళ ఓటర్లు 92,147, ఇతరు ఓటర్లతో కలిపి మొత్తం 1,84,117 ఓటర్లు ఉన్నారు. ఇక బెల్లంపల్లి (ఎస్.సి) నియోజక వర్గంలో ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య బారాసా నుంచి తిరిగి పోటీ చేస్తుండగా, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి ఎమ్మెల్యే గడ్డం వినోద్ కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేస్తున్నారు, అప్పటి తెలుగుదేశం పార్టీ నుంచి ఆసిఫాబాద్ నియోజక వర్గం లో ఎమ్మెల్యే గెలిచినా మాజీ ఎమ్మెల్యే అమ్రాజుల శ్రీదేవి బిజేపి పార్టీ నుంచి పోటీ చేస్తున్నారు, అయితే ఇక్కడ బిజేపి పార్టీ సీనియర్ నాయకుడు కొయ్యాల ఏ మాజీకి టికెట్ ఇవ్వాలని అధిష్టానం మీద ఆయన వర్గం ఒత్తడి ముమ్మరం చేసింది. ఇక బిఎస్పి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా జాడి నర్సయ్య పోటీ చేస్తున్నారు. ఈ నియోజకవర్గం లో పురుష ఓటర్లు 84,790 కాగా, మహిళ ఓటర్లు 84,796 ,ఇతరు ఓటర్లతో కలిపి మొత్తం 1,69,598 ఓటర్లు ఉన్నారు. కాగా ఇక్కడ ఇంకొక ముఖ్య విషయం ఏమిటంటే ఈ మూడు నియోజక వర్గాల్లో సింగరేణి కార్మికుల ,వారి కుటుంబ సభ్యుల ఓట్లు కూడా చాలా కీలకం. వీరి ఓట్లు గెలుపు ఓటములను నిరయిస్తాయి. ఇదిలా ఉండగా, తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా సమస్యాత్మక నియోజకవర్గాల్లో గంట ముందే పోలింగ్ ముగించనున్నట్లు కేంద్ర ఎన్నికల సంఘం వెల్లడించింది. ఈ మేరకు ఈసీ నోటిఫికేషన్ కూడా జారీ చేసింది. ఇందులో ఈ మూడు అనగా చెన్నూరు, బెల్లంపల్లి, మంచిర్యాల నియోజక వర్గాలు ఉన్నాయి, వీటితో పాటు సిర్పూర్, ఆసిఫాబాద్, మంథని, భూపాలపల్లి, ములుగు, పినపాక, ఇల్లెందు, కొత్తగూడెం, అశ్వారావుపేట, భద్రాచలం కూడా ఉన్నాయి. ఈ స్థానాల్లో ఉదయం 7 నుంచి సాయంత్రం 4 వరకే పోలింగ్ జరగనుంది.

మిగతా 106 స్థానాల్లో ఉదయం 7 నుంచి సా యంత్రం 5 వరకు పోలింగ్ నిర్వహించనున్నారు.

విద్యుత్ ఛార్జీలు మాఫీ చేస్తాం

● మాజమంత్రి సుదర్శన్ రెడ్డి

బోధన్ అక్టోబర్ 31(మనం న్యూస్)కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వస్తే గృహ విద్యుత్ ఛార్జీలు మాఫీ చేస్తామని మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి హామీ ఇచ్చారు. మంగళ వారం బోధన్ మండలంలోని ఊట్ పల్లి, బెల్లాల్, అమ్దాపుర్, రాజీవ్ నగర్ తండా, ఎరాజ్ పల్లి గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.గృహ విద్యుత్ బిల్లుల పై మహిళలు ఆందోళన వ్యక్తం చేయడం తో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్టే విద్యుత్ బిల్లులు మాఫీ చేస్తామని హామీ ఇచ్చారు. అర్హులైన నిరుపేదలకు గృహ నిర్మాణాలు చేపడతామని హామీ ఇచ్చారు. గతంలో తాము ఇందిరమ్మ గృహ నిర్మాణ ఫదకం కింద ఇళ్లు నిర్మించి ఇచ్చిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో పేదలు ఇళు నిర్మించుకునేలా సహకారం అందించామని,ప్రస్తుత ప్రభుత్వంలో బోధన్ నియోజకవర్గం లో ప్రభుత్వం ఇస్తామని చెప్పిన రెండు పడకల గదుల ఇళ్ళ నిర్మాణాలను నియోజకవర్గంలోని ఒక్క గ్రామంలో కూడా చేపట్టలేదని విమర్శించారు. తాము అధికారం లో ఉన్నపుడు ఇచ్చిన రేషన్ కార్డులు మినహా కొత్తగా ఒక్క రేషన్ కార్డు కూడా మంజూరు చేయలేదని అన్నారు.ముఖ్యమంత్రి కెసిఆర్ కుటుంబం రాష్ట్రాన్ని దోచుకుంటుందని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పేద బడుగు వర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తామని అన్నారు. నిరుపేదలకు కాంగ్రెస్ పార్టీ హయాంలో పంపిణీ చేసిన భూములకు ప్రభుత్వం పట్టాలను పంపిణీ చేయకపోగా వాటిని వెనక్కి తీసుకునేందుకు ప్రయత్నాలు చేస్తుందని అన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో భూకబ్జాలు అధికం అయిపోయాయని ఆయన విమర్శించారు. ఖాళీ భూములను కబ్జా చేయడానికి ఎమ్మెల్యే షకీల్ ప్రయత్నాలు చేస్తున్నారని ఆయన విమర్శించారు. ధరణిలో వచ్చే భూ సమస్యలను పరిష్కరించడానికి ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు. అధికారం లోకి వస్తే పట్టాలు పంపిణీ చేయని నిరుపేద రైతుల లందరికీయాజమాన్యపు హక్కులు కల్పిస్తామని ఆయన అన్నారు. ఈ కార్య క్రమంలో పిసిసి ప్రతినిధి గొగా శంకర్, బోధన్ మండల పార్టీ అధ్యక్షుడు నాగేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ తూము పద్మావతి,మాజీ చైర్మన్ అనంపల్లి ఎల్లయ్య, కౌన్సిలర్‌ఋు శరత్ రెడ్డి, శ్రీకాంత్ గౌడ్, అల్లే రమేష్, సాలుర మండల పార్టీ అధ్యక్షుడు మందర్న రవి, మాజీ ఎంపిటిసి శంకర్, హారికాంత్ చారి, కాంగ్రెస్ నాయకులు గణపతి రెడ్డి, సురేందర్, పోరడి గంగాధర్, తోట గంగాధర్, చిత్రాల చిన్న తదితరులు పాల్గొన్నారు.

ప్రేంసాగర్‌రావు చేతిలో మోసపోయిన ఇండ్ల పట్టాల బాధితులకు న్యాయం జరగాలి

● బిజెపి జిల్లా అధ్యక్షులు వెరబెల్లి రఘునాథ్

మంచిర్యాల, అక్టోబర్ 31, (మనం న్యూస్): కాంగ్రెస్ నాయకుడు ప్రేంసాగర్ రావు చేతిలో మోస పోయిన ఇండ్ల పట్టాల బాధితులకు న్యాయం జరగాలని బిజెపి జిల్లా అధ్యక్షులు వెరబెల్లి రఘునాథ్ డిమాండు చేశారు. మంగళవారం సిసిసి కార్నర్‌లో ఇండ్ల పట్టాల బాధితులతో కలసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఏప్రిల్ 2013 లో కాంగ్రెస్ హయాంలో ఎంఎల్సీగా ఉన్న ప్రేమ్ సాగర్ రావు చెల్లని పట్టాలు ఇచ్చి నెల రోజుల లోపల భూమి ఇస్తా అని హామీ ఇచ్చి, భూమి ఇవ్వకుండా పేద ప్రజలను మోసం చేసారని ఆరోపించారు. అదేవిధంగా గత 10 సంవత్సరాల నుంచి ఇండ్ల పట్టాల బాధితులకు న్యాయం చేయకుండా ఎమ్మెల్యే దివాకర్ రావు కూడా బాధితులకు అన్యాయం చేసారన్నారు. బిజెపికి రానున్న ఎన్నికల్లో అవకాశం ఇస్తే ఇండ్ల పట్టాల బాధితులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆగల్ డ్యూటీ రాజు, పనుగంటి రంగారావు, సత్రం రమేష్, ఈర్ల సదానందం, సామ్రాజ్ రమేష్, రానవేణి శ్రీను, మద్ది సుమన్, కుర్రే చక్రి, బద్రి శ్రీకాంత్, తిప్పని భీమాయ్య, అంబాలా సాగర్, సిరికొండ రాజు, రాయమల్లు తిరుపతి, కొంతమ మహేందర్, రాగిడి రవి, తడూరి మహేష్, సత్యనారాయణ,బుసరపు తిరుపతి, రాయమల్లు తదితరులు పాల్గొన్నారు..

ప్రశాంతంగా ఎన్నికలు జరిగేలా పటిష్ట భద్రత ఏర్పాటు చేయాలి

● ఎస్పీ అఖిల్ మహాజన్

రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 31, (మనం న్యూస్) : తెలంగాణలో రాబోయే సాధారణ అసెంబ్లీ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో సరైన ప్రణాళికతో పారదర్శకంగా, పకడ్బందీగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రత ఏర్పాట్లు చేయాలని, ప్రతి అధికారి,సిబ్బంది మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ నిబంధనలకు లోబడి బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని ఎస్పీ అఖిల్ మహాజన్ సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవంబర్ 3వ తేదీ నుండి అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ స్వీకరణ ప్రక్రియ ప్రారంభం కానున్న దృష్ట్యా నామినేషన్ల స్వీకరణ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట భద్రత ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. పోలీస్ అధికారులంతా ఎన్నికల నియమావళికి లోబడి పనిచేయాలని, అధికారులు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ లో గల అంశాలపై, ఎన్నికల బందోబస్తు, ఎన్నికల ప్రవర్తన పై అవగాహన కలిగి ఉండాలని అన్నారు.గత ఎన్నికల సంబంధిత నేర చరిత్ర ఉన్నవారు, రౌడి షీటర్లు, ఎన్నికలలో శాంతి భద్రతలకి విఘాతం కలిగించే వారిని గుర్తించి బైండోవర్ చేయాలని ఆదేశించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో మాధకద్రవ్యాలు ,మద్యం అక్రమ రవాణా జరగకుండా చర్యలు చేపట్టాలని అన్నారు.జిల్లాకు వచ్చిన కేంద్ర బలగాలతో క్రిటికల్ కేంద్రాలలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించాలని అన్నారు. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన రోజు నుండి జిలాల్లో తనిఖీల్లో 43, 33,475 రూపాయలు, 1033.35 లీటర్ల మద్యం,9 కిలోల 450 గ్రాముల గంజాయి,1,37,035 రూపాయల ఓటర్లను ప్రలోభ పరిచే వస్తువులు సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా జిల్లాలో 281 కేసులలో 785 మందిని బైండోవర్ చేయడం జరిగిందన్నారు.సాధారణ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున చెక్ పోస్ట్ ల వద్ద, జిల్లా పరిధిలో ముమ్మరంగా వాహనాల తనిఖీలు నిర్వహిస్తు ఓటర్లను ప్రలోభ పెట్టడానికి డబ్బులు, మద్యం, ఇతర విలువైన వస్తువులు రవాణా జరగకుండా పకడ్బందీగా తనిఖీలు నిర్వహించాలని అన్నారు.ఈ సమావేశంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ ఉదయ్ రెడ్డి, నాగేంద్రాచారి, రవికుమార్, సిఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

ఎన్టీపిసిలో ఘనంగా జాతీయ ఐక్యతా దినోత్సవం

జ్యోతినగర్, అక్టోబర్ 31, (మనం న్యూస్): ఎన్టిపిసి పరిశ్రమలో మంగళవారం జాతీయ ఐక్యత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పర్మినెంట్ టౌన్ షిప్ లో నిర్వహించిన కార్యక్రమానికి సీజీఎం కేదార్ రంజన్ పాండూ ముఖ్య అతిథిగా హాజరై ఉద్యోగులు, అధికారులచే ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం టౌన్ షిప్ లో ప్రభాత నడక నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు, అధికారులు, గుర్తింపు సంఘం, అధికారుల సంఘం నాయకులు పాల్గొన్నారు.

కేసీఆర్ మాటలు.. సంక్షేమానికి బాటలు

- రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు వినోద్ కుమార్

వేములవాడ, అక్టోబర్ 31, (మనం న్యూస్): రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ మాటలు సంక్షేమానికి, అభివృద్ధికి బాటలని, తెలంగాణ రాష్ట్రం లోని దివ్యాంగులకు అత్యధిక పెన్షన్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమేనని తెలిసేలా మన ముఖ్యమంత్రి కేసీఆర్ చేసి చూపారని రాష్ట్ర ప్రాథమిక సంఘం ఉపాధ్యక్షులు బోయిన్ పల్లి వినోద్ కుమార్ అన్నారు. వేములవాడ పట్టణంలోని రాజశ్రీ గార్డెన్స్ లో మంగళవారం జరిగిన వేములవాడ పట్టణ, రూరల్, అర్బన్, చందుర్తి, రుద్రంగి, కోనరావుపేట మండలాలకు చెందిన దివ్యాంగులతో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న, జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రధాన మంత్రి అధ్యక్షతన ఉండే కేంద్ర నీతి ఆయోగ్ గుర్తించి అనేక అవార్డులు, రివార్డులు ఇచ్చిందని గుర్తు చేశారు.రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను పార్లమెంట్లో, బయట కేంద్రంలోని బిజెపి మంత్రులు పలుమార్లు ప్రశంసించారని వినోద్ కుమార్ తెలిపారు.అయితే బయట మాత్రం రాజకీయంగా విమర్శలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వంపై కేంద్ర మంత్రులు నిందారోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. సీఎం కేసీఆర్ మాట ఇస్తే సంక్షేమానికి అభివృద్ధి బాటలు వేస్తారని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ఐదు లక్షల 69 వేల 712 మందికి రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్లను ఇస్తోందని,దివ్యాంగులకు ప్రతి నెల రూ.3,116 ఇస్తున్న పెన్షన్లను రూ. 4,116కు రాష్ట్ర ప్రభుత్వం పెంచిందని, హర్షం వ్యక్తం చేశారు. అలాగే రానున్న రోజుల్లో దివ్యాంగులకు రూ.6,116కు పెంచనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిందని తెలిపారు. కాంగ్రెస్, బిజెపి నాయకులు చేసే మోసపూరిత మాటలను రాష్ట్ర ప్రజలు నమ్మవద్దని, ప్రభుత్వం ఇప్పటికే అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను రానున్న రోజుల్లో చేయబోయే పనులను ప్రజలు గమనించి ఈ ఎన్నికల్లో కాంగ్రెస్, బిజెపి పార్టీలకు ఓటు ద్వారా బుద్ధి చెప్పి సీఎం కేసీఆర్ని మూడోసారి ముఖ్యమంత్రి చేయాలని కోరారు. అనంతరం దివ్యాంగుల సహకార సంస్థ చైర్మన్ వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత దివ్యాంగులందరూ ఆత్మగౌరవంతో, ఆత్మ విశ్వాసంతో బ్రతుకులు కొనసాగిస్తున్నారని, అడగక ముందే దివ్యాంగులకు అన్ని ఇచ్చిన ఘనత సీఎం కెసిఆర్ దే అని అన్నారు.ఈ తొమ్మిదన్నరేళ్ల కాలంలో రూ.10,300కోట్లు పెన్షన్ రూపకంగా అందించడంతో పాటు అర్హులైన దివ్యాంగులకు వికలాంగుల సహకార సంస్థ సహాయంతో సహాయ ఉపకరణాలు ఉచితంగా అందిస్తున్న ప్రభుత్వం బి. ఆర్.ఎస్ ప్రభుత్వమని అన్నారు. దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను చూసి, రాష్ట్రంలోని 5లక్షల 65 వేలు మంది దివ్యాంగులు వారి సంపూర్ణ మద్దతు బి.ఆర్.ఎస్ పార్టీకే ఉంటుందని ఏకగ్రీవ తీర్మానాలు చేస్తున్నారని హర్షం వ్యక్తం చేశారు. వేములవాడ కేంద్రంలో పెద్ద సంఖ్యలో కార్యక్రమం నిర్వహించి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావుకు మద్దతు తెలపడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఎన్నికల్లో గెలిచిన అనంతరం దివ్యాంగులకు అన్ని విధాలుగా అండగా ఉండేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. తదనంతరం ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నరసింహా రావు మాట్లాడుతూ భారతదేశంలోనే ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో సీఎం కెసిఆర్ మానవత దృక్పథంతో అందరితో సమానంగా దివ్యాంగులకు డబుల్ బెడ్ రూం ఇండ్లతో పాటు కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకాలు వర్తింపజేస్తూ, అదనంగా రూ.1లక్ష 25వేలు అందిస్తున్నాడని, దేశంలోని చత్తీస్ ఘడ్ రాష్ట్రంలో దివ్యాంగుల పెన్షన్ రూ.200, కర్ణాటకలో రూ.1100, రాజస్థాన్లో రూ.750, గుజరాత్లో రూ.300 అందిస్తే తెలంగాణలో మాత్రం రూ.4వేలు అందిస్తున్నామని స్పష్టం చేశారు. ఎన్నికల మెనిఫెస్టోలో రూ.4వేలు పెన్షన్ ఇస్తామని కాంగ్రెస్ పార్టీ చెబుతుందని, మరి వారు పాలనలో ఉన్న ఇతర రాష్ట్రాలలో ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. కేవలం ఓట్ల కొరకే మోసపూరిత వాగ్దానాలు చేస్తున్నారు తప్పితే దివ్యాంగులపై వారికి ఎలాంటి ప్రేమ లేదని మండిపడ్డారు. అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి ప్రజలందరూ కలిసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. గెలిచిన వెంటనే దివ్యాంగులకు అన్ని రకాలుగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో జడ్పీ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ-రాఘవరెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మాధవి-రాజు, చందుర్తి, రుద్రంగి, కొనరావుపేట జెడ్పిటిసిలు, ఎంపీపీలు, పట్టణ కౌన్సిలర్లు, సెస్ డైరెక్టర్లు, పార్టీ నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సర్దార్ వల్లభాయ్ పటేల్ ధైర్యాన్ని ఆదర్శంగా తీసుకోవాలి

- కలెక్టర్ బదావత్ సంతోష్

మంచిర్యాల ప్రతినిధి, అక్టోబర్ 31, (మనం న్యూస్): భారతదేశ స్వాతంత్ర ఉద్యమంలో బ్రిటిష్ వారిని ఎదిరించి పోరాడిన ఉక్కుమనిషి, దేశ ప్రజలంతా ఒక్కటేనని భావన తీసుకువచ్చి ప్రజలందరినీ ఏకతాటిపై నిలిపిన మహామనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ ధైర్యాన్ని ఆదర్శంగా తీసుకోవాలని కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. మంగళవారం వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా జాతీయ సమైఖ్యతా దినోత్సవాన్ని పురస్కరించుకొని కేంద్రీయ విద్యాలయం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఐ.బి. చౌరస్తా నుండి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల వరకు తలపెట్టిన 2కె రన్ కార్యక్రమానికి హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర ఉద్యమంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ కీలక పాత్ర పోషించారని, స్వాతంత్ర్యం అనంతరం దేశంలోని అనేక సంస్థానాలను విలీనం చేశారని, అదే సమయంలో నిజాం సర్కార్ పాలిస్తున్న హైదరాబాద్ సంస్థానాన్ని నిజాంను ఎదురించి దేశంలో విలీనం చేశారని తెలిపారు. భారతదేశ తొలి ఉప ప్రధానిగా, హోంమంత్రిగా విశిష్ట సేవలు అందించారని, అనేక సంస్కరణలు ప్రవేశపెట్టి దేశాభివృద్ధికి విశేష కృషి చేశారని తెలిపారు. ఐకమత్యం అనే నినాదంతో కుల, మత, వర్ణ, వర్గ, ప్రాంత బేధాలు లేకుండా దేశంలోని ప్రజలందరినీ ఏకం చేసి దేశ సమైఖ్యతను ప్రపంచానికి చాటారని తెలిపారు. అనంతరం జిల్లాలోని నస్పూర్లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణా భివృద్ధి అధికారి బి.శేషాద్రి, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వ ర్రావు, ఎస్.సి. కార్పొరేషన్ డి. డి. దుర్గాప్రసాద్, జిల్లా వ్యవసాయ అధికారి కల్పన, ముఖ్య ప్రణాళిక అధికారి జి. సత్యంలతో కలిసి దేశ సమగ్రత, సమైఖ్యత, అంతర్గత భద్రతను కాపాడతామని, దేశాభివృద్ధికి కృషి చేస్తామని అందరితో ప్రతిజ్ఞ చేయించారు, ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ కార్యాలయాన్ని ప్రారంభించిన ప్రణవ్

ఇల్లందకుంట, అక్టోబర్ 31, (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ఆ పార్టీ అభ్యర్థి వొడితెల ప్రణవ్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇందిరాగాంధీ వర్ధంతిని పురస్కరించుకుని ఆమె చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ చేసిన సేవలు దేశానికి ఆదర్శమన్నారు. గరిబీ-హటావో, నవోదయ విద్యాలయాల స్థాపన లాంటివి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత ఇందిరాగాంధీదని పేర్కొన్నారు. హుజురాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించిన తర్వాత మొట్టమొదటి సారిగా ఈ మండలానికి రావడం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. తనపై నమ్మకంతో అనేకమంది కార్యకర్తలు కాంగ్రెస్ గెలుపును కోరుకుంటున్నారని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రతి కార్యకర్త తన శక్తి వంచన లేకుండా కృషి చేయాలని అన్నారు. హుజురాబాద్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఇంగిలే రామారావు, ఉప సర్పంచ్ దంసాని తిరుపతి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పత్తి కృష్ణారెడ్డి, గూడెం సారంగపాణి, వంగ రామకృష్ణ, కనుమల్ల సంపత్, కనుమల రామకృష్ణ, శివ సాయి, గోపాల్ రెడ్డి, శ్రీనివాస్, తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పకడ్బందీగా ఎన్నికలు నిర్వహించాలి

- ఎన్నికల రిటర్నింగ్ అధికారి వినోద్ కుమార్

ఆర్మూర్, అక్టోబర్ 31, (మనం న్యూస్): ఈ నెల30న జరిగే శాసనసభ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని రిటర్నింగ్ అధికారి వినోద్ కుమార్ అన్నారు. ఆర్మూర్ మండలం చేపూర్ క్షత్రియ ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం ఆర్మూర్ నియోజకవర్గం స్థాయి ప్రిసిడింగ్ అధికారులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికలను కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశాలకు అనుగుణంగా నిబంధనల మేరకు ఎన్నికలు నిర్వహించాలన్నారు. పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ సిబ్బంది, ఏజెంట్లు, ఐడి కార్డు ఉన్న ఓటర్లను మాత్రమే అనుమతించాలన్నారు. ఈవీఎం ఏ విధంగా పనిచేస్తుంది, దానిని ఎలా ఆపరేట్ చేయాలనే విషయాలపై అవగాహన కల్పించారు. పోలింగ్ విధులు, బాధ్యతల గురించి వివరించారు. ఎన్నికల విధులలో ఇలాంటి నిర్లక్ష్యం ప్రదర్శించరాదని పేర్కొన్నారు. రెండు రోజుల శిక్షణ తరగతులలో మొదటి రోజు 361 మంది, రెండో రోజు 330 మంది హాజరయ్యారు. 727 మంది ప్రిసిడింగ్ అధికారులలో 25 మంది వివిధ సమస్య లున్నట్లు దరఖాస్తు చేసుకున్నారు. 11మంది గైరాజరయ్యారు. ఈ శిక్షణలో అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు శ్రీకాంత్, నరేష్, ఎంపీడీవో శ్రీనివాస్, ఎంఈఓ రాజ గంగారాం తదితరులు పాల్గొన్నారు.

రామప్పపై స్టేట్ లెవెల్ హెరిటేజ్ మేనేజ్‌మెంట్ కమిటీ సమావేశం



ములుగు, అక్టోబర్ 31, మనం న్యూస్ : అక్టోబర్ 31 వ తేదీన శైలజ రామయ్య అయ్యర్ ఐఏఎస్ ప్రిన్సిపల్ సెక్రటరీ, కల్చర్ టూరిజం అండ్ యూత్ అడ్వాన్స్‌మెంట్ అధయక్షతన రాష్ట్ర స్థాయి హెరిటేజ్ మేనేజ్‌మెంట్ కమిటీ రెండవ సమావేశం రామప్ప పై యునెస్కో కు పంపవలసిన తుది నివేదిక లో పొందుపర్చ వలసిన అంశాలపై చర్చించడం జరిగింది. ఈ సమావేశంలో ఈల త్రిపాఠి, కలెక్టర్ రామప్ప బౌండరీ పరిధిని యునెస్కో షరతులకు అనుగుణంగా పెంచడానికి, పాలంపేట ప్రత్యేక డెవలప్మెంట్ అథారిటీ పరిధిని దాని బాధ్యతలను నిర్వచించడానికి చర్యలు తీసుకుంటారని చెప్పారు. మనోహర్ ఎండి, టూరిజం డెవలప్మెంట్ కార్పరేషన్ పర్యాటక అభివద్ధి ప్రణాళికను ఆమోదం కొరకు నవంబర్ 30 లోగ సబ్‌మిట్ చేస్తారని తెలియచేశారు. ఆర్క్యాలోజికల్ సర్వే ఆఫ్ ఇండియా కామేశ్వరాలయ పునరుద్ధరణకు సంబంధించిన నివేదికను అందచేయవలసిందిగా కోరారు. కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్ ప్రతినిధి శ్రీధర్ రావు కంపారిటివ్ స్టడీ రిపోర్ట్ నీ డిసెంబర్ 30 లోపు పూర్తి చేయబడుతుంది అని చెప్పారు. డైరెక్టర్ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ వారు రామప్ప పరిధిని సర్వే ద్వారా నోటిఫై చేయుటకు చర్యలు చేపట్టాలని దేవాదాయ శాఖ నిరంతరం టూరిస్టులనీ ఆకర్షించే విధంగా నూతన కార్యక్రమాలను చేపట్టాలని అదే విధంగా రామప్ప విశిష్టతని తెలుపుతూ హైదరబాద్ ఎయిర్‌పోర్ట్ నుండి, వరంగల్ రైల్వే స్టేషన్ నుండి పాలంపేట వరకి సైనేజీ బోర్డులని టూరిజం శాఖ వారు ఏర్పాటు చేయాలని ప్రిన్సిపల్ సెక్రటరీ ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్క్యాలజి డిపార్ట్‌మెంట్ నుండి నారాయణ, టూరిజం ఎంపీ మనోహర్, టౌన్ ప్లానింగ్ నుండి దేవేందర్, అడిషనల్ కలెక్టర్ ములుగు వెంకన్న, సూర్యనారాయణ మూర్తి కన్సల్టెంట్, ఏఎస్ఐ హెరిటేజ్ తెలంగాణ టూరిజం శాఖ అధికారులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు

కొమురంభీం ఆసిఫాబాద్, అక్టోబర్ 31, (మనం న్యూస్): ఆసిఫాబాద్ పట్టణంలోని బజార్ వాడి, జనకాపూర్, సందీప్‌నగర్ లకు చెందిన దాదాపు 200 మంది యువకులు మంగళవారం కాంగ్రెస్ నాయకులు శ్యాం నాయక్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువాలను కప్పి సాదరంగా ఆహ్వానించారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతి ఒక్కరు పార్టీ కోసం పనిచేసి కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది దానికి కృషి చేయాలని శ్యాం నాయక్ కోరారు. ఈ కార్యక్రమంలో సాయి కిరణ్, నవీన్, భరత్, హరీష్, మనోహర్, శివ, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఇందిరాగాంధీ వర్ధంతి

వేములవాడ, అక్టోబర్ 31, (మనం న్యూస్): వేములవాడ పట్టణంలోని ఆది శ్రీనివాస్ నివాసంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని ఇందిరా గాంధీ 36వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరా చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి, నాయకులు చిలుక రమేష్, కూరగాయల కొమరయ్య, పాత సత్యలక్ష్మి కనికరపూ రాకేష్, సయ్యద్ సాబీర్, నాగుల రాము గౌడ్, కోలాకాని రాజు, అక్కనపల్లి నరేష్, మూల కిషోర్, బొజ్జ భారతి, గుర్రం తిరుపతి, వస్తద్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

స్వంత గూటికి చేరిన మాజీ ఎంపిటిసి సభ్యులు వినోద్

వేములవాడ, అక్టోబర్ 31, (మనం న్యూస్): వేములవాడ పట్టణానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ ఎంపిటిసి సభ్యులు ఇప్పపూల వినోద్ కుమార్ మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీ వేములవాడ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఆది శ్రీనివాస్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం వినోద్ మాట్లాడుతూ ప్రజల సమస్యలు పరిష్కరించడంలో బిఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలైందన్నారు.రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని పేర్కొన్నారు. వేములవాడలో పార్టీ గెలుపు కోసం అహర్నిశలు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు సంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి నాయకులు తూమ్ మధు, కనికరపు రాకేష్, సయ్యద్ సాబీర్ ష్పిరోజ్ పాషా పాల్గొన్నారు.

దోపిడి పీడన లేని కార్మిక రాజ్యస్థాపనే ఏఐటియూసీ ధ్యేయం

- 104వ ఏళ్ల సందర్భంగా జెండా ఆవిష్కరణ
- జిల్లా జనరల్ సెక్రటరీ కడారి సునిల్

పెద్దపల్లి, అక్టోబర్ 31, (మనం ప్రతినిధి): ఏఐటియూసీ ఆవిర్భవించి 104 సంవత్సరాల సందర్భంగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఏఐటియూసీ ఎర్రజెండాను జిల్లా జనరల్ సెక్రెటరీ కడారి సునిల్ మంగళవారం ఆవిష్కరించారు. అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా వర్కింగ్ ప్రెసిడెంట్ పూసాల రమేష్‌తో కలిసి జిల్లా జనరల్ సెక్రటరీ కడారి సునిల్ మాట్లాడుతూ 104 సంవత్సరాల నుండి భారతదేశంలో మొట్టమొదటి యూనియన్ ఏఐటియూసీ అని అన్నారు. ఎందరో మహానుభావులు కార్మిక వర్గ రాజ్యస్థాపన కోసం, దోపిడీ, పీడన లేని రాజ్యస్థాపన కోసం అమరులై తమ నిండు ప్రాణాలు బలిదానం చేశారని అన్నారు. కార్మికులకు అనేక హక్కులు సాధించి పెట్టిన ఘనచరిత్ర ఏఐటియూసీదేనని కొనియాడారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు ఐక్య పోరాటాలు అవసరమని అన్నారు. భవిష్యత్తులో కార్మిక పోరాటాలు విస్తృత పరచాల్సిన అవసరం ఎంతగానో ఉందని అన్నారు. అమరుల ఆశయాలకు అనుగుణంగా పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈకార్యక్రమంలో ఏఐటియూసీ జిల్లా నాయకులు కడారి తిరుపతి, కందుల శ్రీనివాస్, బూత్కూరి పోచమల్లు, కొమ్ము తిరుపతి, బెల్లపు శ్రీనివాస్, దాడి ఓదెలు, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలన్నీ బిఆర్ఎస్ కార్యకర్తలకే

మెట్‌పల్లి, అక్టోబర్ 31 (మనం న్యూస్) : కెసిఆర్ ప్రభుత్వంలో అమలైన సంక్షేమ పథకాలన్నీ బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలకే చెందాయని, దళిత బంధు, డబుల్ బెడ్ రూములు అర్హులకు కాకుండా తమ అనుచరులకు ఇచ్చుకున్నారని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి జువ్వాడ నరసింహారావు వ్యాఖ్యానించారు. మంగళవారం జగ్గాసాగర్ గ్రామం కొండస్వామీ వద్ద కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన నరసింహారావు మాట్లాడుతూ తెలంగాణా ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని, సోనియా గాంధీ వల్లనే మనకు తెలంగాణా వచ్చిందన్నారు. గత పది సంవత్సరాలుగా బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల సమస్యలను పట్టించుకోకుండా తమ స్వార్థానికే పని చేసిందన్నారు. వారి నిరంకుశ పాలనపై ప్రజల్లో వ్యతిరేకత వచ్చిందని, ప్రజలు కాంగ్రెస్ వైపు మొగ్గు చూపుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ పాలనలో ప్రజాశ్రేయస్సుకై ఎన్నో పథకాలను ప్రవేశపెట్టిందని తెలిపారు. గ్రామ గ్రామాన ఇందిరమ్మ ఇల్లు, ఆరోగ్యశ్రీ, ఫీజు రియంబర్స్మెంట్, 108 అంబులెన్సు, రేషన్ షాపులో తొమ్మిది రకాల నిత్యావసర సరుకులు ఎన్నోపథకాలతో ప్రజల్లో భరోసాను అందించిందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన ఒక్క మాట కూడ నిలబెట్టలేదని , ప్రజలను మభ్యపెట్టి తమ పబ్బం గడుపుకున్నారని ఆయన ఆరోపించారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు భారీగా కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి అభ్యర్థి జువ్వాడి నర్సింగారావు కండువాలను కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు.

కాంగ్రెస్‌లో వలసల జోరు

- కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా కృషి చేయాలి
- కాంగ్రెస్ అభ్యర్థి, టీపీసీసీ ఉపాధ్యక్షులు విజయరమణారావు

పెద్దపల్లి, అక్టోబర్ 31, (మనం ప్రతినిధి): కాంగ్రెస్‌పార్టీలో వలసల జోరు రోజు రోజుకు భారీగానే కాంగ్రెస్ తీర్థం పుచ్చుకుంటున్నారు. మండలంలోని తుర్కల మద్దికుంట, గొల్లపల్లి గ్రామస్తులు స్థానిక ఆయన నివాసంలో మంగళవారం భారీగా కాంగ్రెస్‌లో చేరారు. బీఆర్ఎస్ పార్టీకి చెందిన యాదవ సోదరులు కొండా అరుణ్, లక్ష్యయ్య, శ్రీనివాస్, వేల్పుల చంద్రయ్య, అట్లా చంద్రయ్య, ఆవుల మహేందర్, ఆవుల మల్లయ్య, కొండా లక్ష్మణ్, ఐలయ్య, కొమురయ్య, వేల్పుల తిరుపతి, మల్లయ్య, కత్తెర్ల శ్రీనివాస్, చేరారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, టీపీసీసీ ఉపాధ్యక్షులు విజయరమణారావు వారందరికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయాలని కార్యకర్తలకు విజయరమణారావు పిలుపు నిచ్చారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, యువకులు పాల్గొన్నారు.

బాల్కపై బండి అలక

మందమర్రి, అక్టోబర్ 31 (మనం న్యూస్) : గత ఐదు సంవత్సరాల క్రితం సార్వత్రిక ఎన్నికల్లో బాల్క సుమన్ గెలుపు కోసం ఎంతో కృషి చేశామని తనతోపాటు తన సహచరుల అండదండలతో బాల్క సుమన్ ను చెన్నూరు నియోజకవర్గంలో భారీ మెజార్టీతో గెలిపించామని అయినప్పటికీ మాకు బిఆర్ఎస్ పార్టీ నుండి ఆదరణ కరువైందని అఖిల భారత యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బండి సదానందం ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం స్థానిక ఇందు గార్డెన్‌లో తన సహచరులతో కలిసి సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో తను, తన అనుచర వర్గం గెలుపులో క్రియాశీలక పాత్ర పోషించామని మొదటిసారి నల్లాల ఓదెలు గెలుపు కోసం సొంత డబ్బుతో ప్రచారం చేసి గెలిపించిన నాయకుడని ఆయన గుర్తు చేశారు, 2018 సార్వత్రిక ఎన్నికల్లో సుమన్ గెలుపు కోసం సొంత ఖర్చుతో నా అనుచర వర్గంతో ప్రత్యేక కృషిచేసి భారీ మెజార్టీ రావడానికి పట్టణంలో నా పాత్ర కీలకమని ఆయన పేర్కొన్నారు, సుమన్ ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుండి నియోజకవర్గాన్ని గాలికి వదిలేసి హైదరాబాద్‌కే పరిమితమయ్యాడు, దానితో నియోజకవర్గాన్ని పిఏలకు పాలించమని అప్ప చెప్పడంతో పార్టీలో కీలకంగా పని చేసిన మాలాంటి నాయకులకు ప్రాధాన్యత కరువైందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు, పట్టణంలో ఉన్న సమస్యలు ఎమ్మెల్యే బాల్క సుమన్ దృష్టికి తీసుకవెళ్దాం అన్నా కూడా పిఏలే అడ్డుపడి రాజకీయ హోరు ప్రదర్శిస్తున్నారని ఆయన మండిపడ్డారు, ఎమ్మెల్యే సుమన్ పిఏ ల పాలనతోనే చెన్నూరులో ఓటమికి అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని దానిని సుమన్ గమనించలేకపోతున్నారని తన అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు, నియోజకవర్గంలో నేనొక్కడినే కాకుండా క్యాడర్ ఉన్న లీడర్లు పిఏలపై వ్యతిరేకతతో త్వరలో పార్టీని విడడానికి కూడా చాలామంది సిద్ధంగా ఉన్నారని ఆయన తెలిపారు, రాబోయే వారం రోజుల్లో తన రాజకీయ నిర్ణయాన్ని తన అనుచర వర్గంతో చర్చించి వెల్లడిస్తానని ఆయన పత్రిక ముఖంగా తెలియజేశారు, ఈ సమావేశానికి సుమారు 200 మంది పలు కుల సంఘాలకు చెందిన నాయకులు టిఆర్ఎస్ నాయకులు హాజరయ్యారు,ఈ సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు దుర్గం ప్రభాకర్, కురుమ సంఘం జిల్లా మహిళా అధ్యక్షురాలు బండి రమ, కురుమ సంఘం రాష్ట్ర కార్యదర్శి బండి శంకర్, అఖిల భారత యాదవ సంఘం జిల్లా అధ్యక్షురాలు రుక్మిణి, నాయి బ్రహ్మం కుల సంఘ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

బంగ్లా అదే తడబాటు.. పాక్ ముందు ఈజీ టార్గెట్

ప్రపంచకప్లో వరుస పరాజయాలు ఎదురవుతున్నా బంగ్లాదేశ్ ఆటతీరు మారడం లేదు. కోల్కతాలోని ఈడెన్ గార్డెన్స్ వేదికగా పాకిస్తాన్తో జరుగుతున్న మ్యాచ్లో బంగ్లాదేశ్ బ్యాటర్లు మరోసారి తడబడ్డారు. టాపార్డర్ వైఫల్యంతో ఆ జట్టు.. 45.1 ఓవర్లలో 204 పరుగులకు ఆలౌట్ అయింది. బంగ్లా జట్టులో మహ్మదుల్లా (70 బంతుల్లో 56, 6 ఫోర్లు, 1 సిక్సర్) టాప్ స్కోరర్ కాగా లిటన్ దాస్ (45), కెప్టెన్ షకిబ్ అల్ హసన్ (43)లు ఫర్వాలేదనిపించారు. పాక్ పేసర్లలో అఫ్రిది, మహ్మద్ వసీం జూనియర్లు తలా మూడు వికెట్లు పడగొట్టారు.

ఈడెన్ గార్డెన్స్ వేదికగా జరుగుతున్న మ్యాచ్లో తొలుత టాస్ గెలిచి బ్యాటింగ్కు వచ్చిన బంగ్లాదేశ్కు ఆదిలోనే వరుస షాకులు తాకాయి. తొలి ఓవర్లోనే బంగ్లా ఓపెనర్ తాంజిద్ హసన్ పరుగులేమీ చేయకుండానే షహీన్ షా అఫ్రిది బౌలింగ్లో ఔటవడంతో బంగ్లా వికెట్ల పతనం మొదలైంది. అఫ్రిది అదే ఊపులో తన తర్వాత ఓవర్లో నజ్ముల్ శాంతో (4)ను పెవిలియన్కు పంపాడు. హరీస్ రౌఫ్ ఆరో ఓవర్లో ఆఖరి బంతికి ముష్ఫికర్ రహీమ్ (5)ను ఔట్ చేశాడు. 23 పరుగులకే మూడు కీలక వికెట్లు కోల్పోయిన బంగ్లాదేశ్ను మహ్మదుల్లా, లిటన్ దాస్లు ఆదుకున్నారు. ఈ ఇరువురూ నాలుగో వికెట్కు 79 పరుగులు జోడించారు. ఈ జోడీని ఇఫ్తికార్ విడదీసి బంగ్లాను కుదురుకోనీయకుండా చేశాడు. ఝులిటన్ దాస్ నిష్క్రమణ తర్వాత వచ్చిన కెప్టెన్ షకిబ్ అల్ హసన్తో కలిసి మహ్మదుల్లా ఐదో వికెట్కు 28 పరుగులు జత చేశాడు. అయితే అర్ధ సెంచరీ తర్వాత మహ్మదుల్లాను షహీన్ అఫ్రిది బౌల్ చేయడంతో బంగ్లా కష్టాలు రెట్టింపయ్యాయి. తౌహిద్ హృదయ్ (7) కూడా విఫలమయ్యాడు. ఆఖర్లో మెహిది హసన్ మిరాజ్ (30 బంతుల్లో 25, 1 ఫోర్, 1 సిక్స్) మెరుపులతో బంగ్లా 200 మార్కు దాటింది. షకిబ్ - మెహిది హసన్లు ఏడో వికెట్కు 48 బంతుల్లో 45 పరుగులు జోడించారు.

పాయింట్ల పట్టికలో తొమ్మిదో స్థానంలో ఉన్న బంగ్లాదేశ్.. ప్రపంచకప్ సెమీస్ రేసు నుంచి తప్పుకున్నా 2025లో జరుగబోయే ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలో క్వాలిఫై కావాలంటే ఈ మ్యాచ్తో పాటు తర్వాత ఆడబోయే రెండింటిలోనూ గెలిచి పాయింట్ల పట్టికలో టాప్-8లో చేరాల్సి ఉంటుంది. ఈ టోర్నీకి ఆతిథ్యమిచ్చే పాకిస్తాన్తో పాటు ప్రస్తుత ప్రపంచకప్ పాయింట్ల పట్టికలో టాప్-7 జట్లు మాత్రమే ఛాంపియన్స్ ట్రోఫీకి అర్హత సాధిస్తాయని ఐసీసీ ఇటీవలే ఓ ప్రకటన వెల్లడించిన విషయం తెలిసిందే. మరి బంగ్లా బ్యాటర్లు విఫలమైన చోట బౌలర్లు అయినా ఆ జట్టు కలను నెరవేరుస్తారేమో చూడాలి.

సచిన్కు మరో గౌరవం.. వాంఖెడేలో నిలువెత్తు విగ్రహం..

భారత క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్కు మరో అరుదైన గౌరవం దక్కనుంది. తనకు ఎంతో ఇష్టమైన, తన కెరీర్లో ఎన్నో మధుర జ్ఞాపకాలను ఇచ్చిన ముంబైలోని వాంఖెడే స్టేడియంలో మాస్టర్ బ్లాస్టర్ నిలువెత్తు విగ్రహాన్ని ముంబై క్రికెట్ అసోసియేషన్ ప్రతిష్ఠించింది. ఈ విగ్రహాన్ని బుధవారం (నవంబర్ 01న) ఆవిష్కరించ నున్నారు. సచిన్తోపాటు మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్నాథ్ షిండే, ఉప ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, బీసీసీఐ సెక్రటరీ జై షా, ట్రెజరర్ ఆషిష్ షెలార్ లతో పాటు ముంబై క్రికెట్ అసోసియేషన్ (ఎంసీఏ) ప్రతినిధులు హాజరు కానున్నారు. వాంఖేడే స్టేడియంలో సచిన్ టెండూల్కర్ స్టాండ్కు ఆనుకుని ఉండే ఈ విగ్రహాన్ని ఎంసీఏ ఈ ఏడాది లిటిల్ మాస్టర్ 50వ పుట్టినరోజు సందర్భంగా ఈ కార్యక్రమానికి పూనుకుంది. సచిన్ 50వ పడిలోకి అడుగుపెట్టిన సందర్భంలో వాంఖెడేతో అతడికున్న అనుబంధానికి తోడు భారత క్రికెట్కు ఈ దిగ్గజం చేసిన సేవలకు గుర్తుగా విగ్రహాన్ని ఏర్పాటుచేస్తున్నట్టు ఎంసీఏ గతంలోనే తెలిపింది. వాస్తవానికి వన్డే వరల్ కప్లో భాగంగా ముంబైలో జరిగిన తొలి మ్యాచ్ నాటికే ఈ విగ్రహాన్ని ఆవిష్కరించాలనుకున్నా పెండింగ్ పనుల కారణంగా అది వాయిదా పడింది. ప్రస్తుతం విగ్రహానికి సంబంధించిన పనులన్నీ పూర్తయిన నేపథ్యంలో బుధవారం విగ్రహావిష్కరణ ఉంటుందని ఎంసీఏ తెలిపింది. కాగా వన్డే వరల్ కప్లో భాగంగా శ్రీలంకతో మ్యాచ్ ఆడేందుకు ఇదివరకే ముంబై చేరుకుని వాంఖెడేలో ప్రాక్టీస్ చేస్తున్న భారత క్రికెటర్లు కూడా ఈ కార్యక్రమానికి హాజరయ్యే అవకాశముంది. అహ్మద్నగర్కు చెందిన ప్రమోద్ కాంబ్లీ ఈ విగ్రహాన్ని సచిన్ లెగసీకి నివాళిగా తీర్చిదిద్దినట్టు చెప్పాడు. కాగా సచిన్ అంతర్జాతీయ క్రికెట్ కెరీర్ నుంచి తప్పుకున్న సుమారు పదేండ్ల తర్వాత ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తుండటం గమనార్హం. 2013లో సచిన్.. వెస్టిండీస్తో రెండు టెస్టుల సిరీస్లో భాగంగా నవంబర్ 14న ఆఖరి టెస్టు ఆడారు.

అతని ఇలా ఆడటం టీంకు అవసరం.. కితాబిచ్చిన మాజీ పేసర్!

వరల్డ్ కప్లో వరుస విజయాలతో దూసుకుపోతున్న టీమిండియాపై నలువైపుల నుంచి ప్రశంసల వర్షం కురుస్తోంది. తాజాగా న్యూజిల్యాండ్, ఇంగ్లండ్ రూపంలో రెండు బలమైన జట్లను ఎదుర్కొన్న భారత్ అద్భుతమైన విజయాలు నమోదు చేసింది. హార్దిక్ పాండ్యా వంటి కీలక ప్లేయర్ దూరమైనా కూడా భారత్ చెలరేగింది. ఈ రెండు మ్యాచుల్లో కూడా భారత్కు కెప్టెన్ రోహిత్ శర్మ మంచి ఆరంభాలు అందించాడు. ముఖ్యంగా ఇంగ్లండ్ అతను ఆడిన 87 పరుగుల ఇన్నింగ్స్.. మ్యాచ్ స్వరూపాన్ని మార్చేసిందనే చెప్పాలి. రోహిత్, కేఎల్ రాహుల్ మధ్య భాగస్వామ్యం ఈ మ్యాచులో భారత్ స్కోరు 229 పరుగులు చేరడంలో కీలక పాత్ర పోషించింది. కేవలం ఈ మ్యాచుల్లోనే కాదు.. వరల్ కప్ ఆరంభమైనప్పటి నుంచి ఒక్క ఆసీస్తో మ్యాచ్ మినహా మిగతా మ్యాచుల్లో రోహిత్ అదరగొట్టాడు. తొలి పవర్ప్లేలో భారత్కు అవసరమైన ధనాధన్ షాట్లు ఆడి, మంచి పాజిటివ్ ఓపెనింగ్స్ అందించాడు. దీంతో ఆ తర్వాత వచ్చే బ్యాటర్లపై ఒత్తిడి చాలా వరకు తగ్గుతుందనే చెప్పాలి. రోహిత్ ఇలా రాణించడం ఈ వరల్ కప్లో భారత్కు చాలా ముఖ్యమని మాజీ పేసర్ శ్రీశాంత్ అన్నాడు. ఇంగ్లండ్పై రోహిత్ ఇన్నింగ్స్ గురించి మాట్లాడిన అతను.. 'ఇండియా చాలా చిన్న టోటల్ మాత్రమే చేయగలిగింది. కానీ దానిలో కూడా రోహిత్ చేసిన 87 పరుగులు చాలా చాలా ఇంపార్టెంట్. తను చాలా అద్భుతంగా ఆడాడు. రోహిత్ ఇదే తరహాలో మంచి ఇంటెంట్తో పరుగులు చేయడం భారత్కు చాలా అవసరం' అని శ్రీశాంత్ చెప్పుకొచ్చాడు. 'మనం అద్భుతంగా ఆడి, జట్టు ఓడితే ప్రయోజనం ఉండదు. టీం గెలవడం ముఖ్యం. కొంత మంది ఇలా రికార్డుల కోసం పరిగెడుతూ ఉంటారు. కానీ చివరకు విజయమే ముఖ్యమని తెలుసుకోవాలి. మన టీంలో ఒక ప్లేయర్ మన కన్నా బాగా ఆడుతున్నాడంటే.. అది జట్టుకు మంచిదే కదా' అని పేర్కొన్నాడు.

నిప్పులు చెరిగిన షాహిన్ అఫ్రిది.. కుప్పకూలిన బంగ్లాదేశ్!

వన్డే ప్రపంచకప్ 2023 లో భాగంగా బంగ్లా దేశ్తో జరుగుతున్న మ్యాచ్లో పాకిస్థాన్ బౌలర్లు దుమ్ము రేపారు. షాహిన్ అఫ్రిది (3/23), మహమ్మద్ వసీమ్ (3/31) నిప్పులు చెరగడంతో ముందుగా బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ 45.1 ఓవర్లలో 204 పరుగులకు కుప్పకూలింది. మహ్మదుల్లా(70 బంతుల్లో 6 ఫోర్లు, సిక్స్తో 56) హాఫ్ సెంచరీతో రాణించగా.. లిటన్ దాస్(64 బంతుల్లో 6 ఫోర్లతో 45), షకీబ్ అల్ హసన్(64 బంతుల్లో 4 ఫోర్లతో 43) పర్వాలే దనిపించారు. పాకిస్థాన్ బౌలర్లలో షాహిన్ అఫ్రిది, మహమ్మద్ వసీమ్ మూడేసి వికెట్లు తీయగా.. ఇఫ్తికర్ అహ్మద్, ఉసామా మిర్ తలో వికెట్ తీసారు. టాస్ గెలిచి బ్యాటింగ్కు దిగిన బంగ్లాదేశ్కు ఆరంభంలోనే గట్టి షాక్ తగిలింది. షాహిన్ అఫ్రిది వేసిన ఫస్ట్ ఓవర్లోనే బంగ్లా ఓపెనర్ తన్జిత్ హసన్(0) వికెట్ల ముందు దొరికిపోయాడు. దాంతో బంగ్లాదేశ్ ఖాతా తెరవకుండానే వికెట్ కోల్పోయింది. తన మరుసటి ఓవర్లో నజ్ముల్ హోస్సెన్ షాంటో(4)ను షాహిన్ అఫ్రిది క్యాచ్ ఔట్గా పెవిలియన్ చేర్చాడు. ముష్ఫికర్ రహీమ్(5)ను హ్యారీస్ రౌఫ్ ఔట్ చేయడంతో బంగ్లాదేశ్ పవర్ ప్లేలోనే మూడు కీలక వికెట్లు కోల్పోయింది. ఈ పరిస్థితుల్లో లిటన్ దాస్, మహ్మదుల్లా జట్టును ఆదుకున్నారు. నాలుగో వికెట్కు 79 పరుగులు జోడించిన అనంతరం లిటన్ దాస్ను ఇఫ్తికర్ అహ్మద్ ఔట్ చేశాడు. దాంతో అతను హాఫ్ సెంచరీ చేసుకునే అవకాశాన్ని కోల్పోయాడు. ఆ కొద్ది సేపటికే హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్న మహ్మదుల్లాను షాహిన్ అఫ్రిది క్లీన్ బౌల్ చేయడంతో బంగ్లాదేశ్ పతనం మొదలైంది. టౌహిద్ హృదయ్ను ఉసామా మిర్ ఔట్ చేయగా.. హాఫ్ సెంచరీకి చేరువైన షకీబ్ అల్ హసన్(43) హ్యారీస్ రౌఫ్ పెవిలియన్ చేర్చాడు. మెహ్దీ హసన్ మిరాజ్(25) విలువైన పరుగులు చేయడంతో బంగ్లాదేశ్ 200 పరుగుల మార్కును చేరుకోగలిగింది. టస్కిన్ అహ్మద్, ముస్తాఫిజుర్ రెహ్మాన్లను మహ్మద్ వసీమ్ ఔట్ చేసి బంగ్లా ఇన్నింగ్స్కు తెరదించాడు.

ఇళయరాజా బయోపిక్లో ధనుష్.. క్రేజీ టాక్లో నిజమెంత..?

కోలీవుడ్ ఇండస్ట్రీలో వన్ ఆఫ్ ది బిజీయెస్ట్ హీరోల్లో ఒకరు ధనుష్. ఈ స్టార్ యాక్టర్ ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్లో పెట్టాడని తెలిసిందే. వీటిలో ఒకటి టైటిల్ రోల్ పోషిస్తున్న కెప్టెన్ మిల్లర్. ఈ మూవీ షూటింగ్ దశలో ఉంది. ఈ సినిమాతోపాటు ధనుష్ కథనందిస్తూ స్వీయ దర్శకత్వంలో హీరోగా నటిస్తున్న చిత్రం డి 50. మరోవైపు శేఖర్ కమ్ముల డైరెక్షన్లో డి 51కు కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చే శాడు. ఓ వైపు వరుస సిని మాలతో తీరిక లేకుండా ఉన్న ధనుష్కు సంబంధించిన ఆసక్తికర వార్త ఒకటి అభిమానులు, మూవీ లవర్స్ను ఖుషీ చేస్తోంది. ధనుష్ మ్యూజిక్ మ్యాస్ట్రో ఇళయరాజా బయోపిక్లో నటించబోతున్నారన్న న్యూస్ ఒకటి టాక్ ఆఫ్ ది టౌన్గా మారింది. 2024లో ఈ సినిమా సెట్స్పైకి వెళ్లనుందని, 2025లో థియేటర్లలో సందడి చేయనుందని నెట్టింట న్యూస్ హల్ చల్ చేస్తోంది. కనెక్ట్ మీడియా ఈ సినిమాను తెరకెక్కించనుందట. అయితే దీనిపై ధనుష్ నుంచి కానీ, ఇళయరాజా కాంపౌండ్ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. మరి రానున్న రోజుల్లో ఏదైనా క్లారిటీ ఇస్తారేమో చూడా లంటున్నారు సినీ జనాలు. అరుణ్ మథేశ్వరన్ డైరెక్షన్లో నటిస్తున్న కెప్టెన్ మిల్లర్ యాక్షన్ థ్రిల్లర్ జోనర్లో తెరకెక్కుతోంది. ఈ మూవీలో కోలీవుడ్ భామ ప్రియాంక అరుళ్ మోహన్ ఫీ మేల్ లీడ్ రోల్లో నటిస్తోంది. సత్య జ్యోతి ఫిలిమ్స్ తెరకెక్కిస్తున్న కెప్టెన్ మిల్లర్ తెలుగు, తమిళం, హిందీ భాషల్లో గ్రాండ్గా విడుదల కానుంది. మేకర్స్ ఇప్పటికే లాంఛ్ చేసిన కెప్టెన్ మిల్లర్ లుక్స్ నెట్టింట హల్ చల్ చేస్తున్నాయి. కెప్టెన్ మిల్లర్ ఆడియో హక్కులను పాపులర్ మ్యూజిక్ లేబుల్ సరిగమ సొంతం చేసుకుంది.

ఇటలీలో మొదలైన వరుణ్-లావణ్య పెళ్లి సందడి

టాలీవుడ్ స్టార్స్ వరుణ్ తేజ్ కొణిదెల, లావణ్య త్రిపాఠి మరికొన్ని గంటల్లో వివాహ బంధంతో ఒక్కటి కాబోతున్నారు. నేడు (నవంబర్ 1) ఇటలీలోని టస్కనీలో వీరి వివాహం అంగరంగ వైభవంగా జరగ నుంది. ఇందు కోసం అల్లు, మెగా కుటుంబాలు ఇప్పటికే ఇటలీ చేరుకున్నాయి. పెళ్లి సంబరాలను కూడా మొదలు పెట్టేశారు. పెళ్లి వేడుకల్లో భాగంగా సోమవారం రాత్రి కాక్టేల్ పార్టీని నిర్వహించారు. ఈ పార్టీలో చిరంజీవి - సురేఖ దంపతులతోపాటు రామ్చరణ్-ఉపాసన, అల్లు అర్జున్-స్నేహా రెడ్డి తదితరులు పాల్గొని సందడి చేశారు. ఇక ఈ పార్టీలో పెళ్లి కూతురు లావణ్య వైట్ డ్రెస్లో మెరిసిపోయింది. ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. ఇక 1వ తేదీన కుటుంబ సభ్యుల సమక్షంలో వివాహ బంధంతో ఒక్కటి కానున్నారు. వీరి వివాహానికి ఇండస్ట్రీలోని పలువురు ప్రము ఖులు, అత్యంత సన్నిహితులు హాజరు కానున్నారు. అనంతరం నవంబర్ 5వ తేదీన మాదాపూర్లోని ఎన్ కన్వెన్షన్ సెంటర్లో వీరి వివాహ రిసెప్షన్ జరగనుంది. ఇక వీరి వెడ్డింగ్ కార్డ్ ఇప్పటికే సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఆరేళ్ల క్రితం వచ్చిన మిస్టర్ సినిమాలో తొలిసారి వరుణ్, లావణ్యలు కలిసి నటించారు. ఈ సినిమాతోనే వీరి మధ్య మంచి స్నేహం ఏర్పడింది. ఆ మరుసటి ఏడాది అంతరిక్షం సినిమాలో మరోసారి వీరిద్దరూ కలిసి నటించారు. ఇక అప్పటి నుంచి వీళ్ల స్నేహం కాస్త ప్రేమగా మారిందని తెలుస్తుంది. కాగా ఎంతో కాలంగా వీరిద్దరూ వాళ్ల ప్రేమను గోప్యంగానే ఉంచుతూ వచ్చారు. వీళ్ల రిలేషన్ పై ఎన్ని వార్తలు వచ్చిన వీరిద్దరూ ఎప్పుడూ వాటిపై స్పందించలేదు. చివరికి కుటుంబ సభ్యుల అంగీకారంతో ఇలా డెస్టినేషన్ వెడ్డింగ్తో కొత్త జీవితాన్ని ప్రారంభించేందుకు సిద్ధమవుతున్నారు.

మనం సినిమా
manamcinema

దేవర మూవీలో జాన్వీ కపూర్ క్యారెక్టర్ నెగెటివ్ రోల్..!

జాన్వీ కపూర్ కెరీర్లో ఎక్కువగా సక్సెస్లు లేకపోయినా కథాంశాల ఎంపికలో ఆమె అభిరుచి బాగుంటుందని చెబుతారు. ఐదేళ్ల కెరీర్లో వినూత్న చిత్రాల్లో భాగమైంది భామ. 'దేవర' చిత్రంతో ఆమె తెలుగులో అరంగేట్రం చేస్తున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం ఈ సినిమా చిత్రీకరణ జరుగుతున్నది. కొన్ని మాసాల క్రితం విడుదల చేసిన జాన్వీకపూర్ ఫస్ట్లుక్ పోస్టర్ అందరిలో ఆసక్తిని పెంచింది. తాజా సమాచారం ప్రకారం కథాగమనంలో జాన్వీకపూర్ పాత్రకు చాలా ప్రాధాన్యత ఉంటుందని, రెండు భిన్న పార్శాలు కలిగిన క్యారెక్టర్లో ఆమె కనిపిస్తుందని చెబుతున్నారు. సినిమా ద్వితీయార్థంలో జాన్వీకపూర్ పాత్ర నెగెటివ్ షేడ్స్తో సాగుతుందని, ఆమె అలా ఎందుకు మారాల్సి వచ్చిందనే అంశం కథలో కీలకంగా ఉంటుందని అంటున్నారు. తన క్యారెక్టర్లోని సర్ప్రైజింగ్ ఎలిమెంట్స్ నచ్చడం వల్లే జాన్వీకపూర్ ఈ సినిమాకు అంగీకరించిందని, దక్షిణాదిలో తన కెరీర్కు శుభారంభాన్నిచ్చే చిత్రమవుతుందనే ధీమాతో ఉందని ఆమె సన్నిహితులు చెబుతున్నారు. కొరటాల శివ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రం ఇటీవలే గోవాలో కీలక షెడ్యూల్ను పూర్తి చేసుకుంది. త్వరలో కర్ణాటకలో కొత్త షెడ్యూల్కు సన్నాహాలు చేస్తున్నట్లు తెలిసింది.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises Plot No: 98/1, CIE Phase II, Gandhinagar, Quthabullapur Mandal, Medchal-Malkajgiri, Hyderabad-500037.Telangana and Published From H.No:6-3-864/4/B, SBN Arcade, 2nd Floor, Green lands, Opp: Green Park Hotel, Hyderabad - 500016 Telangana State, EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2016/72952. E-mail Id: editor@manamnews.com.